నిజాల నిగ్గు తేల్చే
# చర్చ
తెలుగు దిన పత్రిక

తెలంగాణ , సంపుటి : 28   సంచిక : 57   శనివారం, నవంబర్ 22, 2025 ,   పేజీలు - 12   వెల : 2/-


### మంచిమాట

దేవాలయాలలో విగ్రహాలలోకాక
నిరుపేదలలో బలహీనులలో
ఆపన్నులలో భగవంతుడిని
దర్శించేవారంటేనే దేవుడికి ఇష్టం.
సాటిమనిషికి సాయం చేయనివాడు
భగవంతుడిని బంగారుపూలతో
పూజించినా వ్యర్థమే.


## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155


## రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు


2లో

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

- ముర్ముకు స్వాగతం పలికి దర్శనం కల్పించిన టిటిడి


2లో



## హైదరాబాద్ చేరుకున్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**- స్వాగతం పలికిన గవర్నర్, సిఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 21 :** ఒకరోజు పర్యటనకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. ఐదరాబాద్ బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కలి ముర్ముకు సిఎం రేవంత్ రెడ్డి స్వాగతం పలికారు. అలాగే రాష్ట్రపతికి మిగతా2లో...

# త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

- ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు
- జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం



**హైదరాబాద్,నవంబర్ 21 :** 65 ఐటీఐ కళాశాలలను ఏటీసీలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశాని కి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి కోరారు.

## పూర్తికాలం సిఎంగా సిద్ధరామయ్యే...

**- ఊహాగానాలకు తెరదించిన డికె**



**బెంగళూరు,నవంబర్ 21 :** కర్ణాటకలో సిద్ధరామయ్య ను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు ఆ పదవిని కట్టబెట్టబోతు న్నారనే ఊహాగానాలకు తెరపడినట్లే. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు మిగతా2లో...

## అబద్ధాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

- గతంలో లాగా అడ్డగోలు నిర్ణయాలకు మేం దూరం
- ఉపాధి, ఉద్యోగాల కోసం పెట్టుబడుల వేట
- గతంలో ఇచ్చిన జీవోల ఆధారంగానే భూ కేటయింపులు
- ఎవ్వరికీ భూములు దోచిపెట్టే పరిస్థితి లేదు
- కెటిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు


2లో

## దుబాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

**ప్రదర్శన సమయంలో కుప్పకూలిన తేజస్**




**న్యూఢిల్లీ, 21 :** దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్ షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. మిగతా2లో...

## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

**పోలీసుల వద్ద ఉన్నారనే ఆధారాలు లేవు**


**హెబియస్ కార్పస్ పిటిషన్‌పై హైకోర్టు స్పష్టీకరణ**



**అమరావతి,నవంబర్ 21** మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం మిగతా2లో...

## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

**- పలు జల్లాలకు కొత్త ఎస్పీల నియామకం**



**హైదరాబాద్,నవంబర్ 21 :** తెలంగాణలో స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధంచేస్తున్న వేళ ప్రభుత్వం భారీ ఎత్తున పోలీస్ అధికారులను బదిలీ చేసింది. పలు జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించింది. డిసెంబర్‌లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటిఫికేషన్ వస్తే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. దీంతో ముందుగానే ప్రభుత్వం ఐపిఎస్‌లను బదిలీ చేసినట్లు అర్థం అవుతోంది. ప్రస్తుతం ఉన్న వారిలో చాలామంది బదిలీ చేసింది. ఈ క్రమంలో మొత్తం 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజలు నియమితుల య్యారు. ఇక నాగర్‌కర్నూల్ మిగతా2లో...




## పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

**నేడు జివో విడుదల చేయనున్న పంచాయితీరాజ్ శాఖ**

**ఒకటి రెండు రోజుల్లో రిజర్వేషన్లు ఖరారు**

**హైదరాబాద్,నవంబర్ 21 :** పంచాయితీ ఎన్నికలకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఈ క్రమంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ల విధి విధానాలు పంచాయతీరాజ్ శాఖ ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం జీవో ఇవ్వనుంది. రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కొత్త రిజర్వేషన్లను మిగతా2లో...

# రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

- నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమికి రెక్కలు
- భూములపై వాలిపోతున్న రేవంత్ ముఠా
- నన్ను అరెస్ట్ చేసే ధైర్యం రేవంత్‌కు లేదు
- మీడియ సమావేశంలో కెటిఆర్ విమర్శలు




**హైదరాబాద్,నవంబర్ 21 :** రాష్ట్రంలో భారీ భూకుంభకోణం జరుగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపిం చారు. ఏకంగా నాలుగు లక్షల కోట్ల విలువచేసే భూమిని కొల్లగొట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఠా కుట్ర చేస్తున్నదని ఆయన సంచలన ఆరోపణ చేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యువతకు ఉద్యోగాలు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో భూములు ఎక్కడున్నా రేవంత్ ముఠా అక్కడ వాలిపోతోందని అన్నారు. ఎంతో విలువైన భూములపై రేవంత్ కుటుంబసభ్యుల కన్ను పడిందని మిగతా2లో...

## అబద్దాల ప్రచారంలో కెటిఆర్ దిట్ట

**హైదరాబాద్,నవంబర్ 21 :** పదేళ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ రాష్ట్ర ప్రజలకు అసత్యాలు చెబుతున్నారని మంత్రి శ్రీధర్‌బాబు విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం సిఎం రేవంత్ నేతృత్వంలో పెట్టుబడుల కోసం, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. అచిర కాలంలోనే తెలంగాణ అనేక విజయాలు సాధించిందని అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా అడ్డగోలుగా జీవోలు, చెల్లింపులు చేయడం లేదని, వారి హయాంలో ఏం చేసినా దాని వెనుక ఓ మతలబు ఉండేదని ఆరోపించారు. శుక్రవారం సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.‘మా కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. మొత్తం 9,292 ఎకరాల భూమి గురించి మాట్లాడారు. పరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రభుత్వం భూములను తక్కువ ధరకు ఇస్తోంది. 2023లో భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మూడు జీవోలు ఇచ్చింది. ఆ జీవో ప్రకారం హైదరాబాద్‌లోని భూములను ట్రాన్స్‌ఫర్‌కు అనుమతి ఇచ్చారు. ప్రభుత్వ భూమి అమ్ముకున్నట్టు కేటీఆర్ మాట్లాడుతున్నారు. ఫ్రీహోల్డ్, ల్యాండ్ లీజ్‌కు తేడా లేకుండా మాట్లాడారు. 2023లో భారత రాష్ట్ర సమితి తెచ్చిన జీవో ప్రకారమే భూములు ఇస్తున్నాం. భూమి హక్కులు ఉన్న వారికి మేలు చేయాలని చూస్తున్నాం. గత ప్రభుత్వం హయాంలో చాలా భూములు బదిలీ చేశారు. పరిశ్రమలకు ఉపయోగపడాలని గ్రిడ్ పాలసీ తీసుకున్నారని అనుకున్నాం. పారిశ్రామిక వేత్తలను ఇబ్బంది పెట్టకూడదు. పెట్టుబడులు రావాలని రాయితీలతో కూడిన పాలసీలు తీసుకుంటాం. కొన్ని రాష్ట్రాల్లో 99 పైసలకే భూములు ఇస్తున్నారు. పెట్టుబడులు రావాలి, ఉపాధి పెంచాలి అనేది మా లక్ష్యం. ఫ్రీహోల్డ్ ల్యాండ్ ఉన్నవారు పాలసీ ద్వారా అవకాశం ఉంటే దరఖాస్తు చేసుకుంటారని అన్నారు. భారత రాష్ట్ర సమితి నేతలు అభూత కల్పనలతో రాష్ట్ర ప్రజలకు సత్యదూరమైన మాటలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓటమి తర్వాత ఆ పార్టీ నేతలకు పగలే చుక్కలు కనిపిస్తున్నాయి. పెట్టుబడులు రాకూడదు, రాష్ట్ర అభివృద్ధి జరగకూడదు అనేది కేటీఆర్ ఆలోచన. ఆధారాలు ఉంటేనే మాట్లాడాలి. కేటీఆర్ కొంత మంది పేర్లు చెప్పారు.. వారు ప్రభుత్వంలో లేరు. ఆధారాలు ఉంటే చెప్పండి.. చర్యలు తీసుకుంటాం అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## రాయపూర్‌లో మూడ్రోజుల పాటు డిజిపిల సమావేశం

- హాజరవుతున్న ప్రధాని మోడీ, అమిత్ షాల హాజరు

**రాయపూర్,నవంబర్ 21 :** ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ నెల 28 నుంచి 30 వరకు అన్ని రాష్ట్రాల డీజీపీల సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖమంత్రి అమిత్‌షా హాజరుకానున్నారు. ఈ సమావేశంలో అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, సీనియర్ అధికారులు పాల్గొంటారు. ఈ వార్షిక సమావేశంలో ప్రధానంగా ఆపరేషన్ కగార్ పురోగతి, ఉగ్రవాద దాడుల నిరోధక వ్యూహాలు ప్రధాన అజెండాగా ఉండనున్నాయని తెలిసింది. మావోయిస్టుల లొంగుబాట్లు, వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ప్రధాని, కేంద్ర హోంమంత్రి హాజరవుతుండటంతో సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం భారీ స్థాయిలో భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. ప్రత్యేక కమాండోలు, సీఆర్‌పీఎఫ్, ఎన్ఐఎ, ఐబీ బృందాలు రాయ్‌పూర్ చేరుకుని వ్యూహాత్మక భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నాయి. ఈ సమావేశానికి తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ డీజీ విజయ్‌కుమార్, ఎస్ఐబీ చీఫ్ సుమతి తదితరులు హాజరుకానున్నారు. శాటిలైట్ నిఘా, డ్రోన్ పెట్రోలింగ్, గ్రౌండ్ ఆపరేషన్స్ ను మరింత సమర్థవంతంగా మార్చడంపై కీలక నిర్ణయాలు తీసుకుంటారని అధికారవర్గాలు చెప్తున్నాయి. ఇటీవలి వరుస ఎన్‌కౌంటర్లు, హిడ్మా తదితరుల హతం తరవాత దీనికి ప్రత్యేకత ఏర్పడింది.

## తెలంగాణలో భారీగా ఐపిఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహ మిశ్రా బదిలి అయ్యారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## పంచాయితీ రిజర్వేషన్లపై కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి గురువారం నివేదిక సమర్పించింది. డెడికేటెడ్ కమిషన్ సిఫార్సులను సర్క్యులేషన్ విధానంలో రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. మంత్రుల వద్దకు ఫైలు పంపించి ఆమోదిస్తున్నట్లు సంతకాలు తీసుకున్నారు. ఈ క్రమంలో పంచాయతీలు, వార్డుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లపై విధివిధానాలు ఖరారు చేస్తూ పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు జారీ చేయనుంది. జీవోకు అనుగుణంగా ఎంపీడీవోలు వార్డులకు, ఆర్డీవోలు సర్పంచి పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. రాజకీయ పార్టీల సమక్షంలో లాటరీ పద్ధతిలో మహిళలకు సీట్లు కేటాయించనున్నారు. శని, ఆదివారాల్లో జిల్లాల యంత్రాంగం రిజర్వేషన్ల పక్రియ పూర్తి చేయనుంది. రిజర్వేషన్లు ఖరారు చేసిన తర్వాత పంచాయతీ ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం లేఖ రాయనుంది. ఎన్నికలకు ఏర్పాట్లు చేస్తున్నామని, పిటిషన్‌పై విచారణ ముగించాలని ఈనెల 24న హైకోర్టుకు ప్రభుత్వం, ఎస్ఈసీ తెలపనున్నాయి. హైకోర్టు అంగీకరిస్తే అదే రోజు లేదా మరుసటి రోజు షెడ్యూలు విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం భావిస్తోంది. మొత్తానికి ఇటీవల కేబినేట్‌లో ఆమోదించిన మేరకు డిసెంబర్ రెండోవారంలో నోటిఫికేషన్ విడుదల కానుంది.

## రాష్ట్రంలో భారీ భూకుంభకోణం

(మొదటి పేజీ తరువాయి)

బాలానగర్, కాటేదాన్, జీడిమెట్లలో రేవంత్ తన వాళ్లకు భూములి చ్చారని విమర్శించారు. మొత్తం నాలుగు లక్షల కోట్ల కుంభకోణం జరుగుతోందని ఆరోపించారు. జపాన్‌లో ఉన్నప్పుడు కూడా ఆ భూమికి సంబంధించిన ఫైల్‌పై రేవంత్ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రతి ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు రాయితీలు ఇస్తుందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం హైదరాబాద్‌లో అతిపెద్ద భూకుంభకోణానికి తెరలేపిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో 2022లో భూముల రెగ్యులేషన్ కోసం చట్టం తీసుకొచ్చామని, భూములకు వంద శాతం ఫీజులు చెల్లించేలా నిబంధన చేర్చామని కేటీఆర్ తెలిపారు. భూములు వేరేవాళ్లకు అమ్ముకుంటే రెండు వందల శాతం చెల్లించాలని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు పట్టించుకోకుండానే భూ కేటాయింపులు చేసిందని విమర్శించారు. 30 శాతం చెల్లిస్తే రెగ్యులర్ చేస్తామని ఉత్తర్వులు ఇచ్చారని ఆరోపించారు. ఇకపోతే రేవంత్ రెడ్డి నన్ను అరెస్టు చేసే ధైర్యం చేయరు. ఈ ఫార్ములా రేస్ కేసులో ఏమీ లేదని రేవంత్ రెడ్డికి కూడా తెలుసు. ఏ తప్పూ చేయలేదు.. లై డిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమే అని కేటీఆర్ పేర్కొన్నారు. కడియం శ్రీహరిని కాపాడేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడితే ప్రభుత్వం పరువు పోతుందని ముందుగానే ఎమ్మెల్యేలచే రాజీనామా చేయించేందుకు సిద్ధమవుతున్నారు. ముందుగా జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయి. ఆ తర్వాత ఉప ఎన్నికలు వస్తాయి అని కేటీఆర్ పేర్కొన్నారు.

## రైతుల ఆత్మహత్యపై స్పందించరేం

- ధరణి పోయి భూమాత వచ్చినా సమస్యలు పరిష్కరించరా..?
- సిఎం రేవంత్ రెడ్డి తీరుపై హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,నవంబర్ 21 :** ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు. రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన రేవంత్ రెడ్డికి మీ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా అని మాజీ మంత్రి హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అధికారం లోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తాం అన్న హామీ ఏమైంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. భూముల రికార్డులు సరిచేస్తాం, రైతుల హక్కులు కాపాడతాం అని చెప్పి మీరు రెండేళ్లుగా కుంటి సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లు చేయకుండా రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. రైతు భూమి మీద ఆ రైతుకే హక్కు లేకుండా చేస్తున్న దుర్మార్గ ప్రభుత్వం మీది. ఇది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ద్రోహం. ఆపదకో, అవసరానికో ఉన్న భూములు అమ్ముకోలేక.. అధిక వడ్డీకి రుణాలు తీసుకోలేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.ప్రజా పాలన దరఖాస్తులు ఏమయ్యాయి? రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయని అన్నారు. ధరణి పేరు మార్చి తెచ్చిన భూ భారతి ఏమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 70 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉంటే మీ ప్రభుత్వం ఏం చేస్తున్నట్లు? నెలల తరబడి రెవెన్యూ ఆఫీసులు,కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా రైతులు, ప్రజల సమస్యలు మాత్రం పరిష్కారమవడం లేదు.

## ట్రేడ్ లైసెన్స్ ఫీజులో మోసం

- అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు నోటీసులు




**హైదరాబాద్,నవంబర్ 21 :** అన్నపూర్ణ స్టూడియో, రామానాయుడు స్టూడియోలకు జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేసింది. ఇరు సంస్థలు ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ తక్కువగా చెల్లిస్తున్నాయని, వ్యాపార విస్తీర్ణం తక్కువ చూపిస్తూ భారీగా ట్యాక్స్ ఎగవేస్తున్నట్లు జిహెచ్ఎంసి అధికారులు గుర్తించి శుక్రవారం నోటీసులిచ్చారు. పూర్తి స్థాయిలో ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాలంటూ జిహెచ్ఎంసి అధికారులు నోటీసులిచ్చారు. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అవసరం లేని అన్నపూర్ణ, రామానాయుడు సంస్థలు ట్యాక్స్ ఎగవేస్తున్నాయ ంటూ వార్తలు రావడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఆ రెండు సంస్థల నుండి ఎలాంటి స్పందన రాలేదు. అన్నపూర్ణ స్టూడియో లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వ్యాపారం చేస్తూ కేవలం 8 వేల100 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ పే చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అన్నపూర్ణ స్టూడియో రూ. 11 లక్షల 52 లక్షలు ఫీజు చెల్లించా ల్సి ఉండగా, కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు తెలిపారు. రామానాయుడు స్టూడియో 68 వేల చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ? కేవలం 19 వందల చదరపు అడుగులకు ట్యాక్స్ పే చేస్తోందని.. రూ. 2 లక్షల 73 వేలు చెల్లించాల్సిన రామానాయుడు స్టూడియోస్ కేవలం 7 వేల 600 మాత్రమే చెల్లిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

## హైదరాబాద్ చేరుకున్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఉన్నారు. తిరుపతి నుంచి నేరుగా హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి తిరిగి శనివారం పుట్టపర్తి వెళ్లనున్నారు.

## భారీగా పెరిగిన యాదాద్రి ఆదాయం

- కార్తీకంలో 20 లక్షల 52 వేల మంది దర్శనం



**యాదాద్రి,నవంబర్ 21 :** కార్తీక మాసం నేపథ్యంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భారీగగా భక్తులు దర్శించుకున్నారు. దేవాలయంలో భక్తుల రద్దీ ఎప్పటి లాగే భారీ స్థాయిలో నమోదైంది. ఈ మాసంలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 20 లక్షల 52 వేల దాటింది. భక్తుల సంఖ్య పెరగడంతో దేవాలయ ఆదాయం కూడా గణనీయంగా పెరిగింది. ఈ కార్తీక మాసంలో యాదాద్రికి వచ్చిన మొత్తం ఆదాయం రూ.17 కోట్లు 62 లక్షలు 33 వేల 331. గతేడాది ఇదే కాలంలో వచ్చిన ఆదాయం రూ. 14 కోట్లు 30 లక్షలు 69 వేల 481. అంటే ఈసారి గతేడాదితో పోలిస్తే రూ. 3 కోట్లు 31 లక్షలు 63 వేల 850 అదనపు ఆదాయం స్వామివారి దేవాలయానికి వచ్చింది.

## శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్రపతి

**తిరుమల,నవంబర్ 21 :** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం రాత్రి తిరుమలకు చేరుకున్న రాష్ట్రపతి శుక్రవారం ఉదయమే దర్శనం చేసుకున్నా ఆలయ మహాద్వారం వద్ద ఆమెకు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు ఆమెకు వేదాశీర్వచనాలిచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రపతికి స్వామివారి చిత్రపటాన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అందించారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆలయం నుంచి పద్మావతి అతిథి గృహానికి బయలుదేరారు. దారి మధ్యలో రాంభగీచ వసతిగృహం వద్ద వాహనం దిగి అక్కడి భక్తులతో మాట్లాడారు. వారికి చాక్లెట్లు కూడా పంచారు. రాష్ట్రపతి రాకతో తిరుమలలో భారీగా భద్రత కల్పించారు. ఆమెపర్యటించిన ప్రాంతాల్లో గట్టి నిఘా పెట్టారు. అయితే, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరుమల పర్యటనలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.. రాంభగీచ సర్కిల్ వద్ద ప్రోటోకాల్ పక్కన పెట్టేసి భక్తులను పలకరించారు రాష్ట్రపతి ముర్ము.. కాన్వాయ్ నుంచి దిగి రోడ్డు పక్కన నిలిచిఉన్న భక్తులను ప్రేమగా పలకరించిన రాష్ట్రపతి.. భక్తులతో కరచాలనం చేసి చా÷-లకెట్స్ పంపిణీ చేశారు.. ఇక, ఊహించని ఘటనతో భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.. అయితే, రాష్ట్రపతి అనూహ్యంగా కాన్వాయ్ దిగడంతో.. భద్రతా సిబ్బంది ఒక్కసారిగా అలర్ట్ అయ్యారు. రెండు రోజుల పర్యటన భాగంగా.. గురువారం తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకున్న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. ఆ తర్వాత తిరుమల చేరుకుని శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో బస చేశారు.. ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు.అనంతరం హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు.

## పూర్తికాలం సిఎంగా సిద్దరామయ్యే...

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు తెరతీసింది. అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. సీఎం సిద్ధరామ య్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానిం చారు. ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

## మావోయిస్ట్ అగ్రనేతల విడుదలపై విచారణ

(మొదటి పేజీ తరువాయి)

తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసనం మూసివేసింది. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవ్ జీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరుపు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్బంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

## దుయాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృష్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఎరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

## స్పోర్ట్స్ విజేతలకు సిఎం రేవంత్ అభినందనలు

**హైదరాబాద్,నవంబర్ 21 :** 4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు..

# చెంచుల సమస్యల పరిష్కారానికి చెంచుల చెంతకే

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- జిల్లా అధికార యంత్రాంగం తో సహా నెల్లికల్ చెంచు వాని తండా సందర్శన
- తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తమ వద్దకే వచ్చినందుకు సంతోషంతో కృతజ్ఞతలు తెలిపిన చెంచులు








**నల్గొండ జిల్లా చర్చ ప్రతినిధి నవంబర్ 2 :** ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సీరియస్ గా ప్రజాలవద్దనుండి ఫిర్యాదులు స్వీకరిస్తున్నారు. ఇంతలో నల్గొండ జిల్లా ,తిరుమలగిరి సాగర్ మండలం ,నెల్లికల్ చెంచు వాని తండా కు చెందిన ఆదెమ్మ
ఒక పిటీషన్ ను జిల్లా కలెక్టర్ కు సమర్పించింది. అందులో ప్రధానంగా తమ తండాలో ఆధార్ కార్డులు, వివిధ ధ్రువపత్రాలు లేనందున తమ తాండవాసులందరూ ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నామని,మారుమూల గిరిజన ప్రాంతంలో ఉండే తమకు ప్రభుత్వ లబ్ధి అందటం లేదని ఉంది.
ఈ విషయాన్ని సావధానంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఒక చెంచు మహిళ సుదూర ప్రాంతం నుండి నల్గొండకు వచ్చి సమస్యలను చెప్పడంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నేరుగా నెల్లికల్ చెంచు వాని తండాకే వెళ్లి చెంచు తండావాసుల సమస్యలు పరిష్కరించాలని నిర్ణయించారు. వెంటనే నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డితో మాట్లాడి చెంచులు సమస్యల పరిష్కారానికి నెల్లికల్ చెంచు వాని తాండకి వెల్దామని,అందుకు సమయం కేటాయించాలని కోరారు. అందుకు ఎం ఎల్ ఏ జయవీర్ రెడ్డి అంగీకరించడంతో శుక్రవారం ఉదయం 8 గంటలకే జిల్లా కలెక్టర్ , జిల్లా అధికారులతో సహా శాసనసభ్యులు కుందూరు జయ వీర్ రెడ్డితో కలిసి నెల్లికల్ చెంచుతాండకి చేరుకున్నారు. ఉదయమే తమ తండా కు వచ్చిన జిల్లా కలెక్టర్ ,ఎం ఎల్ ఏ లను చూసి చెంచు ప్రజలు సంతోషం తో స్వాగతం పాలికారు. చెంచు వాని తాండ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి జిల్లా కలెక్టర్ సావధానంగా విన్నారు. అంతేకాక సమస్యల పరిష్కారానికి సైతం మార్గాలు సూచించారు. తమ తండాలో కొంతమందికి ఆధార్ కార్డులు లేవని ,ఆధార్ కార్డులు ఉన్నవారికి అప్డేషన్ లేనందున తాము ఎలాంటి పథకాలకి అర్హులం కాకుండా పోయామని, తాగునీటి బోరు మరమ్మతు చేయించాలని,పిల్లలు ఎక్కువగా ఉన్న వారికి ప్రభుత్వం ఇస్తున్న 6 కేజీల బియ్యం సరిపోవడం లేదని ,అంత్యోదయ అన్న యోజన కింద 32 కిలోల బియ్యం ఇవ్వాలని, కొంతమందికి రేషన్ కార్డులు లేవని, పెండింగ్లో ఉన్నాయని, కొందరికి ఉపాధి హామీ జాబ్ కార్డులు లేవని, తమ చెంచుల నుండే ఆశ, అంగన్వాడి, ఏఎన్ఎం లాంటి వారిని నియమించాలని, ఎలాంటి నెట్ వర్క్ లేనందున అత్యవసర సమయాలలో సమాచారం చేరవేయడం కష్టంగా ఉందని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో వారి శాఖల ద్వారా అమలు చేసే పథకాల గురించి ముందుగా చెంచులకు వివరించే ఏర్పాటు చేశారు.
డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్, పంచాయతీరాజ్, అటవీ శాఖల ద్వారా చెంచుల కోసం అమలు చేసే పథకాలను కులంకషంగా చెంచులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుంటే ముఖ్యంగా ఆధార్, అప్డేషన్, కులము, పుట్టిన తేదీ ధ్రువపత్రాల వంటివి లేని కారణంగా నెల్లికల్ చెంచు వాని తాండ చెంచులు ప్రభుత్వ పథకాలను అందుకోలేకపోతున్నారని తాండకు చెందిన ఆదెమ్మ ప్రజావాణిలో తన దృష్టికి తీసుకొచ్చిందని, సమస్యల పరిష్కారానికి చెంచులు నల్గొండకు వచ్చిఇబ్బం దులు ఎదుర్కోకూడదన్న ఉద్దేశంతో జిల్లా అధికారు లందరిని తీసుకొని తానే శాసన సభ్యులతో సహా చెంచు తాండకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని దృవపత్రాలు ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని, అందులో ఆధార్ ముఖ్యమని, ప్రతి పథకానికి ఆధార్ అనుసంధానం అవసరం ఉంటుందని, ముఖ్యంగా పెన్షన్లు పొందేవారు మూడు నెలలకు మించి పెన్షన్ తీసుకోకుండా ఉండకూడదని, అలాగే భూమి సాగు చేసుకుంటున్న వారు భూమిని వదిలేసి వెళ్లకుండా నిరంతరం సాగు చేసుకుంటూ ఉండాలని ,అలాగే కొత్తగా అటవీ భూముల సాగు చేయొద్దని, ప్రభుత్వం అన్ని రకాల పథకాలను అమలు చేస్తుందని,చెంచులు ప్రభుత్వం అమలు చేసే వివిధ పథకాలను సద్విని చేసుకోవాలని,చెంచుతాండలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని, ఉపాధి హామీ కింద జాబ్ కార్డులు ఇవ్వడంతో పాటు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకో వాలని, పెన్షన్లు లేనివారు పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని, ఆడ శిశువుల విక్రయాలు,బాల్య వివాహాల వంటి దూరా చారాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్య సేవలకు ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళవద్దని, ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం చేయిం చుకోవాలని, రోగం ముదిరాక ప్రభుత్వ ఆసుపత్రులకు రాకుండా ముందే రావాలని, తిరుమలగిరి సాగర్ లోనే డాక్టర్,గ్రామంలోనే ఆశ, అంగన్ వాడి ఉంటారని వారి సేవలను ఉపయోగి ంచుకోవాలని చెప్పారు. తాండవాసుల కోరినట్లుగా తక్షణమే కమ్యూనికేషన్ కోసం ఎయిర్టెల్, లేదా బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ సేవలను ఏర్పాటు చేస్తామని, తండాలో గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి కేంద్ర ం ఇతర ప్రభుత్వ సంస్థలకు సంబం ధించి భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, తాండవవాసులందరికీ శాశ్వత ఆధార్ కార్డులు ఇవ్వడమే కాకుండా, ఇదివరకే ఉన్న కార్డులలో తప్పులు ఉంటే సరి చేస్తామని తెలిపారు. నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పరిష్కరించేందుకు అధికారులు చెంచు తాండకే రావడం సంతోషమని, చెంచులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. తాగునీటి బోర్ మోటర్ మరమ్మతు చేయించాలని, అలాగే ఇతర సమస్యలన్నింటిని పరిష్కరించడంపై దృష్టి సారించాలన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడుతూ నెల్లికల్ చెంచు తండా ప్రజల సమస్యలను తీర్చేందుకు ప్రత్యేకించి ఆధార్, మీ-సేవ అప్డేషన్స్ ,ఆధార్ కార్డు లేని వారికి ఆధార్ ఇవ్వడం వంటి సమస్యల పరిష్కారానికి అధికారులందరితో తాండకు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తండాలో 72 మంది ఆధార్ అప్డేషన్ చేయగా ,21 మందికి కొత్త ఆధార్ కార్డులను ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు ఆధార్, మీసేవ, ఇతర సేవలకు సంబంధించిన శిబిరాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు, మండలాధికారులు ,ప్రజా ప్రతినిధి తదితరులు పాల్గొన్న

# అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నాం
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ఎల్ ఎం డి జలాశయంలో చేప పిల్లల విడుదల
- అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు






**చర్చ :- ప్రతినిధి కరీంనగర్ :** జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో లోయర్ మానేరు జలాశయంలో 100% రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జలాశయంలో చేప పిల్లలు విడుదల చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువులు, కుంటలు జలాశయాల్లో విడుదల చేస్తున్నామని అన్నారు. 80 నుండి 100 ఎంఎం సైజు గల ఈ చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా సుమారు 2500 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా, 1300 మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతారని తెలిపారు. ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నామని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కుల వృత్తులను ఆదరిస్తూనే ఉందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యశాఖ కాంట్రాక్టర్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసేలా కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. జిల్లాలో మొట్టమొదటగా మహిళా మత్స్యకార్మిక సహకార సంఘం ఏర్పాటు చేసినందున వారికి రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు. మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల రవీందర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, మత్స్య కార్మిక సహకార సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ గ్రామానికి చెందిన కవ్వంపల్లి దినేష్ హత్య కేసు మిస్టరీ ఛేధించిన పోలీసులు ఆరుగురు నిందితుల అరెస్ట్

**చర్చ :- ప్రతినిధి కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా, కొత్తపల్లి మండలం, మల్కాపూర్ గ్రామానికి చెందిన కవ్వంపల్లి దినేష్ (40) అనుమానాస్పద హత్య కేసును చొప్పదండి పోలీసులు ఛేధించారు. ఈ హత్య భూ తగాదాలు మరియు వ్యక్తిగత కక్షల నేపథ్యంలో పథకం ప్రకారం జరిగినట్లు, హత్య చేసిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు.




### కేసు వివరాలు:

మల్కాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు దేవునూరి సతీష్కు, మృతుడు కవ్వంపల్లి దినేష్కు మధ్య భూమి అమ్మకం విషయంలో కమీషన్ గొడవలు ఉన్నాయి. అలాగే, దినేష్ మరో నిందితుడు దేవునూరి సంతోష్ను, ఒక మహిళతో సన్నిహితంగా ఉంటున్న విషయంపై చంపుతానని పలుమార్లు బెదిరించాడు. దీంతో సంతోష్ తన అన్న దేవునూరి శ్రావణ్కు విషయం చెప్పగా, దినేష్ వలన తమ ఇద్దరికీ ముప్పు ఉందని భావించి, దినేష్ను అంతమొందించాలని నిర్ణయించుకున్నారు.

### హత్య జరిగిన విధానం:

తేదీ 25-02-2024 నాడు దేవునూరి శ్రావణ్ వాళ్ళ వదిన చనిపోవడంతో, అక్కడికి వచ్చిన దినేష్ను మట్టుబెట్టాలని నిందితులు పథకం పన్నారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం నిందితులు కరీంనగర్ నుండి ఒక ఎర్టిగా కారును (%్రూ 09 జు% 3007) కిరాయికి తీసుకువచ్చారు. అదే రోజు సాయంత్రం దేవునూరి సతీష్, దినేష్ను మద్యం తాగించడానికి తన యమహా బైక్ (%్రూ 02 ఖీజు% 7785) పై కరీంనగర్ తీసుకెళ్లాడు. అనంతరం మద్యం సేవించిన తర్వాత ముందస్తు ప్రణాళిక ప్రకారం మల్కాపూర్ కెనాల్ వద్దకు దినేష్ను తీసుకొచ్చి, మిగతా నిందితులతో కలిసి దినేష్ను చితకబాదారు. అక్కడి నుండి కారులో ఎక్కించుకొని జగిత్యాల వైపు వెళ్తూ, నూకపల్లి గ్రామ శివారులో కారును ఆపి, సతీష్ నల్లని తాడుతో దినేష్ మెడకు బిగించి హత్య చేసే ప్రయత్నం చేసాడు. అనంతరం అందరూ కలిసి దినేష్ కాళ్లు, చేతులు తాళ్లతో కట్టి చొప్పదండి శివారులోని కెనాల్లో పడేశారు. ముఖ్య గమనిక: ఈ కేసులోని ప్రధాన నిందితులైన దేవునూరి సతీష్ మరియు శ్రావణ్లు గతంలో గంగాధరలో ఒక వృద్ధురాలిని హత్య చేసిన కేసులో కూడా నిందితులుగా ఉండి జైలుకు వెళ్లిన చరిత్ర ఉంది.

### అరెస్ట్ వివరాలు:

విశ్వసనీయ సమాచారం మేరకు చొప్పదండి సి.ఐ మరియు సిబ్బంది మల్కాపూర్ గ్రామంలోని దేవునూరి శ్రావణ్ ఇంటి వద్ద దాడి చేసి, అక్కడ ఉన్న ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించారు. వారి నుండి హత్యకు ఉపయోగించిన కారు మరియు బైక్ను స్వాధీనం చేసుకున్నారు.

### నిందితుల వివరాలు:

దేవునూరి సతీష్ (30 సం,, మల్కాపూర్) – ప్రధాన నిందితుడు
దేవునూరి శ్రావణ్ (28 సం,, మల్కాపూర్)
దేవునూరి రాకేష్ (24 సం,, మల్కాపూర్)
కుమ్మరి వికేష్ (26 సం,, మోతె గ్రామం)
జంగ చిన్నారెడ్డి (25 సం,, మల్కాపూర్)
దేవునూరి సంతోష్ (28 సం,, మల్కాపూర్ – కుట్రలో భాగస్వామి)

నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, రిమాండ్కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.
ఈ కేసును సీపీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు రూరల్ ఏసీపీ విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు చేదించుటలో కృషి చేసిన చొప్పదండి ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, కొత్తపల్లి ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్, ఎస్సై లు నరేష్ రెడ్డి (చొప్పదండి), వంశీకృ ష్ణ,(గంగాధర) రాజు (రామడుగు), సాంబమూర్తి (కొత్తపల్లి) మరియు వారి సిబ్బందిని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

# వ్యవసాయ కార్మికులకు రోజు కూలి600 రూపాయలు ఇవ్వాలి

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మరిచారా
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(ఏఐఏడబ్ల్యుయూ



**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** వ్యవసాయ కార్మికులకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు చర్ల, విజయ కాలనీ గ్రామంలో వ్యవసాయ కూలీల జనరల్ బాడీ సమావేశం ఉడుగుల షారోని అధ్యక్షతన జరిగింది, ఈ సభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 12000 రూపాయలు ఇస్తామని ప్రకటించి అమలు చేయడాన్ని విస్మరించిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కార్మికులను పేదరికం నుంచి బయటకు తీసుకు రావడంలో వైఫల్యం చెందాయన్నారు. వ్యవసాయ కార్మికులకు అందరికీ ఇండ్లు మంజూరు చేయకుండా భూమి పంచకుండా పేదరికం ఎలా పోతుందని అన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యలపై, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సభలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బందెల చంటి, అధ్యక్షురాలు షారోని, సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, ఐద్వా మండల కార్యదర్శి పొడుపుగంటి సమ్మక్క, వరలక్ష్మి, ఆదెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు



**చర్చ, కొత్తగూడెం :** సుజాతనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు కోరారు. శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించి రైతులు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ. 2389 తోపాటు అదనంగా ప్రతి క్వింటాకు రూ. 500 బోనస్ను పొందాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని, ఏఈఓ దగ్గర టోకెన్ తీసుకొని కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలని చెప్పారు. సుజాతనగర్లో దాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న టాటా ఏస్ వాహనం ఇద్దరికి తీవ్రగాయాలు





**చర్చ, దమ్మపేట:** జాతీయ రహదారిపై టాటా ఏస్ వాహనం.. ఆర్టిసి బస్సున ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన శుక్రవారం దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అశ్వారావుపేట నుండి సత్తుపల్లి వెళ్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సుని వడ్లగూడెం నుండి వస్తున్న టాటా ఏస్ వాహనం ముష్టిబండ అంతర్గత రోడ్డు నుంచి ఒక్కసారే జాతీయ రహదారి పైకి వచ్చి బస్సును బలంగా ఢీ కొట్టి ఎగిరి కరెంట్ పోల్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో టాటా ఏస్ నుజ్జునుజ్జు కాగా ఆర్టీసీ బస్సు పాక్షికంగా దెబ్బతిన్నది. కరెంట్ స్థంభం విరిగిపోవడంతో వైర్లు కిందపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వ్యాన్ లో ఉన్న ఇద్దరికీ కాళ్లు, చేతులు విరిగిపోగా స్థానికులు క్షతగాత్రులను హాస్పిటల్కి తరలించారు. బస్సులో ప్రయాణికులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి కావడంతో రోడ్డుకిరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. టాటా ఏస్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా తెలుస్తుంది.

## టాలెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ



**చర్చ, సత్తుపల్లి:** జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో సత్తుపల్లి మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్ విద్యార్థులు నారపోగు రామ్ చరణ్, ముప్పాల కావ్య, షేక్ ఆస్పియా లు ద్వితీయ స్థానం సాధించి గంగారం బెటాలియన్ అడిషనల్ కమాండెంట్, సత్తుపల్లి విద్యాశాఖ అధికారి చేతులు మీదగా షీల్డ్ మరియు ప్రశంస పత్రాలు అందుకోవడం జరిగింది.. విజేతులను టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్, ఉపాధ్యాయ బృందం అభినందించడం జరిగింది.

## మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్




**చర్చబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** జూలూరుపాడు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టును శుక్రవారం నిర్వహించారు. ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ స్థానం జడ్పీహెచ్ఎస్ కాకర్ల పాఠశాల, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పాపకొల్లు పాఠశాల, తెలుగు మీడియంలో ప్రథమస్థానం జడ్పీహెచ్ఎస్ జూలూరుపాడు, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ పడమటి నర్సాపురం, ప్రైవేట్ స్కూల్స్ విభాగంలో శ్రీ వశిష్ట విద్యాలయం ప్రథమ స్థానం సాధించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన తెలుగు, ఇంగ్లీష్ మీడియం, ప్రైవేట్ స్కూల్ వారు మాత్రమే జిల్లా స్థాయికి ఎంపికయ్యారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపకొల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్, కాకర్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. సంజీవరావు, జూలూరుపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ సురపనేని శాంతకుమారి, బోడ కృష్ణ , నిమ్మగడ్డ ఉమ, నంద్రు గురుమూర్తి, పి రామనాథం, రామిశెట్టి శ్రీనివాసరావు, సర్దార్ పటేల్, అరుణకుమారి, ఉమామహేశ్వరి, శకుంతల, బి సునీత, గుండా నాగ రమేష్, ప్రతాపరెడ్డి, సిహెచ్ యుగంధర్ పాల్గొన్నారు.

## ములుగు ఎస్పీగా రాంనాథ్ కేకన్

### ప్రస్తుత ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ మహబూబాబాద్ ఎస్పీగా బదిలీ




**చర్చ, ములుగు జిల్లా బ్యూరో నవంబర్ 21:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లా పోలీసు అధికారుల బదిలీల్లో భాగంగా ములుగు ఎస్పీగా సుధీర్ రాంనాథ్ కేకన్ రానున్నారు. ప్రస్తుతం ఆయన మహబూబాబాద్ ఎస్పీగా పనిచేస్తుండగా అక్కడికి ములుగు ఎస్పీ శబరీష్ను బదిలీ చేశారు. అదేవిధంగా ములుగు జిల్లా ఏటూరునాగారం ఎస్డీపీవోగా పనిచేస్తున్న అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయను ములుగు అడిషనల్ ఎస్పీ (ఆపరేషన్స్) గా హెడ్ క్వార్టర్స్ కు బదిలీ చేశారు. ఈ నియామకంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే ములుగు జిల్లా మేడారంలోని వనదేవతలు సమ్మక్క సారలమ్మల మహాజాతర 2026లో జనవరి 28 నుంచి 31వరకు నిర్వహించనుండగా జాతర అనుభవం ఉన్న ఎస్పీని బదిలీ చేసి ? మహా జాతరకు మరి ఎవరిని ములుగుకు బదిలీ చేస్తారని చర్చ జరుగుతుంది కాగా ఐఏఎస్ ల బదిలీలు కూడా చేపడితే జాతర అనుభవం ఉన్న మరో అధికారి ఎవరు వస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ములుగు ఓఎస్డిగా శివం ఉపాధ్యాయములుగు జిల్లా ఓఎస్డిగా ఏటూరునాగారం ఏఎస్పీగా పనిచేస్తున్న శివం ఉపాధ్యాయ నియమితులయ్యారు. ములుగు ఓఎస్డిగా డీఎస్పీ రవీందర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. కాగా, ఏటూరునాగారం ఏఎస్పీగా మనన్ భట్ను నియమితులయ్యారు.

## 24న మాదిగ వన భోజనాలు



**చర్యబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** ఈ నెల 24వ తేదీన మాదిగ వనభోజన మహోత్సవం నిర్వహించనున్నట్లు మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాసరి సాంబశివరావు, దాసరి శ్రీనివాస్, దాసరి సారథిలు ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని రామచంద్ర డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న మామిడి తోటలో మాదిగ వనభోజనాలకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. మాదిగ మేధావులు, యువకులు, ఉద్యోగులు, విద్యార్థులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.?

## టిబి చాంపియన్లకు శిక్షణా కార్యక్రమం



**చర్చ,రామగుండం:** టిబి వ్యాధి నుంచి పూర్తిగా కోలుకొని, వ్యాదిపై అవగాహన కల్పిస్తూ సేవ చేస్తున్న టిబి చాంపియన్స్ కు జిల్లా టి.బి ప్రొగ్రాం అదికారి డా. %ఖ.ఎ% సుదాకర్ రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం రామగుండం యుపిహెచ్ సి లో 15 ఆమ్ సెంటర్లకు చెందిన 30 మంది టిబి చాంపియన్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. వాణి శ్రీ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనలో వీరి పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. ఈ శిక్షణ ద్వారా వ్యాది సోకకుండా గ్రామస్థాయిలో మరింత అవగాహన చర్యలు చేపట్టాలని చాంపియన్లకు సూచించారు..

ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ స్టేట్ లీడ్ మిస్టర్ పురుషోత్తం,డిస్టిక్ లీడ్ దేవోజు శ్రీనివాస్, టిబి రిసోర్స్ పర్సన్ దాసరి అంజలి మాట్లాడుతూపెద్దపల్లి జిల్లాలో టిబి కేసులు తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చాంపియన్లకు అవగాహన కల్పించారు.ప్రభుత్వ సదుపాయాలు,టిబి లక్షణాలు,వ్యాధి నిర్ధారణ పద్ధతులు,చికిత్స విధానంపై పలు సూచనలను తెలియజేశారు..ఈ శిక్షణ అనంతరం, టిబి చాంపియన్లు తమ తమ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు (ఆమ్ సెంటర్లు) పరిధిలో గ్రామసభలు, మహిళా సంఘాల మీటింగులు, పాఠశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనితమ వ్యక్తిగత అనుభవాలు పంచుకుంటూ, టిబి పట్ల అవగాహన కల్పించాలన్నారు. టిబి ఇన్ఫెక్షన్ కేసులు, టిబి వల్ల మరణాలను తగ్గించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఎంఅండ్హెచ్ఓ డా. వాణిశ్రీ , ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ రాజమౌళి ,డా. లక్ష్మీ భవానిడా. శ్రీధర్ ,యూపీఎచ్ ఎస్ రామగుండం, టీయూ రామగుండం, ఎస్టీఎస్ మిస్టర్ గోపి హెచ్ఈఓ నాగభూషణం,సమ్మయ్య ,
హెల్త్ సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.?

## బస్టాండ్ లు అభివృద్ధి చేయాలని మంత్రికి ఎమ్మెల్యే రాగమయి వినతి

- అభివృద్ధిపై పలు మంత్రులను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే



**చర్చ, సత్తుపల్లి:** సత్తుపల్లిశాసనసభ్యురాలు మట్టా రాగమయి శుక్రవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మూడు బస్టాండ్ లో అభివృద్ధి చేయాలని, వాటికి కావాల్సిన మౌలిక వసతులు సౌకర్యాలు కల్పించాలని, వాటికి అవసరమయ్యే రూ..1కోటి 90 లక్షల రూపాయలు నిధులు అవసరమ వుతాయని విన్నవించారు. అదేవిధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలుసుకొని రైతుల సమస్యల పైన పత్తి,ధాన్యం కొనుగోలు సంబంధించిన వివరాలపై మంత్రి తో రైతుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిట శ్రీహరి నియోజకవర్గంలో ఉన్నటువంటి యుపిఎస్, మండల పరిషత్ పాఠశాలలకు క్రీడలకు కావలసిన సామాగ్రిని సుమారు రూ..1కోటి 20 లక్షల రూపాయలు అవసరమవుతావని, ఎస్టిమేషన్ తయారుచేసి ప్రతిపాదనఅందించారు. ఎమ్మెల్యే వివరణకు మంత్రులు సానుకూలంగా స్పందించి ,నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల కోసం కచ్చితంగా సహాయ సహకారాలు అందించి నియోజకవర్గాన్ని, అభివృద్ధిలో ముందు ఉంచుతామని హామీ ఇచ్చారు.

## అంకమ్మ దేవాలయంలో ఘనంగా జరిగిన అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలి

- కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు



**చర్చ, సత్తుపల్లి:** అయ్యప్ప ఇరుముడి కార్యక్రమం శుక్రవారం స్థానిక అన్నారుగూడెం శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, దొడ్డ నరేష్ గురు స్వామి,లింగం స్టాలిన్ స్వామి,మారెళ్ళ వెంకటేశ్వర్లు స్వామి, రాయల నరసింహారావు స్వామి,చీకటి నాగేశ్వరరావు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బి ఎస్ పి చర్ల మండల అధ్యక్షులుగా పడిగల వెంకట్ నియామకం

- ఎస్సీ ఎస్టీ బీసీ మత మైనారిటీలైన బహుజనుల రాజ్యాధికారం కై చిత్తశుద్ధితో పనిచేస్తున్న ఏకైక పార్టీ బిఎస్పి.
- బీసీలను చట్టసభల్లోకి పంపించడం కోసం పుట్టినప్పటి నుంచి పని చేస్తున్న పార్టీ బిఎస్పి.
- బహుజన అభివృద్ధి సర్వసమానత్వం కోసం బీఎస్పీ చేస్తున్న ఉద్యమంలో బీసీలు విస్తృతంగా పాల్గొనాలి.
- బీఎస్పీకి ప్రజలు అధికారం ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం బహుజనుల అభివృద్ధి జరుగుతుంది- కొండా చరణ్ బీఎస్పీ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా పడిగల వెంకటేశ్వర్లు ని భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సామల ప్రవీణ్ కుమార్ సూచన మేరకు బీఎస్పీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ విద్యావంతుడు బీసీ బిడ్డ అయిన పడగల వెంకటేశ్వర్లు ని చర్ల మండల అధ్యక్షుడిగా నియమించడం ఎంతో సంతోషకరమైన విషయమని అన్నారు. శ్రీ బేహెంజి కుమారి మాయావతి ఆదేశాలనూసారం పడగల వెంకటేశ్వర్లు నాయకత్వంలో చర్ల మండలంలో ఖచ్చితంగా బహుజనుల ఐక్యత వర్ధిల్లుతుందని, భవిష్యత్తులో చర్ల మండలంలో నీలి జెండా మరింత బలపడుతుందని అన్నారు. ఈరోజు నుంచి ఈ నియామకం అధికారికంగా అమలులో ఉంటుందని గౌరవనీయులైన ప్రజలు, అధికారులు, పాత్రికేయ మిత్రులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, సమస్త చర్ల మండల ప్రజానీకం నూతన అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ను బహుజన ఉద్యమ అభివృద్ధి దృష్ట్యా సహకరించాలని కోరారు. బీఎస్పీ మినహా మిగిలిన పార్టీలు అగ్రవర్ణ ఆదిపత్య కులాలను అధికారంలోకి తీసుకురావడం కోసం పనిచేస్తున్నాయని బీఎస్పీ మాత్రమే సర్వ సమానత్వం కోసం బహుజన రాజ్యాధికార సాధన కోసం పనిచేస్తుందని తెలియజేశారు. బీసీలను చట్టసభల్లోకి పంపించడం కోసం పుట్టినప్పటి నుంచి పని చేస్తున్న పార్టీ బిఎస్పి అని అన్నారు. బహుజన అభివృద్ధి సర్వసమానత్వం కోసం బీఎస్పీ చేస్తున్న ఉద్యమంలో బీసీలు విస్తృతంగా పాల్గొనాలనీ బీఎస్పీకి ప్రజలు అధికార ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం బహుజనుల అభివృద్ధి జరుగుతుందనీ అన్నారు.

## పోడు సాగుదారుల పై అటవీశాఖ దాడులు ఆపాలి, సాగుదారులకు పోడు హక్కు పత్రాలు ఇవ్వాలి ఆదివాసి సంఘాలు





**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం :** చర్ల మండలం లో మారు మూల ఏజెన్సీ ఆదివాసీ గ్రామల్లో సాగు చేసే పోడుభూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2006 అటవీహక్కుచట్టం ప్రకారం 5వ షేడ్యూల్ ఏరియాలో. ఆదివాసులకు 1/70, పేసా చట్టం ప్రకారం పోడుభూములుకు సాగు చేసే ప్రతి ఆదివాసీ కుటుంబానికి పోడు భూములు పట్టాలు ఇవ్వాలని చట్టాలు చెబుతున్నాయి. కానీ అటవీశాఖ అధికాలు సాగు చేసే పోడు భూములపై జేసీబీ యంత్రాంగం తో కంధకాలు తీపించడం చట్టవ్యతిరేకం, ఆదివాసులు పై అటవీశాఖ దాడులు మాను కోవాలి లేనిపక్షంతో ఆదివాసుల ప్రతిఘటన ఉద్యమాలు ద్వారా ఫారెస్ట్ అధికారుల విధానాలు తిప్పి కొడతాం అని హెచ్చరించారు.శుక్రవారం నాడు చర్ల మండలం కలివేరు క్రాస్ రోడ్డు వద్ద మహదర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. అటవీశాఖ వైఖరి పైన తిమ్మిరిగూడెం గ్రామ ఆదివాసుల పోడు దారులకి మద్దత్తు గా భారీగా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంఘాలు నాయకులు ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇరప రాజు దొర, ఆదివాసీ సంక్షేమ పరిషత్ చర్ల మండలం అధ్యక్షులు కంగాల అభిరామ్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు కారం నరేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు కోరం సూరిబాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండలం కార్యదర్శి కాక నర్సింహారావు, మూల ఆదివాసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మడకం చందు, ఆదివాసీ గ్రామల పెద్దలు, యువత, మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మత్స్యకారుల 11 వ వార్షికోత్సవ దినోత్సవం



**చర్చ:- హుస్నాబాద్ :** ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం తెలంగాణ ముదిరాజ్ మహాసభ 11వ వార్షికోత్సవ సందర్భంగా ఈ రోజున హుస్నాబాద్ మండలం నాగారం గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ గౌరవాధ్యక్షులు పెండ్యాల ఐలయ్య అక్కన పేట అధ్యక్షుడు గంగాధర్ రాజయ్య, హుస్నాబాద్ అధ్యక్షుడు పొన్నం మల్లయ్య, రేగొండ అధ్యక్షులు ఎడల వనేష్, పోతారం ఎస్ అధ్యక్షులు సున్నపు రమేష్, పొట్లపల్లి ఉపాధ్యక్షులు మౌటం రాజయ్య గౌరవ అధ్యక్షులు మేడబోయిన చంద్రమౌళి, హుస్నాబాద్ కార్యదర్శి రాగుల శ్రీనివాస్, నాగారం ఉపాధ్యక్షులు పెసరు రాజయ్య, ముదిరాజ్ మహాసభ యువ నాయకులు భాష వేణి వెంకటేష్, అరిగె వెంకటయ్య, అరిగె రాజయ్య ,రెడ్డి రాములు, రెడ్డి మల్లయ్య, ఎర్రబెల్లిపోచయ్య, పెసర సదానందం, కాశవేణి మల్లవ్వ, రెడ్డి రామవ్వ లు పాల్గొన్నారు పొన్నబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూలి ప్రభుత్వాలు ఎన్ని మారిన మత్స్యకారుల జీవితాలు మాత్రం మారడం లేదన్నారు కార్పొరేషన్ కు 1000 కోట్లు కేటాయించాలి ఎలాంటి షరతులు లేకుండా సభ్యత్వాలు ఇవ్వాలి బీసీ ల కు స్థానిక ఎన్నికల్లో 42%రిజర్వేషన్లు కల్పించాలి చెరువు, కుంటలపై ముత్రాసి, తెనుగు, బెస్త, ముదిరాజ్, గంగపుత్ర, గూండ్ల కులాలకు మాత్రమే హక్కు కల్పించాలి పెండ్యాల ఐలయ్య మాట్లాడుతూముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏ కు మార్చాలని చేపపిల్లలు పూర్తిస్థాయిలో అందివ్వాలని కోరారు50 సంవత్సరాల నిండిన ప్రతి మత్స్యకారునికి వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలి

## విద్య ద్వారానే గుర్తింపు

- వనవాసీ కళ్యాణ పరిషత్ గౌరవ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం




**చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం:** ప్రతి ఒక్కరికి విద్య ఎంతో అవసరమని, విద్య ద్వారానే గుర్తింపు లభిస్తుంధని వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయం గౌరవ అధ్యక్షులు మల్లాది సుబ్రహ్మణ్యం అన్నారు. జవ్వాది కుటుంబ సభ్యుడు, హైదరాబాద్ సాఫ్ట్వేర్ ఉద్యోగి జవ్వాది ప్రశాంత్ తన స్నేహితులు కదిరి ముని యుగందర్, త్రిపురాన నాగరాజు, బొడ్డు శ్రీనివాస కార్తీక్, వొల్లోజు బాగ్య సహకారంతో చర్ల వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయంకు రూ.23 వేల విలువ చేసే ఎమరాన్ ఇన్వర్టర్, బ్యాటరీను శుక్రవారం అందచేసారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుబ్రహ్మణ్యం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. జవ్వాది ప్రశాంత్ స్నేహితులు ప్రతి ఏటా ఆవాసానికి కావాల్సిన విలువైన వస్తువులను అందచేసి విద్యార్థుల చదువులలో కీలక భూమిక పోషిస్తున్నారని ప్రశంసించారు. గత ఏడాది విద్యార్థుల అవసరార్థం ట్రంక్ పెట్టెలను, ఇప్పుడు విద్యుత్‌లో అంతరాయం ఏర్పడ్డ సమయంలో చదువులకు ఆటంకం కలగకుండా ఇన్వర్టర్‌ను అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఒక సామాన్యుడు ఉన్నత ఉద్యోగం పొందితే వారిని మనం గౌరవిస్తామని ఈ గౌరవం చదువు ద్వారా లబించిన ఉద్యోగంతోనే వచ్చిందని మనమంతా గుర్తించాలని అన్నారు. జీవితంలో ఎదిగేందుకు ఉపయోగపడేది చదువేనని, చదువు ద్వారా జీవన విదానం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ వనవాసీ విద్యార్థుల సమస్యలను గమనించి వాటిని వేగవంతంగా పరిష్కరిస్తున్న కార్యదర్శి, ఇతర కమిటి సభ్యుల పనితీరు అద్భుతమని అన్నారు. విశ్రాంత ఉపాధ్యాయులు జవ్వాది నరేంద్రబాబు మాట్లాడుతూ వనవాసీ కమిటి సభ్యుల సమిష్టి కృషి అభినందనీయని అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా వస్తు సేకరణ చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ అధ్యక్షులు తాటి పాపారావు, ఉపాధ్యాయులు గోగికార్ రాంలక్ష్మణ్, సత్యనారాయణ మూర్తి, సభ్యులు లవన్ కుమార్ రెడ్డి, జవ్వాది కుటుంబ సభ్యులు సతీష్ కుమార్, శ్రీనివాస్, కౌషిక్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.



# తేమశాతం పేరుతో పత్తి రైతులను వేధిస్తున్న ప్రభుత్వం

- దళారుల చేతుల్లో కొనుగోలు కేంద్రాలు
- సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



చర్చబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం: పత్తి కొనుగోలు కేంద్రాల్లో 12 శాతం తేమ పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దని, ఎకరానికి 7 క్వింటాళ్ల మాత్రమే కొనుగోలు చేయాలనే నిబంధన ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం సుజాతనగర్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు మండల కమిటీల ఆధ్వర్యంలో సిపిఎం బృందం మంజీత్ కాటన్ మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించింది. ఈ సందర్భంగా పత్తి కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు కేంద్రంలో 12% తేమ పేరుతో కొనుగోలు చేస్తున్నారని, తేమ ఎక్కువగా ఉంటే వెనక్కి పంపిస్తున్నారని, ఒక ఎకరానికి ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, క్వింటా పత్తి ధర రూ.7800 మాత్రమే ఇస్తున్నారని రైతులు సిపిఎం నాయకత్వానికి తెలిపారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దళారీల జోక్యాన్ని నివారించాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతుల నుంచి నేరుగా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ శాతం 12%-%20 శాతానికి పెంచాలని, ఎకరానికి 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని, క్వింటా పత్తి ధర రూ.10 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తుఫాను వల్ల తడిసిన పత్తిని కొనుగోలు చేస్తామని చెప్పి తేమ శాతం పేరుతో రైతులను వెనక్కి పంపడం సరైంది కాదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారులు, దళారులు తక్కువ ధరకు పత్తి కొనుగోలు చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో పత్తి రైతులు అప్పుల పాలవుతున్నారన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యాసా నరేష్, చంద్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల కార్యదర్శులు పెద్దిన్ని వేణు, జంగిలి వెంకటరత్నం, సుజాతనగర్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, నల్లగొపు పుల్లయ్య, కొండె కృష్ణ, బాలు, వెంకటేశ్వర్లు, చింతల శ్రీనివాసరావు, చల్లా ఏడుకొండలు, చల్లపల్లి రాజా తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన కాంట్రాక్ట్ కార్మికుని బాధ్యత యాజమాన్యమే వహించాలి

- ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యరగ్రాని కృష్ణయ్య



చర్చబ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం: విధులకు వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలపాలైన కాంట్రాక్టు కార్మికుడి పూర్తి వైద్యం బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించాలని ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఇల్లందు బంగ్లోస్ వద్ద కాంట్రాక్ట్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మం ప్రైవేట్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న కాంట్రాక్టు కార్మికుడు లక్ష్మీనారాయణకు చికిత్స కాలంలో వేతనం చెల్లించేందుకు సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక వైద్యం సింగరేణి ఆస్పత్రిలో చేసి, కాంట్రాక్ట్ కార్మికులకు రిఫరల్ అవకాశము లేదని సొంత ఖర్చులతోనే వైద్యం చేయించుకోవాలని ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్‌కు పంపించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఈ సంవత్సరం జూలై నెలలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏ కార్మికుడైనా విధి నిర్వహణకు ఇంటి వద్ద నుండి బయలుదేరి పని ప్రదేశానికి వెళ్లే మార్గమధ్యంలో కానీ, డ్యూటీ అయిపోయిన తర్వాత పని ప్రదేశం నుండి ఇంటికి వచ్చే మార్గమధ్యంలో ఏదైనా ప్రమాదం జరిగితే దానికి పూర్తి బాధ్యత కంపెనీ యాజమాన్యాలు వహించాలని తీర్పునిచ్చాయని గుర్తుచేశారు. దీని ప్రకారం ప్రమాదం జరిగి కాలు విరిగి తీవ్ర గాయాలపాలై హాస్పటల్లో చికిత్స పొందుతున్న పి లక్ష్మీనారాయణకు పూర్తి వైద్యం సింగరేణి యాజమాన్యమే చేయించాలని డిమాండ్ చేశారు. ట్రీట్మెంట్ కాలంలో వేతనం కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చుక్కయ్య, కృష్ణమూర్తి, సుశీల, వెంకటేశ్వర్లు, ధనలక్ష్మి, మాధవి, సరళ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


# శంకర్ నాయక్‌కు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం

- జాతి అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తా: డాక్టర్ శంకర్ నాయక్



చర్చ, కొత్తగూడెం: భద్రాద్రి జిల్లా బంజారా సంఘాల జేఏసీ చైర్మెన్ డాక్టర్ శంకర్ నాయక్‌ను బంజారా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం పోస్టాఫీసు సెంటర్ నందు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ శంకర్‌నాయక్ దేశవిదేశాలలో చేస్తున్న వైద్యసేవలను కొనియాడారు. అదేవిధంగా జిల్లా తుల్జా భవాని మాత ఆలయ నిర్మాణంలో విశేష కృషి చేస్తున్నారని, జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవో పునరుద్ధరణకు భవిష్యత్తు కార్యచరణ రూపొందించాలని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ఉపాధ్యాయ సంఘాలు తనను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. బంజారా జాతి ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల కోసం తన పరిధిలో కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా తుల్జా భవాని మాత జాతర ఫిబ్రవరి నెలలో జరుపుతామని, దీనికి అందరూ అమ్మవారి సేవలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాదులో గల బంజారా హాస్పిటల్ సేవలను అందరు ఉపయోగించుకోవాలని కోరారు. మొక్కలు నాటే కార్యక్రమంలో చిన్నారి విశ్వామిత్ర గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ సాధించి, కలెక్టర్‌తో అనేకమార్లు అవార్డు అందుకున్న సందర్భంలో జేఏసీ నాయకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు భూక్య కిషోర్ సింగ్, మాలోత్ రాజయ్య, గ్రీన్ ఎర్త్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ రాథోడ్, బానోత్ రవి, మోతిలాల్, గుగులోతు హరి లాల్, బట్టు చందర్, బాదావత్ మోతిలాల్, మాలోత్ బాలు, ఎస్ ఆమని, మాలి, లాల్ సింగ్, కాన్సిరాం, ఎస్. బాల కృష్ణ, బాబూలాల్, ఎం అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# హైవే పక్కన పర్మిషన్ ఇవ్వడం గవర్నమెంట్ రూలా




చర్చ:- హుస్నాబాద్: పార్కింగ్ లేని స్థలాల్లో వైన్స్ దుకాణాలకు పర్మిషన్ ఇవ్వద్దని మున్సిపల్ కమిషనర్ హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ గారికి వినతి పత్రం సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ మరియు ఈఎస్ కు వినతి భారతీయ కి సాన్సంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో 2025 మరియు 2027 వరకు ప్రభుత్వము వైన్స్ టెండర్లు వేయడం జరిగింది వైన్స్ టెండర్లు వచ్చినటువంటి టెండర్ యజమానులు పార్కింగ్ స్థలం లేకుండా కూడా వైన్స్ దుకాణాలు ప్రారంభించడంతో రోడ్ల పైననే వాహనాలు పార్కింగ్ చేసే అటువంటి పరిస్థితి ఏర్పడింది దాని ద్వారా ప్రజలకు మరియు వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతూ ప్రమాదాలకు గురికావడం జరుగుతుంది అలాగే రోడ్ల పైన పార్కింగ్ చేయడం వల్ల పోలీస్ శాఖ వాహనదారులపై చర్యలు తీసుకోవడంతో వాహనదారులు కూడా పూర్తిగా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది అలాగే హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో నాగారం రోడ్డు అక్కడ పేట రోడ్డు నేషనల్ హైవే సిద్దిపేట రోడ్ మరియు హన్మకొండ రోడ్ల యందు పార్కింగ్ స్థలం లేకపోవడం వల్ల రోడ్లపైనే వాహనాలు నిలవడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు వాహన పార్కింగ్ వల్ల పెద్ద వాహనాలు రావడం మరియు వాహనదారులకు ప్రమాదాలు ఏర్పడడం అలాగే ప్రజలకు గాని వాహనదారుల గాని తీవ్ర ఇబ్బందులు కలుగుతూ గంటలకు ట్రాఫిక్ జామ్ కావడం జరుగుతుంది అలాగే రోడ్లపై నిలిచిన వాహనాలపై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవడం జరుగుతుంది ముఖ్యంగా హుస్నాబాద్ మున్సిపల్ శాఖ అధికారులు కిరాయి ఇచ్చేటువంటి రూములకు పార్కింగ్ స్థలం ఉంటేనే ఇవ్వవలసిన పోయి కేవలం ఆదాయము తప్పితే ప్రజల ఇబ్బందిని పట్టించుకోవడం లేదు దీని ద్వారా గతంలో ఇష్టానుసారంగా పర్మిషన్ ఇవ్వడం వల్ల ట్రాఫిక్ జామై ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవ్వడం జరిగింది
కాబట్టి 2025 మరియు 2027 వరకు ప్రభుత్వం వేసినటువంటి వైన్స్ టెండర్లు తీసుకున్న యజమానులు కు పార్కింగ్ స్థలము ఉంటేనే వైన్స్ దుకాణాలకు పర్మిషన్లు ఇవ్వాలని ఈరోజు మున్సిపల్ కమిషనర్ మరియు ఎక్సైజ్ సీఐ కి భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ కవ వేణుగోపాల్ రెడ్డి మరియు ప్రజలు వినతి పత్రం ఇవ్వడం జరిగింది
ఈ విషయంపై సోమవారం ప్రజావాణి యందు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎక్సైజ్ సూపరెంటెంట్ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నట్లు మరియు వినతి పత్రం ఇవ్వడం జరుగుతుంది.

# మాల రణభేరి బహిరంగ సభ చలో హైదరాబాద్




చర్చ:- హుస్నాబాద్: హలో మాల చలో హైదరాబాద్ సరూర్నగర్ వేదికగా తేదీ 23 /11/2025 ఆదివారం రోజున మధ్యాహ్నం రెండు గంటలకు బహిరంగ సభ ప్రారంభమవుతుంది దీనికిగాను హుస్నాబాద్ బాలమహానాడు ఆధ్వర్యంలో ఈరోజు పోస్టర్ ఆవిష్కరణ అంబేద్కర్ చౌరస్తాలో చేసినాము. ప్రతి ఒక్క మాల బాంధవులందరూ బయలుదేరి పెట్టి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం.
ఈ సందర్భంగా మాట్లాడుతూ %ఖఖ% సుప్రీం కోర్ట్ సూచనలకు విరుద్ధంగా 2011 జనాభా లెక్కలతో సరైన ఎంపరికల్ డేటా లేకుండా కులాల వారీగా చేసిన ఎస్సీ వర్గీకరణ ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, రోస్టర్ పాయింట్ల కేటాయింపును పునః సమీక్షించి జీవో 99 ను సవరించి మాలలతోపాటు గ్రూప్ 3 లోఉన్న మరో 25 కులాలకు న్యాయం చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారం ప్రస్తుత జనాభా కనుగుణంగా ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని వెంటనే పెంచాలని, పెండింగ్ లో ఉన్న ఎస్సీ విద్యార్థుల స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలని, మాల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులను కేటాయించాలని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేత విడుదల చేసి నిధులను ఖర్చు చేయనీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ బోజు రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు యాస శ్రీనివాస్ హుస్నాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు నోముల బాలయ్య హుస్నాబాద్ నియోజకవర్గ లీగల్ సెల్ అడ్వైజర్ చావుల రాజమౌళి , సావుల శ్రీనివాస్ , జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరే శరత్ , లీగల్ సెల్ రిపోర్టర్ బోడుమల్ల సంపత్ బత్తుల రాజయ్య వెన్న రాజయ్య, మాశం కొమురయ్య, గిరిమల్ల ప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు

# 'వనజీవి రామయ్య' మూవీ షూటింగ్ ప్రారంభం

మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపిన ప్రకృతి ప్రేమికులు







చర్చ, ఖమ్మం: కోటికి పైగా మొక్కలు నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాను పచ్చదనంతో సస్యశ్యామలం చేసిన ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత దివంగత వనజీవి రామయ్య జీవిత కథతో చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఖమ్మం పట్టణం బల్లేపల్లి నందలి నేచర్ వ్యాలీలో చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. ఈ చిత్రానికి నంది అవార్డు గ్రహీత వేముగంటి దర్శకత్వం వహిస్తుండగా, లింగంపల్లి చంద్రశేఖర్ ప్రొడ్యూస్ చేస్తున్నారు. వనజీవి రామయ్య పాత్రలో బ్రహ్మాజీ, ఆయన సతీమణి జానమ్మ పాత్రలో నాగరాణి నటిస్తుండగా, మ్యూజిక్ డైరెక్టర్‌గా బల్లేపల్లి మోహన్, డీఓపీ తోట వి. రమణ ఉన్నారు. వనజీవి రామయ్య చిత్రం త్వరగా చిత్రీకరణ పూర్తి చేసుకుని మంచి విజయం సాధించాలని, అవార్డులు సొంతం చేసుకోవాలని ముఖ్య అతిథులు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ వనజీవి రామయ్య బ్రతికి ఉన్నంతకాలం ఆయనకు పెన్షన్ వచ్చేదని, ఆయన చనిపోవడంతో ఆయన సతీమణి జానమ్మకి ఆర్థిక భరోసా లేకుండా అయ్యిందని, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రామయ్య సతీమణికి పెన్షన్ అందించి ఆర్థికసాయం చేయాలని కోరారు.

**మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపిన నైనిక రజువా, ఆఫాన్ జైదీ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రకృతి ప్రేమికులు, సింగరేణియన్, మన్‌కీబాత్, ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు కె.ఎన్.రాజశేఖర్ వద్ద ప్రకృతి హరితదీక్ష తీసుకున్న సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థిని నైనిక రజువా, ఈక్ర మోడ్రన్ స్కూల్ విద్యార్థి ఎం.డి.ఆఫాన్ జైదీలు షూటింగ్ జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మూవీలో వనజీవి రామయ్య పాత్ర పోషిస్తున్న బ్రహ్మాజీ, ఇతర నటీనటులకు మొక్కలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో తాము భవిష్యత్తులో మరిన్ని మొక్కలు నాటి సంరక్షిస్తామని, అదే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని, భావి తరాలకు పచ్చదనాన్ని వరంగా అందించాలని విద్యార్థులు ఆకాంక్షించారు. విద్యార్థులు చిన్నతనంలోనే మొక్కలు నాటడాన్ని ప్రారంభించి ఒక మహా యజ్ఞంలా చేపట్టిన కార్యక్రమాలను మూవీ టీం సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సహకరించిన సంపత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ సమస్యలపై కలెక్టర్‌కు టిడబ్ల్యుజెఎఫ్ వినతి



జగిత్యాల, నవంబర్ 21: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యుజెఎఫ్) రాష్ట్ర అడ్-హాక్ కమిటీ పిలుపు మేరకు, జిల్లాలోని జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం, జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరుణాకర్ రావు, జిల్లా కార్యదర్శి తరల్ల అతిక్ నేతృత్వంలో ఫెడరేషన్ ప్రతినిధులు కలెక్టర్ బి. సత్యప్రసాద్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. సమస్యలను వివరంగా వివరించిన జిల్లా కార్యదర్శిఈ సందర్భంగా, జిల్లా కార్యదర్శి తరల్ల అతిక్, జర్నలిస్టుల పెండింగ్‌లో ఉన్న కీలక సమస్యలను కలెక్టర్‌కు సవివరంగా తెలియజేశారు. ఒక జర్నలిస్టు సంఘం నాయకుడిగా, క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులను, సమస్యల తీవ్రతను అతిక్.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.
ప్రధాన డిమాండ్స్ఇళ్ల స్థలాలు/డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు: అర్హులైన జర్నలిస్టులందరికీ తక్షణమే ఇళ్ల స్థలాలను కేటాయించాలని, నివేశన స్థలాలు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డుల జారీ: అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను సరళతరం చేసి, జాప్యం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు గుర్తింపు కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్య సంరక్షణ: విధి నిర్వహణలో రిస్క్ ఉన్న జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్త్ స్కీమ్‌ను బలోపేతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య బీమా క్లెయిమ్‌లను వేగవంతం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ముఖ్యంగా ఇంద్రకీలకాలు సత్వరం అందేలా చూడాలని కోరారు.

**పరిష్కార మార్గాలు అన్వేషిస్తాం:**

కలెక్టర్ హామీజర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ సత్యప్రసాద్ సానుకూలంగా స్పందించారన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని తెలిపారు. ఈ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి, త్వరలోనే పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు టిడబ్ల్యుజెఎఫ్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరుణాకర్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సోమ జీవన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిమల్ల రాజు, కుశనపెల్లి రాజేందర్, జిల్లా నాయకులు అక్కినపెల్లి బాబు, అల్లకొండ సుధాకర్, కంటే ప్రశాంత్,గజాబింకర్ నవీన్,బెజ్జరపు శివరాం, బత్తిని అంజయ్య, తో పాటు జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నరు.

# కలెక్టర్‌ను సత్కరించిన జిల్లా న్యాయవాదులు

చర్చ బ్యూరో, భద్రాద్రి కొత్తగూడెం: రాష్ట్రపతి చేతుల మీదగా జన్ భాగీదారి అవార్డు అందుకున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ జతేష్ వి. పాటిల్‌ను కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ జిల్లాలో జల్ సంజయ్ జన్ భాగి దారి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకుగాను ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకున్నారన్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా ఈ అవార్డు అందుకోవడం గర్వకారణమన్నారు. అవార్డుతోపాటు నగదు బహుమతి. రూ.25 లక్షలు పొందారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ అవార్డుకు ఆరు జిల్లాలను ఎంపిక చేయగా, వాటిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చోటు దక్కించుకోవడం విశేషంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు, సత్తుపల్లి, మణుగూరు న్యాయవాదులు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు గణేష్ బాబు, రేపక వెంకటరత్నం, రమేష్ కుమార్ మక్కడ్, పలివెల సాంబశివరావు, జియా ఉల్ హుసేన్, ఎరప్రాటి కృష్ణ, నంబూరి రామకృష్ణ, షహమీర్ శరత్, రవి తేజ, మహిళా న్యాయవాదులు జి.శాంత, అన్నపూర్ణ, ఆర్తి మక్కడ్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రతిభ పరీక్షలు పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయి

- బెటాలియన్ అదనపు కమాండెంట్ అంజయ్య.
- సత్తుపల్లి ఎంఈఓ రాజేశ్వరరావు.
- చెకుముకి విజేతలకు బహుమతులు.




చర్చ, సత్తుపల్లి: విద్యార్థులలో గల సహజ ప్రతిభను, నైపుణ్యాలను, సామర్థ్యాలను అంచనా అంచనా వేయడం ద్వారా వారిని ప్రోత్సహించడానికి ప్రతిభ పరీక్షలు దోహదపడతాయని 15వ బెటాలియన్ అదనపు దళాధిపతి అంజయ్య, సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు అన్నారు.
జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి ప్రతిభా పరీక్షలో విజేతలకు వారు ప్రధాన అతిథులుగా బహుమతులు అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సమాజంలో గల మూఢనమ్మకాలను రూపుమాపడానికి జన విజ్ఞాన వేదిక చేస్తున్న కృషిని అభినందించారు. చెకుముకి టాలెంట్ టెస్ట్ ద్వారా విద్యార్థులలో ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతోపాటు చక్కటి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలంలో పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన మొత్తం 20 పాఠశాలలకు చెందిన బృందాలు ఈ పోటీలో పాల్గొన్నాయి.
.... విజేతలు వీరే.... విజేతలుగా నిలిచిన వారిలో ప్రైవేట్ పాఠశాలల విభాగంలో వాణి విద్యాలయం, టాలెంట్ స్కూల్ ,విశ్వశాంతి విద్యాలయం వరుసగా మొదటి మూడు స్థానాలలో నిలిచాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఇంగ్లీష్ మీడియంలో బాలికల (అయ్యగారిపేట ) పాఠశాల సత్తుపల్లి పాఠశాల. అయ్యగారిపేట పాఠశాల ,
రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో సత్తుపల్లి బాయ్స్ ప్రథమ స్థానం పొందినారు. అదనపు కమాండెంట్ అంజయ్య , ఎంఇఓ రాజేశ్వరరావు , జేవీవీ రాష్ట్ర బాధ్యులు ఎల్ .వి రెడ్డి , టి. ప్రసాద్, సత్తుపల్లి మండల బాధ్యులు కె .వెంకటేష్, జె . మురళి మోహన్ ,కాకతీయ కళాశాల యాజమాన్యం మధు ,విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న హార్ట్



ప్రస్తుతం చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. గుండె జబ్బుల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో చాలా మందికి హార్ట్ ఎటాక్ వస్తుంటుంది. రక్త నాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే రక్త సరఫ రాకు ఆటంకం కలిగి అప్పుడు హార్ట్ ఎటాక్ వస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందికి హార్ట్ ఫెయిల్యూర్ అవుతోంది. దీంతో ఉన్న చోటనే కుప్పకూలి పడిపోతున్నారు. వెంటనే ప్రాణాలను విడుస్తున్నారు. హాస్పిటల్‌కు తరలి ంచి చికిత్స అందించే సమయం కూడా ఉం డడం లేదు. ఈ క్రమంలోనే హార్ట్ ఫెయిల్యూర్ అనేది ప్రస్తుతం చాలా మందిని ఆందోళనకు గురి చేస్తోంది. రక్త నాళాల ద్వారా రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతే అప్పుడు గుండె కండరాలపై తీవ్రమైన ఒత్తిడి పడు తుంది. దీంతో గుండె కండరాలు బలహీనంగా మారుతాయి. ఇది హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. దీని వల్ల మనిషి ఉన్న చోటనే కుప్పకూలి ఆకస్మికంగా చనిపోతాడు. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు మన శరీరం మనకు పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది. హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు శరీరంలో అనేక మార్పులు వస్తాయి. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంది. తరచూ ఈ సమస్య బారిన పడుతుంటారు. ఈ లక్షణం గనక ఉందంటే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. కనుక ఈ సమస్య ఉన్నవారు వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో హార్ట్ ఫెయిల్యూర్ అవకుండా ముందుగానే ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఇక హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తరచూ దగ్గు వస్తుంది. ఊపిరితిత్తుల్లో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతుంది. దగ్గినప్పుడు కొందరికి రక్తం కూడా పడుతుంది. ఇలాంటి లక్షణం ఉన్నా వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. తీవ్రమైన అలసట, నీరసం..హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. తరచూ ఈ సమస్యలు వస్తుంటాయి. చిన్న పనిచేసినా అలసి పోతుం టారు. బాగా నీరసంగా అనిపిస్తుంది. గుండె రక్తాన్ని పంప్ చేసేందుకు తీవ్రంగా శ్రమి స్తుంది. గుండె కండరాలపై ఒత్తిడి కూడా పడు తుంది. అందుకనే నీరసం, అలసట విపరీ తంగా ఉంటాయి. అలాగే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు కొందరికి కాళి మడమల్లో వాపులు కనిపిస్తాయి.


## మీ ఇంట్లో దోమలు ఉన్నాయా..అయితే ఈ మొక్కలను పెంచుకోండి



ఎన్ని సీజన్లు మారినా కూడా దోమలు అనేవి ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. వర్షాకాలం సీజన్‌లోనే కాదు, ప్రతి కాలంలోనూ దోమలు మనల్ని కుట్టి ఇబ్బందులు పెడుతూనే ఉం టాయి. ఈ క్రమంలోనే దోమలు అంటే ప్రజలు హడలిపోతుంటారు. ముఖ్యంగా చిన్నారులను దోమలు కుట్టి వారికి ఎక్కడ జ్వరాలు వస్తాయో, వారు ఎలా ఇబ్బంది పడతారో అని పెద్దలు ఆందోళన చెందుతారు. ఈ క్రమంలోనే దోమ లను తరిమేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే పలు రకాల మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అవి దోమలను తరిమే ఔషధ మొక్కలుగా పనిచేస్తాయి. అలాగే గాలిని సైతం శుద్ధి చేస్తాయి. కొన్ని రకాల మొక్కల నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. ఈ క్రమంలో అలాంటి మొక్కలను ఇంట్లో పెంచు కోవడం వల్ల చాలా సులభంగా దోమలను తరిమేయవచ్చు.దోమలను తరిమేయడంలో ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్ అనే మొక్క అద్భుతంగా పనిచేస్తుంది. దీన్నే అనే శాస్త్రీయ నామంతోనూ పిలుస్తారు. ఈ మొక్క పెరూ దేశానికి చెంది నది. మన దేశంలో ప్రస్తుతం అనేక నర్సరీల్లో దీన్ని విక్రయిస్తున్నారు. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం వల్ల ఎంతో మేలు జరుగు తుంది. ఇది మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో పూలను పూస్తుంది. కనుకనే ఆ మొక్కకు ఆ పేరు వచ్చింది. ఈ మొక్కకు చెందిన పువ్వులు దోమలను తరిమేస్తాయి. అలాగే దోమ లార్వాను కూడా నాశనం చేస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ద్వారాలు, కిటికీల వద్ద చాలా సులభంగా పెంచుకోవచ్చు. దీంతో దోమలను తరిమేయవచ్చు. దోమల నుంచి రక్షణ లభిస్తుంది.లావెండర్..తులసి మొక్కను సాధారణంగా చాలా మంది ఇంటి బయట పెంచుతారు. కానీ దీన్ని ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీని నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. కనుక తులసి మొక్కను ఇంట్లో పెంచుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. తులసి ఆకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉండి పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తాయి. తులసి ఆకులకు దోమలను తరిమే శక్తి ఉంటుంది. తులసి ఆకుల రసాన్ని కొద్దిగా తీసుకుని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి ఇంట్లో దోమలు ఉండే ప్రదేశాల్లో స్ప్రే చేయాలి. దీని వల్ల దోమలు పారిపోతాయి. అలాగే ఇంట్లో తులసి మొక్కను కూడా పెంచుకోవచ్చు. ఇక లావెండర్ అనే మొక్కను సైతం ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా దోమలను తరిమేస్తుంది. లావెండర్ మొక్క పువ్వుల నుంచి అద్భుతమైన వాసన వస్తుంది. ఇది దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను ఇంట్లో పెట్టుకుంటే మేలు జరుగుతుంది. ఈ మొక్క గాలిని సైతం శుద్ధి చేస్తుంది. స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. కనుక లావెండర్ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి.బంతి పూల మొక్కలు..బంతి పూల మొక్కలను చాలా మంది తమ ఇంటి ఆవరణలో పెంచుకుంటారు. అయితే ఈ మొక్కలను ఇంట్లోనూ పెంచుకోవచ్చు. ఈ పువ్వుల నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. బంతి పూల మొక్కలు కూడా దోమలను తరిమేస్తాయి. ఈ పువ్వులను కాస్తంత నలిపి చర్మానికి రాసుకుంటే దోమలు కుట్టవు. ఇలా ఈ మొక్క మనకు దోమల నుంచి రక్షణను అందిస్తుంది. అలాగే ఈ మొక్కలు గాలిని సైతం శుద్ధి చేయగలవు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇక జెరేనియం అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్క పువ్వుల వాసన నిమ్మకాయల వాసనను పోలి ఉంటుంది. ఈ మొక్క వాసన కూడా దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇలా ఆయా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమలను సులభంగా తరిమేయవచ్చు.

## మీ నాలుక ఏ రంగులో ఉంది


### దాన్ని బట్టి మీకున్న వ్యాధి ఏమిటో ఇలా సులభంగా గుర్తించండ



మనం తినే ఆహారానికి సంబంధించి వాసనను చూపే శక్తి ముక్కుకు ఉంటుంది. వాసన చూడగానే కొన్ని వంటకాలను తినాలని పిస్తుంది. ఇక నాలుక ద్వారా ఆ వంటకాలను రుచి చూస్తాం. అయితే నాలుక అనేది కేవలం రుచిని తెలపడం మాత్రమే కాదు, ఇంకా అనేక పనులు చేస్తుంది. మనకు కలిగే అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులకు సంబంధించిన లక్షణాలను అది ముందుగానే తెలియజేస్తుంది. అందుకనే డాక్టర్ల వద్దకు వెళ్లినప్పుడు వారు ముందుగా నాలుకను చూస్తారు. దీంతో మనకు ఉన్న రోగాలను వారు సులభంగా గుర్తించ గలుగుతారు. మనకు వచ్చే అనేక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ముందుగా నాలు కపైనే మనకు తెలుస్తాయి. కొన్ని రకాల వ్యాధులు ఉన్నప్పుడు నాలుక రంగు మారడం లేదా నాలుకపై పూత, పుండ్లు రావడం, తెల్లగా లేదా ఇతర రంగుల్లో పూత వేసినట్లు కనిపించడం వంటివి నాలుకపై దర్శనమి స్తుంటాయి. వాటిని బట్టి డాక్టర్లు మనకు వచ్చిన వ్యాధిని నిర్ధారించి అందుకు అనుగుణంగా చికిత్స ఇస్తారు. అయితే నాలుక ఉన్న పరిస్థితిని బట్టి మనం కూడా కొన్ని రకాల వ్యాధులను ముందుగానే తెలుసుకోవచ్చు.నాలుక చాలా వరకు లైట్ పింక్ రంగులో ఉంటుంది. ఎలాంటి రోగం లేదా అనారోగ్య సమస్య లేకుండా ఆరోగ్యవంతంగా ఉన్నవారి నాలుక ఇలా లేత పింక్ రంగులో దర్శనమిస్తుంది. ఇలా నాలుక ఉంటే ఎలాంటి రోగాలు లేవని, ఆరోగ్యంగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. అయితే ఇలా నాలుక ఉన్నప్పుడు దానిపై కాస్త తెల్లని పూత ఉన్నా ఫర్వాలేదు. ఆరోగ్యంగానే ఉన్నారని గుర్తించాలి. ఇక నాలుకపై తెల్లని రంగు పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు నోటి సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. నోరు శుభ్రంగా లేకపోయినా, దం తాలు, చిగుళ్ల సమస్యలు ఉన్నా లేదా శరీరం డీహైడ్రేషన్ బారిన పడినా ఇలా నాలుకపై తెల్లని పూత అధికంగా కనిపిస్తుంది. అలాగే ఫ్లూ వంటి సమస్యలు ఉన్నా ఇలాగే అవుతుంది. కనుక నాలుకపై తెల్లని పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు డాక్టర్‌ను సంప్రదించి తగిన అనారోగ్య సమస్యను గుర్తించి అందుకు అనుగుణంగా డాక్టర్ చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో నాలుకపై ఉండే తెల్లని పూత తొలగిపోతుంది. అలాగే అనారోగ్య సమ స్య కూడా తగ్గుతు ంది.పసుపు రంగులో కనిపి స్తే..నాలుక మీద పసుపు రంగులో కనిపిస్తుంటే మీ శరీరంలో పోషకాలు చేసుకోవాలి.

# బయో మెడికల్ బయట వేస్తే చర్యలు తప్పవు





చర్చ,పెద్దపల్లి ప్రతినిధి:రామగుండం మున్సిపల్ పరిధిలో బయో%-%మెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణపై శుక్రవారం అదనపు కలెక్టర్ ,మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు,ల్యాబ్ లు , స్కానింగ్ సెంటర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమున్సిపల్ వ్యర్థాలతో పాటు బయోమెడికల్ వ్యర్థాలను బయటవేస్తే ఆసుపత్రుల పైన కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.మున్సిపల్ సిబ్బంది సేకరించే వాటిలో బయోమెడికల్ వ్యర్థాలు పారేదం వలన కార్మికులు ఇన్ఫెక్షన్లతో,అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అన్నా రు.బయోమెడికల్ పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్యానికి ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. హాస్పిటల్ యాజమాన్యం బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీలతో తప్పనిసరిగా టై-అప్ చేసుకోవాలని, మున్సిపల్‌కు ఇస్తున్న వ్యర్థాలలో బయోమెడికల్ వ్యర్థాలు కనిపిస్తే బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం2016, మున్సిపల్ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్2010 ప్రకారం జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి వాణిశ్రీ మాట్లాడుతూజిల్లాలోని అన్ని ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి తప్పనిసరిగా కలిగి ఉండాలని, అలాగే గుర్తింపు పొందిన బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీతో టై-అప్ పొందాలని ఆదేశించారు.ప్రభుత్వం జారీ చేసిన గైడ్‌లైన్స్ ప్రకారం బయోమెడికల్ వేస్ట్‌ను స్టార్స్ వద్దనే వార్డు, లేబర్ రూమ్, ఇంజెక్షన్ రూమ్, ల్యాబ్‌లు) కలర్ కోడ్ బిన్స్‌లో వేరు చేయాలని తెలిపారు.ఏజెన్సీ వాహనం రాకపోయినా, టై-అప్ రిన్యువల్ చేసుకోక పోయినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సమాచారం అందిస్తే, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య శాఖ కు తెలియ జేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రుల యాజమాన్యాలు, డాక్టర్లు మరియు ఐ.ఎం.ఎ. సభ్యులు సహకారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపాలిటీ సీనియర్ అదనపు డిప్యూటీ కమిషనర్లు, డా. కృపాబాయి (ఆర్.ఎం.ఓ., ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం), బయోమెడికల్ వేస్ట్ ఏజెన్సీ ప్రతినిధి సతీశ్, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు క్యాస శ్రీనివాస్, డాక్టర్లు లక్ష్మీవాణి, డా. వనజ రాపోలు, డా దామెర అనిల్ కుమార్, ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతో దోహద పడతాయి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి










చర్చ :- బ్యూరో కరీంనగర్ :యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు శుక్రవారం అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించారు. యు వజన సాంస్కృతిక పోటీలు, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ ఉంటుందని, దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు.యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించని ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.యువత సామాజిక సేవను అలవర్చుకొని ముందుకు సాగాలని అన్నారు.సామాజిక సేవలో కృషి చేసిన యువజన స్వచ్ఛంద సభ్యులకు జ్ఞాపికలను అందజేశారు. యువజన ఉత్సవాల్లో ప్రతిభ కనబరిచిన వారికి మెమొంటోను, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ పొందిన విద్యార్థులకి సర్టిఫికెట్స్ అందజేశారు. జిల్లా నలుమూల నుంచి వచ్చినకళాకారులు తమ కళలను ప్రదర్శించారు. సైన్స్ మేళా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా యువజన, క్రీడ శాఖాధికారి వి.శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి అనిల్ ప్రకాష్,జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జాతీయ యువజన అవార్డు గ్రహీత రెండ్ల కళింగ శేఖర్, రాష్ట్ర ఉత్తమ యువజన అవార్డు గ్రహీత సత్తినేనీ శ్రీనివాస్, జిల్లా యువజన అవార్డు గ్రహీత బంధారపు అజయ్ కుమార్, యోగా అసోసియేష్ అధ్యక్షులు సిద్ధారెడ్డి, బాల భవన్ సూపర్ డెంట్ మంజులవాని, గందెకల్పన, కర్రే పావని, యువజన ప్రతినిధులు తోర్తి శ్రీనివాస్, బోనాల సంపత్, రెండ్ల అంజి,గంగిపల్లి సతీష్, కిష్టయ్య, మల్లికా, సుజాత , పలు యువజన మహిళా సంఘాల సభ్యులు, యువతి, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు. సాంస్కృతిక సారధి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.జిల్లా స్థాయి యువజనో త్సవాల్లో గెలుపొందిన వారి వివరాలు: జానపద నృత్యం గౌతమి గ్రూప్(లంబాడీ డాన్స్), జానపద గేయం:నక్క శివరాం గ్రూప్, కథ రచన:మౌనిక, పెయింటి ంగ్:పాయల్, ఉపన్యాసం:వైశాలి, కవిత్వం:నళిని, సైన్స్ మేలా:అక్షయ ,అమూల్య.ప్రతిభ కనబ రిచిన ఈ కళాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

బయో మెడికల్ బయట వేస్తే చర్యలు తప్పవు





చర్చ,పెద్దపల్లి ప్రతినిధి:రామగుండం మున్సిపల్ పరిధిలో బయో%-%మెడికల్ వ్యర్థాల సక్రమ నిర్వహణపై శుక్రవారం అదనపు కలెక్టర్ ,మున్సిపల్ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు,ల్యాబ్ లు , స్కానింగ్ సెంటర్ల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూమున్సిపల్ వ్యర్థాలతో పాటు బయోమెడికల్ వ్యర్థాలను బయటవేస్తే ఆసుపత్రుల పైన కఠిన చర్యలు తప్పని హెచ్చరించారు.మున్సిపల్ సిబ్బంది సేకరించే వాటిలో బయోమెడికల్ వ్యర్థాలు పారేదం వలన కార్మికులు ఇన్ఫెక్షన్లతో,అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అన్నా రు.బయోమెడికల్ పర్యావరణ కాలుష్యం, ప్రజారోగ్యానికి ముప్పు కలిగిస్తుందని పేర్కొన్నారు. హాస్పిటల్ యాజమాన్యం బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీలతో తప్పనిసరిగా టై-అప్ చేసుకోవాలని, మున్సిపల్‌కు ఇస్తున్న వ్యర్థాలలో బయోమెడికల్ వ్యర్థాలు కనిపిస్తే బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ చట్టం2016, మున్సిపల్ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్2010 ప్రకారం జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లా వైద్యాధికారి డాక్టర్ వి వాణిశ్రీ మాట్లాడుతూజిల్లాలోని అన్ని ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నుండి తప్పనిసరిగా కలిగి ఉండాలని, అలాగే గుర్తింపు పొందిన బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ ఏజెన్సీతో టై-అప్ పొందాలని ఆదేశించారు.ప్రభుత్వం జారీ చేసిన గైడ్‌లైన్స్ ప్రకారం బయోమెడికల్ వేస్ట్‌ను స్టార్స్ వద్దనే వార్డు, లేబర్ రూమ్, ఇంజెక్షన్ రూమ్, ల్యాబ్‌లు) కలర్ కోడ్ బిన్స్‌లో వేరు చేయాలని తెలిపారు.ఏజెన్సీ వాహనం రాకపోయినా, టై-అప్ రిన్యువల్ చేసుకోక పోయినా పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు సమాచారం అందిస్తే, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య శాఖ కు తెలియ జేస్తే క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్-2010 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆసుపత్రుల యాజమాన్యాలు, డాక్టర్లు మరియు ఐ.ఎం.ఎ. సభ్యులు సహకారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపాలిటీ సీనియర్ అదనపు డిప్యూటీ కమిషనర్లు, డా. కృపాబాయి (ఆర్.ఎం.ఓ., ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, రామగుండం), బయోమెడికల్ వేస్ట్ ఏజెన్సీ ప్రతినిధి సతీశ్, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు క్యాస శ్రీనివాస్, డాక్టర్లు లక్ష్మీవాణి, డా. వనజ రాపోలు, డా దామెర అనిల్ కుమార్, ప్రైవేట్ ఆసుపత్రుల యజమానులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పరారీలో ఉన్న రౌడీ షీటర్ అరెస్ట్

- రెండు కేసుల్లో నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న కరీంనగర్ రూరల్ పోలీసులు
- నకిలీ పత్రాలతో భూ కబ్జా యత్నం, చీటింగ్ కేసుల్లో ప్రమేయం




చర్చ :- ప్రతినిధి కరీంనగర్ :పలు క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉంటూ, పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతున్న రౌడీ షీటర్ ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

**వివరాలు:**

నిందితుడు తిరుపతి నితిన్ వర్ధన్ (తండ్రి: విష్ణువర్ధన్) కరీంనగర్ వాసి. ఇతనిపై గతంలో కరీంనగర్ వన్ టౌన్, టూ టౌన్, త్రీ టౌన్ మరియు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు క్రిమినల్ కేసులు నమోదై ఉన్నాయి. నిందితుడి నేర చరిత్ర దృష్ట్యా ఇతనిపై రౌడీ షీట్ కూడా ఓపెన్ చేయబడింది.

**తాజా కేసులు:**

2024 సంవత్సరంలో నిందితుడిపై రెండు వేర్వేరు కేసులు నమోదయ్యాయి.భూ కబ్జా మరియు బెదిరింపులు: తీగులగుట్టపల్లి లోని కార్తికేయ నగర్ లో ఫిర్యాదుదారుడైన పంబాల శ్రీనివాస్ కు చెందిన భూమిని కబ్జా చేయడానికి నిందితుడు ప్రయత్నించాడు. తప్పుడు 'లీగల్ హెయిర్ సర్టిఫికెట్' సృష్టించి, భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశంతో లేదా డబ్బులు వసూలు చేయాలనే ఉద్దేశంతో యజమానిని భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ ఘటనపై నిందితుడితో పాటు మరో ముగ్గురిపై కేసు నమోదైంది.మోసం మరో ఘటనలో, భూమి రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మబలికి ఒక వ్యక్తి వద్ద డబ్బులు తీసుకొని, రిజిస్ట్రేషన్ చేయకుండా మోసం చేసినట్లుగా కూడా ఇతనిపై కేసు నమోదైంది.ఈ రెండు కేసుల్లో పోలీసులకు దొరక కుండా నిందితుడు వివిధ ప్రాంతాల్లో తలదాచుకుంటూ తిరుగుతున్నాడు. కరీంనగర్ రూరల్ పోలీసులు పక్కా సమాచారంతో, ఎంతో చాకచక్యంగా వ్యవహరించి నిందితుడు నితిన్ వర్ధన్ ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితుడిని ఈరోజు కోర్టులో హాజరుపరచడం జరిగింది.

# కమ్యూనిస్టుల ఐక్యతతోనే బిజెపి ఆగడాలకు అడ్డుకట్ట


**- మతోన్మాదాన్ని తరమికొట్టకుంటే దేశం అదోగతి పాలు**
**- సహజ సంపదను కొల్లగొట్టే కుట్ర**
**- ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం**
**- మావోయిస్టుల హత్యలపై న్యాయవిచారణ జరపాలి**
**- సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ కావాలి**
**- ఐదు లక్షలమందితో ఖమ్మంలో శతాబ్ది ఉత్సవాల ద ముగింపు బహిరంగ సభ**
**- కూనంనేని, నెల్లికంటి**






**కొత్తగూడెం :** మతోన్మాద ఆగడాలను అట్టుకట్ట వేయకుంటే దేశం అదోగతి పాలవుతుందని, మితిమీరుతున్న మత ఛాందస వాదాన్ని నిలువరించేందుకు కమ్యూనిస్టుల ఐక్యత అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం పిలునిచ్చారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ నుండి ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలురుపాడు మండలంలోనికి ప్రవేశించింది. నాయకులగూడెం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం సుజాతనగర్ మండలం మీదుగా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొత్తగూడెం పట్టణం పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో కూనంనేని, నెల్లికంటి మాట్లాడారు. దేశప్రజలపై మతజోక్యం నానాటికీ పెరిగిపోతోందని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో కులమాతల చిచ్చు రేపుతూ ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఓట్లచోరికి పాల్పడుతూ బిజేపి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తోందని, దేశంలో ఓటాన్ అకౌంట్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. సిపిఐది దేశంలో వందేళ్ల ఘన చరిత్ర అని, ఆ నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకంపై ఉన్న ఏకైక పార్టీ అని చెప్పారు. దేశస్వాతంత్ర్య సమరంలో ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి దేశాన్ని దక్కించుకునేందుకు చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. ఇంతటి కీర్తి గల సీపీఐ చరిత్ర, త్యాగాలు, పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అమరుల త్యాగాల స్ఫూర్తి మరో వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పోరాట పటిమతో మందుకు సాగుదామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరవు, ఎం బాలమల్లేశ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మోడీ సర్కార్ మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తోందని, వారిని ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి అతిదగ్గరినుండి కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను పతనం చేయాలని చూసిన వారు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారని, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ వ్యక్తులను చంపినా ఉద్యమ శక్తి బ్రతికే ఉంటుందన్నారు. తాము లొంగిపోతామని పదేపదే మావోయిస్టులు చెబుతున్నప్పటికీ తాము విధించిన 2026 మార్చి నెలాఖ గడువునాటికి అంతం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ చంపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. ప్రక్కనే ఉన్న పాకిస్థాన్తో శాంతిచర్చలకు అంగీకరించిన వారు. మన దేశ పౌరులతో ఎందుకు చర్చలకు ఒప్పుకోరని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరిట సాగిస్తున్న హత్యలపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, దండి సురేష్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సాగుతున్న ప్రచారజాత కొత్తగూడెంతో ముగిసిందని, డిసెంబర్ 26న ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో జరిగే శతవసంత ముగింపు సభను జయప్రథం చేయాలని, ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశవిదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావులు, తరలివస్తున్నారన్నారు. జరగనున్న ఈ వేడుక దేశచరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. కమ్యూనిస్టుల పని అయిపోయింది అంటూ అవకాలు చెవాకులు పేలిన వారి నోళ్లు మూతపడేలా, కనీవినీవిరుగని రీతిలో ఈ శతవసంత ముగింపు సభ జరగనుందన్నారు. చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులుల కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, చంద్ర నరేంద్ర కుమార్, ఎస్ కె ఫహీమ్, కొమారి హనుమంతరావు, గెద్దాడు నగేష్, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు ఎస్వీ రమణమూర్తి, నెరేళ్ల రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్లు




**హైదరాబాద్ :** రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికల కోసం బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లను ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించింది. పంచాయతీరాజ్? చట్టం-2018 సవరణ దృష్ట్యా గత పంచాయతీ ఎన్నికల్లో ఉన్న రిజర్వేషన్లన్నీ ఈసారి మారతాయని తెలిపింది. మొదటగా ఎస్టీ, ఆ తర్వాత ఎస్సీ, బీసీ, మహిళా రిజర్వేషన్ల జాబితాను ఎంపిక చేయాలని నిర్దేశించింది. పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం అనుమతించగా ఎన్నికల సంఘం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా గురువారం మార్గదర్శకాలను జారీ చేసింది.రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఉన్న 545 గ్రామీణ మండలాల్లోని 12,760 గ్రామాలు, వాటిల్లో 1,13,534 వార్డుల్లో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నాయి.ఎన్నికల్లో 50 శాతం మేరకు రిజర్వేషన్లు, మిగిలిన 50 శాతం జనరల్ కేటగిరీ స్థానాలుంటాయి. 2024 సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులసర్వే (ఎస్?ఈఈఈపీసీ) 2024 ప్రకారం బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలి.ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కేటాయించాలి. బీసీ రిజర్వేషన్లు ఎస్?ఈఈఈపీసీ-2024 సర్వే ప్రాతిపదికన ఉంటాయి.సర్పంచుల రిజర్వేషన్లను ఆర్డీవోలు, వార్డుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు ఖరారు చేయాలి.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉంటాయి. ఏప్రాంతంలోనైనా జనాభా సమానంగా ఉంటే లాటరీ విధానంలో ఆ స్థానిక రిజర్వేషన్ ఖరారు చేయాలి.మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.సరి సంఖ్యలో సీట్లకు సమస్య లేదు. బేసి సంఖ్యలో సీట్లు ఉంటే 0.5 శాతాన్ని పరిగణలోనికి తీసుకోవద్దు. సున్నాను పరిగణించి నిర్ణయం తీసుకోవాలి. ఉదాహరణకు ఏదేని మండలంలో 11 సీట్లు ఉంటే 5.5 రిజర్వేషన్ రావాలి. 0.5ను పరిగణనలోకి తీసుకోకుండా 5 సీట్లనే కేటాయించాలి. పంచాయతీ ఎన్నికల కోసం రిజర్వేషన్లు, జనరల్ కేటగిరీలో సీటు కేటాయిస్తే దానిని మార్చే అవకాశం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని అన్నీ సరిచూసుకునే ఖరారు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల్లో పేర్కొంది.మూడు విడతల్లో ఎన్నికలు : రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ప్రభుత్వం రిజర్వేషన్లు ఖరారు చేస్తే ఈ నెల 24న హైకోర్టులో విచారణ పూర్తికాగానే అదేరోజు లేదా మరుసటిరోజు షెడ్యూల్ ప్రకటించాలని ఎస్?ఈసీ భావిస్తోంది. 3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రణాళిక సిద్ధం చేసింది. డిసెంబరు 17 వరకు వార్డు సభ్యులు, సర్పంచ్?ల ఎన్నికలు పూర్తి చేసేలా కసరత్తు చేస్తోంది. రాష్ట్రంలో 12,760 పంచాయతీలు, 1,13,288 వార్డులు ఉన్నాయి. మధ్యాహ్నం వరకు పోలింగ్ నిర్వహించి అదేరోజున ఫలితాలు ప్రకటించేలా ఎస్?ఈసీ ఏర్పాట్లు చేస్తోంది.రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణికుముదినీ గురువారం ఉన్నతాధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఓటర్ జాబితాలో తప్పులను సరిదిద్దే ప్రక్రియ గురువారం ప్రారంభించారు. ఈనెల 23న ఓటర్ల తుది జాబితా ప్రచురించనున్నారు. బ్యాలెట్ బాక్సులు, ఇంకా తదితర ఎన్నికల సామగ్రిని ఇదివరకే ఎన్నికల సంఘం సేకరించింది. బీసీ రిజర్వేషన్లపై కోర్టులో వివాదం తేలిన తర్వాతే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది.

# ప్రజా ఉద్యమాల్లో సిపిఐ పార్టీకి మహోన్నత చరిత్ర



**అనంతగిరి, నవంబర్ 21 :** ప్రజా ఉద్యమాల్లో మహోన్నత చరిత్ర కలిగిన సిపిఐ పార్టీకి వందేళ్లు పూర్తవడం సంతోషంగా ఉందని,పేదల పక్షాన నిరంతరం పోరాడేది భారత కమ్యూనిస్ట్ పార్టీ మాత్రమేనని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. పార్టీ వందేళ్ల ప్రస్థానంలో భాగంగా నిర్వహిస్తున్న బస్సు జాత శు క్రవారం అనంతగిరి మండలంలోని శాంతినగర్కు చేరుకుంది. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు జాతాకు డప్పులు, బాణాసంచాలతో పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. భారీ బైక్ ర్యాలీతో స్థూపం వద్దకు చేరుకుని అమరులకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ.. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని మొట్టమొదటగా గర్జించిన పార్టీ సీపీఐ అన్నారు. పార్టీ ఆవిర్భవించిన కాన్పూర్ నుండి దేశ వ్యాప్తంగా ఉత్సవాలు ఉత్సంంగా కొనసాగుతున్నట్లు తెలిపారు.బ్రిటిష్ వారి నుండి దేశ విముక్తికి రాజీలేని పోరాటాలు చేస్తున్నందునే ఆనాడు పార్టీపై నిషేధం విధించారన్నారు. సిపిఐ కార్యకర్తలను నిర్బంధాలు చేసినా, జైలులో పెట్టిన అలుపెరగకుండా కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళా, ప్రజా సంఘాలను నిర్మించుకుని వెట్టి చాకిరి విముక్తి కొరకు కార్మికులు, కర్షకులను దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సిపిఐ నిర్వహించిందని తెలిపారు. పోరాటాల ద్వారా దేశంలో అనేక కార్మిక సంక్షేమ చట్టాలను సాధించింది కమ్యూనిస్టు పార్టీ అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి భారత గడ్డపై వంద ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మంలో లక్షలాది మందితో జరిగే సిపిఐ ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి అధ్యక్షతన వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాల నరసింహ, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాస్, నారాయణరెడ్డి, మండవ వెంకటేశ్వర్లు, ఎస్కే సాయి బల్లి, ఎస్కే లతీఫ్, రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన, మండల కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి లాలు, యువజన సంఘం అధ్యక్షుడు దేగ వీరయ్య, రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు, నాగభద్రం, కార్యదర్శి వీరబాబు, మహిళా కామ్రేడ్స్ పాల్గొన్నారు.

# కేటీఆర్పై కాంగ్రెస్ సర్కార్ది కక్ష సాధింపు చర్యే




**హైదరాబాద్ :** అనునిత్యం ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నందుకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధిస్తున్నది అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. ఫార్ములా- ఈ రేస్ కేసులో గవర్నర్ కేటీఆర్ ప్రాసిక్యూషన్కు అనుమతి ఇవ్వడం కక్ష సాధింపు చర్య అని ధ్వజమెత్తారు.సీఎం రేవంత్రెడ్డి ప్రతీకార రాజకీయ దాడిలో భాగంగా కేటీఆర్పై ఈ కార్ రేస్ కేసును తెరపైకి తెచ్చాడని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కేంద్రంలోని బీజేపీతో చీకట్లో చేతులు కలిపి బీఆర్ఎస్పై కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నారని, ఫార్ములా ఈ కేసులో చట్టపరమైన స్థిరత్వం, వాస్తవ ఆధారాలు, సాక్ష్యాలు లేవు, ఫార్ములా ఈ రేస్పై గతంలో లైడిటెక్టర్ టెస్ట్కు సిద్ధమని కేటీఆర్ చేసిన సవాల్కు రేవంత్ రెడ్డి తోకము డిచాడని ఆరోపించారు.రెండేండ్లుగా ఫార్ములా ఈ రేస్పై విచారణ పేరిట సాగదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం సాధించింది ఏమీ లేదని ఆయన అన్నారు. ప్రాంతీయ పార్టీలను, యువ నాయకత్వాన్ని రాజకీయ ంగా నిర్మూలించడం, ప్రాంతీయ పార్టీలను బలహీనపరచడమే జాతీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ ఎజెండా అని ఆరోపించారు. నిన్నటికి నిన్న బీహార్లో ఆర్జేడీని కాంగ్రెస్, బీజేపీలు కలిసి మట్టికరిపించాయని, అలాగే యూపీలో సమాజ్వాదీ పార్టీని, కర్ణాటకలో జేడీఎస్ను, ఢిల్లీలో ఆప్ను, మహారాష్ట్రలో ఎన్సీపీ, శివసేనలను ఇంకా అనేక ప్రాంతీయ పార్టీలను పూర్తిగా బలహీన పరిచాయని గుర్తు చేశారు.

# భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలి




**హైదరాబాద్, నవంబరు21:** భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. స్వదేశీ వస్తువులతో పాటు ప్రజల ఆలోచన కూడా స్వదేశీ వస్తువులని వినియోగించేలా ఉండాలని కోరారు. భారతదేశం ఇతర దేశాల వస్తువుల మీద ఆధారపడకూడదని ఆత్మనిర్భర్ భారత్కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు. శుక్రవారం హైదరాబాద్లోని బీజేపీ కార్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ వర్క్షాప్ నిర్వహించారు. ఈ వర్క్షాప్లో రామచంద్రరావు, బీజేపీ నేతలు చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. నిన్న కాంగ్రెస్ యాంటీ ఇండియా ఐడియాలజీ ఉన్నవారికి ( ఇందిరా గాంధీ అవార్డు) ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు.2047 వరకు ఇండియా వికసిత్ భారత్ లక్ష్యంగా మనం ముందుకెళ్లాలని సూచించారు. చైనా, అమెరికా తమ ఉత్పత్తులను పెంచి.. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయని విమర్శించారు. భారతదేశంలో విదేశీ వస్తువుల వినియోగం పెరిగిందని చెప్పుకొచ్చారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఎవరి మీద భారతదేశం ఆధారపడే పరిస్థితి లేదని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ స్వదేశీ జరిగిందని.. అందుకే ఈ ఆపరేషన్ అంత సక్సెస్ అయ్యిందని రామచంద్రరావు పేర్కొన్నారు.

# తెలంగాణలో 32 మంది ఐపీఎస్ల బదిలీ




**హైదరాబాద్ :** తెలంగాణలో 32 మంది ఐపీఎస్లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజ, నాగర్కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు.హైదరాబాద్ టాస్క్ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ను కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హైదరాబాద్ :** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై తక్షణమే వివరణ ఇవ్వాలని కోరుతూ స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్కు స్పీకర్ గడ్డం ప్రసాద్కుమార్ గురువారం మరోసారి నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇవాళ ఉదయం స్పీకర్ గడ్డం ప్రసాద్ను కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలిశారు.ఈ నెల 23వ తేదీ లోపు ఫిరాయింపు ఆరోపణలపై వివరణ ఇవ్వాలని నోటీసుల్లో స్పీకర్ పేర్కొన్నారు. దీంతో వివరణ ఇచ్చేందుకు మరింత సమయం కావాలని స్పీకర్ను కడియం శ్రీహరి కోరారు. ఢిల్లీ నుండి రాగానే స్పీకర్ను దానం నాగేందర్ కలవనున్నారు. దానం నాగేందర్ మరింత సమయం కోరుతాడా లేదా రాజీనామా చేస్తాడా అనే అంశంపై సందిగ్ధత నెలకొంది.

# రేషన్కార్డుదారులకు అలర్ట్.. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు అది కూడా



**హైదరాబాద్ :** నగరంలోని రేషన్కార్డు లబ్ధిదారులకు తెలంగాణ సర్కార్ శుభవార్త చెప్పింది. వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యంతో పాటుగా మల్టీపర్పస్ బ్యాగులను కూడా ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగానే.. రేషన్ దుకాణాల్లో సరుకులు తీసుకుని వెళ్లడం కోసం లబ్ధిదారులు ప్లాస్టిక్ సంచులు వినియోగించకుండా నివారించేందుకు మల్టీపర్పస్ బ్యాగులను ఉచితంగా ఇవ్వాలని భావిస్తోంది. వచ్చే నెల నుంచి హైదరాబాద్ పరిధిలోని రేషన్ దుకాణాల్లో ఈ సంచుల్లోనే సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. ఆ వివరాలు.హైదరాబాద్ రేషన్ దుకాణాల్లో డిసెంబర్ నుంచి మల్టీపర్పస్ బ్యాగుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. పర్యావరణహితంగా ఉండే మందమైన ఈ బ్యాగుల మీద ఆరు గ్యారంటీల లోగోతో పాటు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలను ప్రింట్ చేశారు. అక్టోబర్ నెలలోనే ఈ మల్టీపర్పస్ బ్యాగుల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలని పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్ణయించారు. అయితే అప్పుడు జూబ్లీహిల్స్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో.. ఈ సంచుల పంపిణీ కుదరలేదు. ఇప్పుడు ఎన్నిక ముగిసింది. అందుకే వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో నాణ్యమైన, మందమైన బట్టతో తయారు చేసిన మల్టీపర్పస్ బ్యాగుల్లో సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు.

శనివారం,
నవంబర్ 22, 2025

నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక




## అలా చెప్పే దమ్ము, ధైర్యం లేదా జగన్‌పై మండిపడ్డ దేవినేని



**అమరావతి, నవంబర్ 21:** మాజీ సీఎం జగన్‌పై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుమరోసారి విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పేదవాడైనా, సంపన్నుడైనా అందరికీ ఒకటే న్యాయమని.. చట్టం ముందు అందరం సమానమే అని అన్నారు. వేల కోట్లు దోచేసి సాక్షి, భారతి సిమెంట్స్‌లో జగన్ రెడ్డి పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములు దోచుకొని ఆర్థిక ఉగ్రవాదానికి జగన్ రెడ్డి పాల్పడ్డారంటూ మండిపడ్డారు. గతంలో తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డంపెట్టుకొని జగన్ రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు.జగన్ ఆర్థిక నేరాలపై 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లు ఫైల్ అయ్యాయని అన్నారు. అక్రమాస్తుల కేసులో జగన్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారని చెప్పే దమ్ము, ధైర్యం బ్లూ మీడియాకు లేదని మండిపడ్డారు. తనకు ఫోనే లేదని చెప్పిన జగన్ రెడ్డి యూరప్ పర్యటన సందర్భంగా న్యాయస్థానానికి ఇచ్చిన నెంబర్ ట్రాక్ కాలేదన్నారు. అక్రమాస్తుల కేసులో కోర్టుకు వస్తున్నావని అభిమానం ఉప్పొంగిందా అంటూ ఎద్దేవా చేశారుప్రజల పక్షాన పోరాటాలు చేసినందుకు తనపై తండ్రి, కొడుకులు తొంభై కేసులు పెడితే 19 ఏళ్లుగా వాయిదాలకు తిరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. పక్క రాష్ట్రాల్లో ఉండి ఏపీపై విషం చిమ్ముతున్న బ్లూ మీడియా ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సిద్ధం సిద్ధం అంటే ప్రజలు 11 ఇచ్చారని.. ఇక రప్పా.. రప్పా అంటే ఒక్క సీటుకే పరిమితం చేస్తారంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

## సోషల్ మీడియాలో రైతుల పోస్టుల పై మంత్రి నారాయణ రియాక్షన్



**అమరావతి, నవంబర్ 21:** రాజధానిలోని వెంకటపాలెం, ఉద్దండరాయుని పాలెంలో మంత్రి నారాయణ (శుక్రవారం) ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా చేపట్టిన అంగన్వాడీ, హెల్త్ సెంటర్లు, స్కూల్స్ భవనాలను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... అమరావతిలో సిటీస్ ప్రాజెక్ట్ ద్వారా 15 అంగన్వాడీ భవనాలు, 14 పీహెచ్‌సీ భవనాలు, 14 స్కూల్స్, ఒక మల్టీపర్పస్ శ్మశాన వాటిక నిర్మించామన్నారు. వీటి ద్వారా రాజధాని గ్రామాల్లో నాణ్యమైన విద్యా, వైద్య సదుపాయాలు అందుతాయని వెల్లడించారు.రాజధాని రైతులకు ఇచ్చిన ప్లాట్లలో మౌళిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. మూడేళ్లలో రాజధాని నిర్మాణ పనులు పూర్తవుతాయని ప్రకటించారు. రాజధానిలో మొత్తం 69,421 మంది రైతులకు 61,433 ప్లాట్ల రిజిస్ట్రేషన్‌లు పూర్తి అయ్యాయన్నారు. ఇంకా కేవలం 2270 మంది రైతులకు 7988 ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి రోజూ 30 నుంచి 40 రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయని అన్నారు. గత 21 రోజుల్లో 231 మందికి 443 ప్లాట్ల రిజిస్ట్రేషన్లను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మొత్తం 30,635 మంది రైతులలో 29,644 మందికి ప్లాట్ల కేటాయింపు పూర్తయిందన్నారు. ఇంకా 991 మంది రైతులకు మాత్రమే ప్లాట్ల కేటాయింపు చేయాల్సి ఉందని పేర్కొన్నారు.కొందరు రైతులు తమకు కావలిసిన చోటే ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాలని అడుగుతున్నారని.. ఒకరిద్దరు రైతులు అనవసరంగా సోషల్ మీడియాలో రకరకాల పోస్ట్‌లు పెట్టారని అన్నారు. రాజధాని రైతులకు ఎవరికీ అన్యాయం జరగదని.. రైతులకు ఏ సమస్య ఉన్నా పరిష్కరిస్తామని మంత్రి నారాయణ తేల్చిచెప్పారు.

## మామిడి రైతులకు చంద్రబాబు మోసం



**అమరావతి :** వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సెల్వమణి మరోసారి కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు ఉమ్మడి జిల్లాల మామిడి రైతులకు మోసం చేస్తున్నారని ట్విట్టర్‌లో దుయ్యబట్టారు.మోసం, కూటమి ప్రభుత్వం రెండూ కవలపిల్లలుగా మారిందని విమర్శించారు. అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని 45 వేల మంది రైతులు పండించిన మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మామిడి రైతులకు అండగా ఉండటం కోసం బంగారుపాలెం పర్యటన చేశారని గుర్తు చేశారు.ఈ పర్యటనకు భయపడ్డ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులను తప్పుదోవ పట్టించడానికి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి 45 వేల మంది రైతులు పండించిన 4.50 లక్షల టన్నుల తోతాపురి మామిడిని ప్యాక్టరీలకు తరలించారని అన్నారు. అప్పుడు రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ కిలోకు ప్రభుత్వం రూ. 4 , ప్యాక్టరీలు రూ.8 లు మొత్తం కిలో మామిడికి రూ. 12లు ఇస్తామని అంగీకరించారని పేర్కొన్నారు.నెలలు గడిచినా ప్రభుత్వం ఇవ్వాల్సిన 180 కోట్లు , ప్యాక్టరీలు ఇవ్వాల్సిన 360 కోట్లు విడుదల చేయలేదని ఆరోపిచారు. రైతు సంఘాల ఆందోళనతో విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ వాటాగా ఇవ్వాల్సిన రూ. 180 కోట్లు విడుదల చేసారని, ప్యాక్టరీలు ఇవ్వాల్సిన రూ. 360 కోట్లు ఇంకా ఇవ్వలేదని తెలిపారు.తాజాగా ప్రభుత్వం, ప్యాక్టరీ యాజమాన్యం ఇవ్వాల్సిన రూ. 8లు కాకుండా ప్రభుత్వం ఇచ్చినట్లే రూ.4 లే ఇస్తుందని, కొన్ని చోట్ల రూ.3 లే ఇస్తున్నారని కూడా ఆరోపించారు. ప్రభుత్వ మోసం వల్ల 45 వేల మంది రైతులు 180 కోట్లు నష్ట పోవాల్సి వస్తుందని రోజా వెల్లడించారు.

## మావోయిస్టుల అరెస్టులో కీలకాంశాలు





**ఏలూరు, నవంబర్ 21:** ఏలూరులో మావోయిస్టుల అరెస్టు నేపథ్యంలో వారు నివసించిన ఇంటి పరిసర ప్రాంతంలోని స్థానికులను పోలీసులు విచారిస్తున్నారు. ఈ సందర్భంగా పలు కీలకాంశాలు వెలుగులోకి వస్తున్నాయి. వీరంతా కేబుల్ పని చేస్తామంటూ ఇల్లు అద్దెకు దిగారు. నెలకు రూ. 10 వేలు చొప్పున అద్దె చెల్లిస్తామంటూ ఆ ఇంట్లోకి మావోయిస్టులు దిగారు. ఆ ఇంట్లో భారీగా మనుషులు ఉన్నా.. వారిలో ఇద్దరు మాత్రమే బయటకు వచ్చి.. ఆహారం తీసుకువచ్చే వారని స్థానికులు వెల్లడించారు. మిగిలిన వారంతా ఇంట్లోనే ఉండేవారని చెప్పారు.అక్టోబర్ 26వ తేదీన మావోయిస్టులు ఇల్లు అద్దెకు తీసుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమానిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మావోయిస్టులు ఇల్లు వెతుక్కుంటూ స్వయంగా వారే వచ్చారా? లేకుంటే ఎవరైనా మధ్యవర్తిత్వం వహించారా? అలా అయితే ఆ మధ్యవర్తిత్వం 18వ తేదీ తెల్లవారుజామున అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రంప చోడవరం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మరణించారు. అదే రోజు రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని ప్రధాన నగరాలు విజయవాడ, కాకినాడ, ఏలూరుల్లో మొత్తం 50 మంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచారు. వారికి కోర్టు రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలో పోలీసులు వారి నుంచి కీలక సమాచారాన్ని రాబట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

# చరమాంక దశకు జగన్ రాజకీయ జీవితం



**అమరావతి, నవంబర్ 21:** మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 11 సీబీఐ, 9 ఈడీ చార్జిషీట్లు ఉన్న జగన్.. కోర్టుకు హాజరైన తీరు 'చావుకి, పెళ్ళికి ఒకే భజంత్రి' అనే సామెతను గుర్తు చేసిందంటూ ఎద్దేవా చేశారు. గతంలో సీనియర్ నాయకులు లాలూ, పీవీ నరసింహారావు నిరాడంబరంగా కోర్టుకు హాజరయ్యారని గుర్తు చేశారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక పంథా మార్చారన్నారు. గతంలో ఖర్చుల పేరు చెప్పి వాయిదాలు అడిగిన జగన్.. ఇప్పుడు చార్టెడ్ ఫ్లైట్‌లో వచ్చి వేల మందితో హడావుడి చేసి కోర్టుకు హాజరవడం విచిత్రమన్నారు. కోర్టు హాజరులో ఇంత బల ప్రదర్శన చూస్తే అసెంబ్లీకి వెళ్తున్నారా, కోర్టుకు వెళ్తున్నారా అనే సందేహం కలిగించిందని మాజీ ఎమ్మెల్సీ అన్నారు.అసెంబ్లీకి రాని వ్యక్తి కోర్టుకు వెళ్లేటప్పుడు ఇంత ఆర్భాటం అవసరమా అని సామాన్య ప్రజలు కూడా ప్రశ్నిస్తున్నారన్నారు. జగన్ ఒక రకమైన ఉన్మాదం, భయంతో ఉన్నారని.. అతని రాజకీయ జీవితం చరమాంక దశకు చేరుకుందంటూ వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి 11 సీట్లు ఇచ్చి జగన్ స్థాయి ఏంటో చెప్పేశారన్నారు. ఏ కేసులో శిక్ష పడినా రాజకీయ భవిష్యత్తు ఖతం అవుతుందని.. 2029లో కడపలో కూడా గెలవలేరని పేర్కొన్నారు. ల్యాండ్, శాండ్, వైన్ కుంభకోణాలలో లక్షల కోట్లు అవినీతి చేశారని... అన్ని వేళ్ళు తాడేపల్లి ప్యాలెస్ వైపే చూపిస్తున్నాయని అన్నారు.వివేకానంద రెడ్డి హత్య కేసులో మొదట చంద్రబాబు నాయుడుపై నింద వేశారని.. కానీ ఇప్పుడు సీబీఐ సాక్ష్యాలు.. జగన్. అతని భార్య వైపు చూపిస్తున్నాయని తెలిపారు. తల్లిని, చెల్లెలిని కూడా సరిగ్గా చూడని వ్యక్తి రాష్ట్రాన్ని ఏం చూస్తారని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఈ బల ప్రదర్శనలకు భయపడదని.. దీని వల్ల నష్టపోయేది జగన్, అతని శ్రేణులు మాత్రమే అని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ఆర్థిక విధ్వంసం నుంచి బయటపడటంపై దృష్టి సారించిందని తెలిపారు. వైసీపీ శ్రేణులు వాస్తవాలు గమనించి, జగన్‌తో ఉండాలా? వద్దా? అనేది ఆలోచించుకోవాలని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు హితవుపలికారు.

# కృష్ణా జలాలపై రాష్ట్ర హక్కులను కాపాడాలి





**అమరావతి :** టీడీపీ కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల నిబద్ధతతో వ్యవహరించి, కృష్ణా జలాల పై రాష్ట్ర హక్కులను కాపాడాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు కు రాసిన లేఖను ట్విటర్‌లో పోస్టు చేశారు.రాష్ట్రానికి బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టీఎంసీ నికర జలాల్లో ఒక్క టీఎంసీ కోల్పోయే పరిస్థితి తలెత్తినా, దానికి టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాబోయే కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్-2 విచారణ ముందు తన వాదనను వినిపించే అవకాశం ప్రభుత్వానికి ఉందని తెలిపారు. కృష్ణా నదిలో 763 టీఎంసీ నీటిని తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం డిమాండ్ చేస్తుందని గుర్తు చేశారు. ఈ డిమాండ్‌ను ట్రిబ్యునల్ అంగీకరిస్తే, ఏపీకి తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు తన తుది వాదనలను వినిపించి నికర జలాలు తరలిపోకుండా అడ్డుకోవాలని సూచించారు.1996లో నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా కూడా ఉన్న సమయంలో ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచడం వల్ల ఏపీలోని ప్రతిపక్ష పార్టీలు , రైతులు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు. నాడు చంద్రబాబు పట్టించుకోకపోవడంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు ఆల్మట్టి ఆనకట్ట ఎత్తును పెంచడానికి అనుమతి ఇచ్చిందని తెలిపారు. 2014లో ఏర్పడిన టీడీపీ ప్రభుత్వం కృష్ణా నదీ జలాలపై రాష్ట్ర హక్కులను తెలంగాణకు వదులుకుందని ఆరోపించారు. నికర జలాలపై తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చే డిమాండ్‌కు తలొగ్గవద్దని చంద్రబాబుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

# ఏపీలోని ఆ జిల్లావాసులకు ప్రభుత్వం నూతన సంవత్సరం కానుక



**అమరావతి :** సొంత జిల్లా ప్రజలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు శుభవార్త వినిపించారు. కొత్త సంవత్సరం కానుకగా కొత్త పథకం ప్రారంభించాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్యారోగ్య శాఖపై శుక్రవారం రోజున సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొంత నియోజకవర్గం కుప్పంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సంజీవని ప్రాజెక్టు అమలు గురించి ఆరా తీశారు. అనంతరం జనవరి నుంచి చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టును అమలు చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. చిత్తూరు జిల్లాలో పరిశీలించిన అనంతరం.. రాష్ట్రవ్యాప్తంగా సంజీవని ప్రాజెక్టు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు వైద్యారోగ్య శాఖపై సమీక్ష సందర్భంగా రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపైనా చంద్రబాబు చర్చించారు.ఏపీ ప్రభుత్వం తొలి విడత కింద మదనపల్లి, మార్కాపురం, ఆదోని, పులివెందులలో పీపీపీ విధానంలో ప్రభుత్వం మెడికల్ కాలేజీల నిర్మాణం చేపడుతోంది. ఈ నేపథ్యంలో ఈ కాలేజీల నిర్మాణం గురించిన వివరాలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశించిన సమయానికి వీటి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమా సౌకర్యాన్ని కల్పించాలనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం ఈ సంజీవని ప్రాజెక్టు ఆలోచన చేసింది.త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా దీనిని అమల్లోకి తేనుంది.ఏంటీ సంజీవని ప్రాజెక్టు..సంజీవని ప్రాజెక్టు అనేది రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆరోగ్య బీమాను అందించడానికి ఉద్దేశించిన పథకం. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తారు. పేద, మధ్యతరగతి, ధనిక అనే దానితో సంబంధం లేకుండా.. ఆర్థిక స్థితిగతులతో అవసరం లేకుండా రాష్ట్రంలోని అందరికీ ఆరోగ్య బీమా కల్పించేలా ఈ యూనివర్సల్ హెల్త్ పాలసీ రూపొందించారు. సంజీవని పథకం కింద ప్రతి కుటుంబానికి ఏటా రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తారు. ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కింద ఉన్న ఆస్పత్రిలలో ఉచితంగా వైద్యం చేయించుకోవచ్చు. సుమారుగా 3,250 చికిత్సలు ఈ విధానంగా ద్వారా ఉచితంగా అందిస్తారు.ఇక సంజీవని పథకం కింద ప్రజలకు రూ.2.50 లక్షల వరకూ ఉచిత వైద్య సేవలు అందించేలా ప్రజల తరుపున ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలకు ప్రీమియం చెల్లిస్తుంది. అయితే వైద్య చికిత్స ఖర్చు రెండున్నర లక్షలు దాటితే ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు కింద రూ.25 లక్షల వరకూ ఉచితంగా వైద్యం అందిస్తారు. ఈ విధంగా ప్రభుత్వం సంజీవని ప్రాజెక్టును రూపొందించింది. ఎక్కువ చికిత్సలకు అయ్యే ఖర్చు రెండున్నర లక్షల లోపే ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# ఆర్టీసీ బస్సులో ఫ్రీ టికెట్‌పై ప్రయాణించిన ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి



**అమరావతి :** ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటిం చారు. శాంతిపురం మండలం శివపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌లో స్థానిక ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.అనంతరం తుమ్మిసి పెద్ద చెరువులో జరిగిన జలహారతి కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఇందుకోసం ఆమె శాంతిపురం నివాసం నుంచి తుమ్మిసి వరకు ఆర్టీసీ బస్సులో వెళ్లారు. ఆధార్ కార్డు చూపించి, ఫ్రీ టికెట్ తీసుకుని ఆమె తుమ్మిసి వరకు వెళ్లారు. ఈ సందర్భంగా బస్సులోని మహిళలతో మాట్లాడి ఉచిత బస్సు ప్రయాణం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. జలహారతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని తెలిపారు. కృష్ణా జలాలను కుప్పం తీసుకొచ్చి తాగు, సాగు నీటి సమస్యలు పరిష్కరించిన చంద్రబాబు కృషి అభినందనీయమని కొనియాడారు. కుప్పంలో 23 వేల కోట్ల పెట్టుబడులతో ఏడు పరిశ్రమలు ఏర్పాటు చేశారని, అందులో మూడింటిని మహిళల అభివృద్ధికి కేటాయించారని గుర్తుచేశారు. దీనివల్ల ఈ ప్రాంతానికి కొత్త అవకాశాలు తెచ్చిందని అన్నారు. చంద్రబాబుకు కుప్పం ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సామగుట్టపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విలువల బడి కార్యక్రమాన్ని గురువారం నాడు ప్రారంభించారు. పరమసముద్రం కేజీబీవీలో పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. వారితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం పర్యటన ముగించుకుని వెళ్తుండగా మార్గమధ్యలో రోడ్డుపై ఉన్న ఓ షాపు వద్ద టీ తాగి, బిస్కెట్ తిన్నారు. అనంతరం అక్కడ పనిచేస్తున్న కొంతమందితో సరదాగా మాట్లాడారు.

# మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ పిటిషన్‌పై హైకోర్టు ఏం తేల్చిందంటే





**అమరావతి, నవంబర్ 21:** మావోయిస్టు అగ్రనేతల ఆచూకీ కోసం ఏపీ హైకోర్టులో దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై (శుక్రవారం) మరోసారి విచారణ జరిగింది. మావోయిస్ట్ పార్టీ కీలక నేతలు దేవ్ జీ, రాజిరెడ్డి... పోలీసుల వద్ద ఉన్నారనేందుకు ప్రాథమిక ఆధారాలు లేవని.. వ్యాజ్యంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. పోలీసుల వద్ద ఆ ఇద్దరు అగ్రనేతలు ఉన్నారనే దానిపై ఆధారాలు లభిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్లకు వెసులుబాటు కల్పించింది. ఆపై మావోయిస్ట్ నేతల బంధువులు వేసిన పిటిషన్‌పై విచారణను ధర్మాసం మూసివేసింది.పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు దేవ్ జీ, మల్లా రాజిరెడ్డిని కోర్టులో హాజరుపరచాలని పోలీసులను ఆదేశించాలని కోరుతూ రాజారెడ్డి కుమార్తె స్నేహలత, దేవజీ సోదరుడు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ వేశారు. దీనిపై (గురువారం) హైకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టు కీలక నేతలు తమ ఆధీనంలో ఉన్నారని పోలీసులు ప్రెస్‌స్టేట్‌మెంట్ ఇచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాది తెలుపగా.. ఆధారాలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది.దీంతో నేటి విచారణలో పోలీసుల ప్రెస్ స్టేట్‌మెంట్‌కు సంబంధించిన వీడియోను పిటిషనర్ల తరఫు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. వీడియోను చూసిన ధర్మాసనం.. సెక్యూరిటీ సిబ్బంది తమ అదుపులో ఉన్నారని పోలీసులు చెప్పినట్లు గుర్తించింది. దేవ్ జీ గురించి మీడియా ప్రతినిధులు అడగ్గా.. తమ ఆధీనంలో లేరని పోలీసు ఉన్నతాధికారులు చెప్పినట్లు వీడియోలో ఉందని న్యాయస్థానం గుర్తించింది. దీంతో దేవ్ జీ, రాజిరెడ్డిలు పోలీసుల నిర్బంధంలో ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు లేవని ధర్మాసనం నిర్ధారించింది. ఈ వ్యాజ్యంలో తాము జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. పిటిషన్‌ను క్లోజ్ చేసింది.

# భారత్ బంద్‌కు మావోయిస్టులు పిలుపు



**న్యూఢిల్లీ, నవంబర్ 21:** మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శుక్రవారం లేఖ విడుదల చేశారు. పోలీసుల చర్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు లేఖలో పేర్కొన్నారు.నవంబర్ 18వ తేదీన ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.ఇదిలాఉంటే.. ఈ ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది.2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించిన విషయం విధితమే. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. లేదంటే.. నిర్మూలనే పరిష్కారం అంటూ హెచ్చరించింది. ఈ క్రమంలోనే కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్‌తో దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండే ఛత్తీస్‌గఢ్‌లో.. ఇప్పుడు పరిస్థితి పూర్తి భిన్నంగా మారిపోయింది. ఇప్పటికే వందలాది మంది ఎన్‌కౌంటర్లలో చనిపోవడం, మరికొందరు లొంగిపోవడంతో.. మావోల సంఖ్య భారీగా తగ్గిపోయింది. మిగిలిన మావోయిస్టులను సైతం ఏరివేసేందుకు భద్రతా బలగాలు భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ప్రతినబూనినట్లు వచ్చే ఏడాదిలోగా మావోయిస్టు పార్టీ పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతోంది.

# జీ20 సమ్మిట్?కు ట్రంప్ వెళ్లనందుకే మోదీ హాజరవుతున్నారు



**న్యూఢిల్లీ, నవంబర్ 21:** ప్రధాని మోదీపై కాంగ్రెస్ మరోసారి విమర్శలు గుప్పించింది. దక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న జీ-20 శిఖరాగ్ర సమావేశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెళ్లనందుకే ప్రధాని మోదీ హాజరవుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ఇటీవలే మలేసియాలోని కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఆసియాన్ సమ్మిట్‌కు డొనాల్డ్ ట్రంప్‌తో ముఖాముఖి సంభాషణను తప్పించుకోవడానికి ప్రధాని మోదీ వెళ్లలేదని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై జైరాం రమేశ్ ట్వీట్ చేశారు."ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరించడంతో ప్రధాని మోదీ సేఫ్ అయ్యారు. కొన్ని రోజుల క్రితం ఇండియా-ఆసియాన్ శిఖరాగ్ర సమావేశం కోసం మోదీ కౌలాలంపూర్‌కు వెళ్లలేదని మర్చిపోకండి. ఎందుకంటే ఆ సమ్మిట్?కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హాజరయ్యారు. ట్రంప్ నుంచి తప్పించుకునేందుకు ఆసియాన్ సమ్మిట్?కు మోదీ హాజరుకాలేదు. దక్షిణాఫ్రికాలో జరగబోయే జీ20 థీమ్ సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. అయితే అమెరికా ఈ జీ20 సమావేశాన్ని వ్యతిరేకిస్తుందని యూఎస్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చెప్పడం అసాధారణం. యాదృచ్ఛికంగా మే 10వ తేదీ సాయంత్రం 5.37 గంటలకు ఆపరేషన్ సిందూర్‌ను అకస్మాత్తుగా నిలిపివేస్తున్నట్లు ప్రపంచానికి తెలియజేసిన మొట్టమొదటి వ్యక్తి కూడా అదే మార్కో రూబియో."అని జైరాం రమేశ్ పోస్టులో పేర్కొన్నారు.ఆ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారా: జైరాం రమేశ్2026లో అమెరికా ఆతిథ్యం ఇవ్వనున్న తదుపరి జీ20 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారా లేదా అనేది ఆసక్తికరంగా మారిందని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. "జీ20 అధ్యక్ష పదవి ఏటా రొటేషన్ అవుతుంది. 2023 నవంబరులో ఇండోనేసియా నుంచి భారత్ జీ20 పగ్గాలను స్వీకరించింది. 2024లో భారత్ బ్రెజిల్‌కు జీ20 పగ్గాలు అప్పగించింది. ఈ ఏడాది జీ20 పగ్గాలను అమెరికాకు దక్షిణాఫ్రికా అప్పగిస్తుంది. వచ్చే ఏడాది తదుపరి %+%20 శిఖరాగ్ర సమావేశం అమెరికాలో జరుగుతుంది. అప్పటికి బహుశా అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం పూర్తవుతుంది. అయితే గత ఏడు నెలల్లో తానే ఆపరేషన్ సిందూర్?ను నిలిపివేసినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 61సార్లు చెప్పారు. రాబోయే ఏడాదిలో ఆయన ఆ వాదనను ఎన్నిసార్లు పునరావృతం చేస్తారో ఊహించుకోండి. వచ్చే ఏడాది జీ20 సమావేశంలో పాల్గొని తన మంచి స్నేహితుడితో సంబంధాలను మోదీ మెరుగుపర్చుకుంటారా? లేదా కరచాలనాలకే మాత్రమే పరిమితమవుతారా అని తెలుస్తుంది. అసలు జీ20 సమావేశానికి వెళ్తారో లేదో వెల్లడవుతుంది. కాలమే అన్నింటినీ నిర్ణయిస్తుంది" అని జైరాం రమేశ్ తెలిపారు.దక్షిణాఫ్రికాకు మోదీదక్షిణాఫ్రికా వేదికగా జరగనున్న జీ-20 దేశాల శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావడానికి ప్రధాని మోదీ శుక్రవారం జోహన్నెస్ బర్గ్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో ఆయన కీలక ప్రకటన చేశారు. ఆఫ్రికాలో జరుగుతున్న జీ20 సమ్మిట్?ను ప్రత్యేక శిఖరాగ్ర సమావేశంగా అభివర్ణించారు. అలాగే దక్షిణాఫ్రికాలోని ప్రవాస భారతీయులను కలిసేందుకు ఉత్సాహంగా ఉన్నానని అన్నారు. ప్రవాసులతో తన రాబోయే సంభాషణను వ్యక్తిగత ఆప్యాయత, సాంస్కృతిక అనుసంధాన క్షణంగా అభివర్ణించారు."దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్ బర్గ్‌లో జరిగే జీ20 శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతాను. ఈ జీ20 సమ్మిట్ ఆఫ్రికాలో జరుగుతున్నందున ఇది చాలా ప్రత్యేకమైన శిఖరాగ్ర సమావేశం. అక్కడ ప్రపంచంలోని పలు అంశాలు, సమస్యల గురించి చర్చిస్తాం. శిఖరాగ్ర సమావేశంలో వివిధ ప్రపంచ నాయకులను కలుస్తాను. ఈ ఏడాది జీ20 థీమ్ సంఘీభావం, సమానత్వం, స్థిరత్వం. వసుధైవ కుటుంబం, ఒకే భూమి- ఒకే కుటుంబం- ఒకే భవిష్యత్తు అనే భారత్ దార్శనికతకు అనుగుణంగా నేను ఈ సమ్మిట్‌లో దేశం వాణిని వినిపించడానికి ప్రయత్నిస్తాను." అని మోదీ ప్రకటన విడుదల చేశారు.అమెరికా బాయ్ కాట్దక్షిణాఫ్రికాలో జరిగే జీ20 సమ్మిట్?లో జరిగే అధికారిక చర్చల్లో అమెరికా పాల్గొనడం లేదని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ తెలిపారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రామఫోసా అమెరికా గురించి ప్రతికూలంగా మాట్లాడుతున్నారని, అలాంటి భాషను యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఆయన బృందం అభినందించదని అన్నారు. జీ20కి అమెరికా ఆతిథ్యమిస్తుందని గుర్తించడానికి మాత్రమే దక్షిణాఫ్రికాలో అమెరికా రాయబారి ఉన్నారని పేర్కొన్నారు. సౌతాఫ్రికా అధ్యక్షుడు చెబుతున్నట్లు, అధికారిక చర్చల్లో పాల్గొనడానికి కాదన్నారు.కాగా, ఈ జీ20 సదస్సుకు అమెరికా నుంచి ఎవరూ హాజరు కాబోరని ఇటీవల యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. దక్షిణాఫ్రికాలో మైనారిటీలైన శ్వేతజాతి రైతులను చూస్తున్న తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. అలాగే దక్షిణాఫ్రికాను జీ20 గ్రూప్ నుంచి తొలగించాలని కోరారు.

# కేరళ, యూపీలో ఎస్ఐఆర్ కు వ్యతిరేకంగా పిటిషన్స్



**కేరళ:** ఉత్తరప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను నిర్వహించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పటిషన్లను విచారించడానికి సుప్రీంకోర్టు శుక్రవారం అంగీకరించింది.పలువురు రాజకీయ నేతలు వేర్వేరు కారణాలతో వివిధ రాష్ట్రాల్లో చేపట్టనున్న ఎస్ఐ ఆర్‌ను సవాలు చేస్తూ పిటిషన్లు దాఖలు చేశారు. వీటిని విచారించడానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎస్‌వీఎన్? భట్టి, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. అంతేకాదు దీనిపై వివరణ ఇవ్వాలని ఎన్నికల కమిషన్‌కు నోటీసులు జారీ చేసింది.కేరళలో ఎస్ఐఆర్ చేపట్టడాన్ని సవాల్ చేసిన పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయ వాది కపిల్ సిబల్ మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నిక లు జరగాల్సి ఉందని, అందువల్ల ఎస్?ఐఆర్? విషయంలో అత్యవసర విచారణ అవసరం అని వాదించారు. దీనితో కేరళలో ఎస్ఐఆర్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై నవంబర్? 26న విచారణ చేస్తామని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అలాగే ఇతర రాష్ట్రాల్లో ఇదే అంశంపై దాఖలైన పిటిషన్లను డిసెంబర్‌మొదటి లేదా రెండో వారంలో విచారణ చేస్తామని స్పష్టం చేసింది. వాస్తవానికి దేశవ్యాప్తంగా ఎస్?ఐఆర్ నిర్వహించాలని ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు ఇప్పటికే విచారణ చేస్తోంది.ఇక నవంబర్ 11న, తమిళనాడు, బంగాల్?లో ఎస్?ఐఆర్ నిర్వహ ణను సవాల్ చేస్తూ డీఎంకే, సీపీఎం, పశ్చిమ్ బెంగాల్ కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు, ఎన్నికల కమిషన్‌నుంచి వేర్వేరుగా స్పందనలు కోరింది.కొత్త ఈవీఎం రూల్స్‌బంగాల్?లో ఓ వైపు ఎస్ఐఆర్ కొనసాగుతుండగా, మరోవైపు ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కోసం ఈసీ సన్నాహాలు ప్రారంభించింది. శుక్రవారం నుంచి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును, ఓటింగ్ రిహార్సల్స్‌ను ప్రారంభించింది.డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ భారత్ కోల్‌కతాలో మల్టిపుల్ ఫస్ట్ లెవల్ చెకింగ్ (ఎఫ్ఎల్‌సీ) బృందంతో సమావేశమయ్యారు. వారితో ఎస్?ఐఆర్ పురోగతి గురించి చర్చించారు. ఈవీఎం, వీవీపాట్ స్టాక్?ను పరిశీలించారు. ముఖ్యంగా ఈసారి ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)లో ప్రతి అభ్యర్థి చిత్రం ఉండేలా కొత్త రూల్ తీసుకువచ్చారు. అంటే ప్రతి నియోజక వర్గంలో పోటీ చేసే అభ్యర్థుల ఫోటోలు ఈవీఎంలో ఉంటాయి. ఇలా చేయడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం."ఈవీఎం బటన్ పక్కనే అభ్యర్థుల చిత్రం ఉంటుంది. ట్రైనింగ్ సమయంలోనూ అక్కడ అభ్యర్థి చిత్రం కనిపిస్తుంది. అంతేకాదు, 2026 బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15,000 పోలింగ్ బూతలు పెరుగుతాయి. 2021 ఎన్నికల్లో ఆ రాష్ట్రంలో 80,681 బూత్‌లు ఉండగా, ఈ 2026లో ఈ సంఖ్య దాదాపు 95,000కు పెరుగుతుంది. ప్రస్తుతం బంగాల్? రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్? కార్యాలయంలో 1.30 లక్షల ఈవీఎంలు (బ్యాలెట్లు, కంట్రోల్ యూనిట్లు, రిజర్వులతో సహా) ఉన్నాయి. అలాగే 1.35 లక్షల వీవీపీఏటీ యంత్రాలు ఉన్నాయి. ఇవి రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సరిపోతాయి" అని ఎన్నికల అధికారులు

# ప్రతీ ఒక్కరు ఏడాదికి రూ.1000 ఇవ్వండి




**బిహార్:** అసెంబ్లీ ఎన్నికలకు రెండేళ్ల ముందే జన్ సురాజ్ పార్టీని పెట్టి.. ఆ రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టిన ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌కు.. ఫలితాల్లో ఊహించని షాక్ తగిలింది. ఆ పార్టీ తరఫున పోటీ చేసిన అభ్యర్థుల్లో ఒక్కరు కూడా విజయం సాధించకపోవడం.. జన్ సురాజ్ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బగా మారింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికల్లో ఘోర పరాజయం చవిచూసినా.. వెనక్కి తగ్గకుండా.. పార్టీని బలోపేతం చేయాలని ప్రశాంత్ కిషోర్ నిర్ణయించుకున్నారు. దానికి సంబంధించి.. రానున్న రోజుల్లో పార్టీని ఎలా ముందుకు తీసుకువెళ్లాలి అనేదానిపై ఒక పక్క ప్రణాళిక వేసుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతీ సంవత్సరం.. బిహార్ ప్రజలు తమ పార్టీకి రూ.1000 చొప్పున విరాళాలు ఇవ్వాలని కోరారు. జనవరిలో యాత్ర చేపడతానని.. విరాళాలు ఇచ్చిన వారినే ఈ యాత్రలో తాను కలుస్తానని తేల్చి చెప్పారు.కొత్త పోరాటానికి పిలుపు- నవనిర్మాణ్ సంకల్ప్ యాత్ర కొత్త ఏడాదిలో జనవరి 15వ తేదీ నుంచి బిహార్ నవనిర్మాణ్ సంకల్ప్ యాత్రను ప్రారంభించనున్నట్లు ఈ సందర్భంగా ప్రశాంత్ కిషోర్ ప్రకటించారు. ఈ యాత్రలో జన్ సూరాజ్ కార్యకర్తలు రాబోయే 15-18 నెలల్లో బిహార్‌లోని ప్రతీ ఇంటిని సందర్శించి.. ప్రభుత్వం చేస్తున్న తప్పులపై ప్రజలకు అవగాహన కల్పిస్తారు. తమ పార్టీకి మద్దతుగా ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కేవలం రూ. వెయ్యి విరాళం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విరాళాలు ఇవ్వని వారిని తాను కలవబోనని కూడా స్పష్టం చేశారు.అయితే తాను కూడా పార్టీ కోసం అన్ని రకాలుగా శ్రమిస్తానని.. ప్రశాంత్ కిషోర్ వెల్లడించారు. రాబోయే 5 ఏళ్లలో తాను సంపాదించే ఆదాయంలో 90 శాతం పార్టీ ప్రచార నిధులకే విరాళంగా ఇస్తానని తేల్చి చెప్పారు. ఢిల్లీలో ఉన్న తన ఇంటిని మినహాయించి.. గత 20 ఏళ్లుగా తాను సంపాదించిన ఆస్తులన్నీ పార్టీకే అంకితం చేస్తానని ప్రకటించారు.పశ్చిమ చంపారన్‌లోని గాంధీ ఆశ్రమం వద్ద.. ఒక రోజు మొత్తం మౌన దీక్ష నిర్వహించిన తర్వాత మాట్లాడిన ప్రశాంత్ కిషోర్.. ఈ ఎన్నికల్లో తమ నైతిక బలాన్ని దెబ్బతీయాలని చూశారని.. తాము పోరాడి గెలుస్తామని.. ప్రభుత్వాన్ని మారుస్తామని మహాత్మా గాంధీని స్మరిస్తూ ప్రశాంత్ కిషోర్ తన దృఢ నిశ్చయాన్ని ప్రకటించారు.బిహార్ మంత్రివర్గంపై తీవ్ర విమర్శలుఇక ఇటీవల నితీష్ కుమార్ నేతృత్వంలో ప్రమాణ స్వీకారం చేసిన కొత్త మంత్రివర్గంపై ప్రశాంత్ కిషోర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నితీష్ కుమార్ కొత్త కేబినెట్ అవినీతిపరులు, క్రిమినల్స్‌తో నిండిపోయిందని మండిపడ్డారు. ఈ మంత్రిమండలి.. బిహార్ ప్రజల ముఖంపై కొట్టినట్లయిందని.. అనేక మంది అవినీతిపంపులైన నాయకులకు అవకాశం ఇవ్వడం గాయాలకు ఉప్పు రాసినట్లు ఉందని విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్‌లకు బిహార్ రాష్ట్రం పట్ల కనీస ఆందోళన లేదని.. ఈ మంత్రివర్గాన్ని చూస్తుంటే స్పష్టం అవుతోందని ఆయన ఆరోపించారు.ఓట్ల కొనుగోలు ఆరోపణ బిహార్‌లో అధికారంలో ఉన్న ఎన్డీఏ కూటమి ఈ అసెంబ్లీ ఎన్నికల్లో నగదు బదిలీ ద్వారా ఓట్లను కొనుగోలు చేసిందని ప్రశాంత్ కిషోర్ ఆరోపించారు. కోటి మందికి పైగా మహిళల బ్యాంకు ఖాతాల్లో రూ.10 వేల చొప్పున ట్రాన్స్‌ఫర్ చేసి ఓట్లను కొన్నారని మండిపడ్డారు. ఇప్పుడు వారికి బిహార్ పట్ల, బిహార్ ప్రజల పట్ల ఎలాంటి శ్రద్ధ లేదని ఆరోపించారు. ఈ నగదు బదిలీ కోసం రాష్ట్ర అత్యవసర నిధులు, ప్రపంచ బ్యాంక్ గ్రాంట్‌ను కూడా దారి మళ్లించారని విమర్శించారు.

# విజయ్‌పై ప్రేమలత ఫైర్
## 41 మంది ప్రాణాలు పోయినా



**చెన్నై:** కరూర్‌లో టీవీకే ప్రచార సభలో జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయినప్పటికీ ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ నోరు మెదపకపోవడం ఎంతో వేదనకు గురిచేస్తోందని డీఎండీకే ప్రధాన కార్యదర్శి ప్రేమలతఆరోపించారు. 'ఉల్లం తేడి ఇల్లం నాడి' అనే పేరుతో ఆమె రాష్ట్ర పర్యటనకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా దిండుగల్ జిల్లా వేడచందూర్‌లో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికలు తమ పార్టీ బలాన్ని నిరూపించుకునే పరీక్షలన్నారు.వచ్చే ఎన్నికల్లో తమతో పొత్తు పెట్టుకునేందుకు పలు పార్టీలు పోటీ పడుతున్నాయన్నారు. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించినా, ఆ పార్టీ అధ్యక్షుడు విజయ్ మాత్రం ఇప్పటివరకు నోరు మెదపడం లేదని, గతంలో విజయకాంత్ జీవించివున్నపుడు జరిగిన తమ పార్టీ మహానాడులో చిన్నపాటి తొక్కిసలాట జరిగితే విజయ్‌కాంత్ క్షేత్రస్థాయికి వెళ్ళి దాన్ని ఆపారని ఆమె గుర్తు చేశారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్యే
## మేం ఆయనతో కలిసి పనిచేస్తాం




**కర్ణాటక:** సిద్ధరామయ్య ను సీఎం పదవి నుంచి తొలగించి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఆ పదవిని కట్టబెట్టబోతున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కర్ణాటక కాంగ్రెస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు తాజాగా పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తో డిన్నర్‌లో పాల్గొనడం ఈ ఊహాగానాలకు తెరతీసింది.అయితే డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ ఈ డ్రామాకు తెరదించారు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్యేనని చెప్పారు. పూర్తికాలం ఆయనే సీఎంగా కొనసాగుతారని చెప్పారు. తామంతా ఆయనతో కలిసి పని చేస్తామని అన్నారు. ఖర్గేతో ఎమ్మెల్యేల సమావేశం గురించి ప్రశ్నించగా.. వాళ్లు పీసీసీ అధ్యక్ష పదవి, నాలుగైదు డిప్యూటీ సీఎం పదవులను కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు.ఇలాంటి మీటింగ్‌లు గత రెండున్నరేళ్లుగా కొనసాగుతున్నాయని డీకే చెప్పారు. ఇందులో కొత్తదనం ఏమీ లేదని అన్నారు. వాళ్లు ఇలాంటి మీటింగ్‌లు ఇంకా మరిన్ని పెట్టుకోనీయని వ్యాఖ్యానించారు.

# సంస్కృతం ఓ మృత భాష ఉదయనిధి
## వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్



**చెన్నై:** గతంలో ఓసారి సనాతన ధర్మం గురించి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ ఇప్పుడు సంస్కృత భాష గురించి అనుచిత వ్యాఖ్యలు చేశారు. సంస్కృత భాషను మరణించిన భాషగా విమర్శించారు. ఉదయనిధి వ్యాఖ్యల పట్ల బీజేపీ రియాక్ట్ అయ్యింది. ఓ బుక్ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న డీఎంకే నేత .. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు. తమిళ భాష అభివృద్ధి కోసం కేవలం 150 కోట్లు కేటాయించారని, కానీ సంస్కృత భాష గురించి 2400 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు.ఉదయనిధి చేసిన వ్యాఖ్యలను బీజేపీ నేత తమిళసై సౌందర్యరాజన్ తప్పుపట్టారు. ఏ భాషను కూడా మృతభాషగా పిలిచే హక్కు ఎవరికీ లేదన్నారు. ఇప్పటికీ దేశవ్యాప్తంగా సంస్కృత భాషను.. ప్రార్థనలు, ఉత్సవాల్లో వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఒక భాషను తక్కువగా చూసి మరో భాషను మెచ్చుకునే మనసుతత్వం ప్రాథమికంగా సరైంది కాదు అన్నారు. తమిళ భాషలోనూ అనేక సంస్కృత పదాలు ఉన్నాయన్నారు. తమిళం ఓ ఓపెన్ హార్ట్ లాంగ్వేజ్ అని, అనేక పదాలు, ఐడియాలను ఆ భాష ఆకర్షించిందని, సంస్కృతం నుంచి కూడా ఎన్నో సేకరించామని, ఇది ఆ భాష శక్తిని చాటుతుందని, బలహీనతను కాదు ఆమె అన్నారు.

# గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు
## 15 మంది దుర్మరణం




**పాకిస్థాన్ :** పాకిస్థాన్‌లోని ఓ గమ్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించింది. పంజాబ్ ప్రావిన్స్‌లోని ఫైసలాబాద్‌లోగల ఓ గమ్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా బాయిలర్ పేలిపోయింది. ఈ పేలుడులో సుమారు 15 మంది మృత్యువాతపడ్డారు. మరికొందరు గాయపడ్డారు. అయితే పేలుడుకుగల కారణాలు ఏమిటనేది ఇంకా తెలియరాలేదు.కాగా మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా పేర్కొంది. పేలుడు అనంతరం ఫ్యాక్టరీ యజమాని పారిపోయాడు. స్థానిక పోలీసులు మేనేజర్‌ను అదుపులోకి తీసుకున్నారు. పేలుడు దాటికి ఫ్యాక్టరీ భవనంతోపాటు చుట్టుపక్కల ఇల్లు కూడా పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పంజాబ్ సీఎం మరయం నవాజ్ షరీఫ్ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు.ఘటనా ప్రాంతంలో సహాయక చర్యలకు ఆదేశించారు. కాగా పాకిస్థాన్‌లోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలను గాలికి వదిలేయడంతోనే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయిని స్థానిక మీడియా పేర్కొంటోంది. గత ఏడాది కూడా ఇదే ఫైసలాబాద్‌లో బాయిలర్ పేలుడు జరిగి 12 మంది మరణించారు. వారం క్రితం కరాచీలోని ఓ బాణసంచా తయారీ కేంద్రంలోనూ పేలుడు సంభవించి నలుగురు మృతిచెందారు.

శనివారం,
నవంబర్ 22, 2025
నిజాల నిగ్గు తేల్చే
చర్చ
తెలుగు దిన పత్రిక



# నక్సల్స్ ఏరివేతే కాదు...గిరిజనుల అభివృద్ధి ముఖ్యం !



కార్పొరేట్ల కన్ను అటవీ ప్రాంతాలపైన, కొండల కింద ఉన్న గనుల పైన పడటంతో గిరిజనులను అక్కడి నుండి వెళ్లగొట్టడానికి వివిధ పేర్లతో కుట్రలు జరుగుతున్నాయన్నది లెఫ్ట్ పార్టీల వాదనగా ఉంది. ఇది ఎంత వరకు నిజయమో తెలియాలి. ఇదే నిజమైతే దీనికి ప్రజాస్వామ్య పద్ధతిలో లెఫ్ట్ నేతలు కూడా పోరాటం చేపట్టాలి. ప్రజలను సమీకరించాలి. అడవులను నాశనం చేసేవారు ఎంతటి వారైనా నిలదీయాల్సిందే. అటవీ హక్కులను తిరస్కరిస్తున్నట్లుగా గుర్తిస్తే అందుకు ప్రజా ఉద్యమాలను నిర్వహించాలి. గిరిజనులతో నామమాత్రంగా కూడా చర్చించకుండానే పలు ప్రాజెక్టులను వారి నివాస ప్రాంతాల్లో చేపడుతున్నట్లుగా ఆరోపణలు చేస్తున్నారు. చట్ట ప్రకారం తప్పనిసరైన గ్రామసభలనుసైతం దాటవేస్తున్నారు. ఈ తరహా సర్కారీ దమనకాండపై అసంతృప్తిని, నిరసనను వ్యక్తం చేయడానికి కూడా అవకాశం ఇవ్వకుండా ఉక్కుపాదం మోపుతున్నారని అంటున్నారు. లెఫ్ట్ పార్టీలకు ఉద్యమాలు, పోరాటాలు కొత్త కాదు. ఇవే నిజమైతే ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిందే. కేంద్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగానే తీవ్ర నిర్బంధ చర్యల ద్వారా మావోయిస్టులపై పై చేయి సాధించవచ్చు. కానీ, అణచివేతకు గురవుతున్న ప్రజానీకపు జీవన పరిస్థితుల్లో మార్పు రాకుంటే వారిలోని అసంతృప్తి మరోరూపం తీసుకోవచ్చు. ఇది ఒక సామాజిక ఆర్థిక సమస్య. క్షేత్రస్థాయిలో అసమానతలు రూపుమాపడమే దీనికి పరిష్కారం కావాలి. అలాగే గిరిజనులను పాలనలో భాగస్వాములను చేయాలి. వారి నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో నిర్ణయాధికారం వారిదే కావాలి. విద్య, వైద్య సౌకర్యాలతో పాటు, ఉపాధిని పెద్ద ఎత్తున కల్పించాలి. దీంతో అడవుల్లో అన్నల అవసరం రాకపోవచ్చు. మావోయిస్టుల పేరుతోనో, వారి సానుభూతిపరుల పేరుతోనో గిరిజనులపై పోలీసుల వేధింపులను, నిర్బంధాన్ని తక్షణం నిలిపివేయాలి. ఇకపోత నక్సల్స్ ఏరివేత వెనక ఇదే పరమార్థం అని అంటున్నారు. నక్సల్స్ ఏరివేతతో అటవీ సంపద వినాశనాన్ని ముడిపెట్టరాదు. ఇవి రెండు కూడా వేర్వేరు అంశాలు. అందువల్ల మావోయిస్టులు ఏరివేతను అడవుల సంరక్షణతో పోల్చరాదు. అడవులను కార్పోరేట్లకు కట్టిపెడుతున్నారని ఖచ్చితమైన సమచారం ఉంటే ఎవ్వరైనా పోరాడవచ్చు. ఇకపోతే లొంగిపోవడానికి వచ్చిన నక్సల్స్ నేత హిడ్మాను, ఆన భార్య, ఇతర అనుచరులను మట్టుపెట్టారని, క్రెడిట్ దక్కించు కోవడానికే పోలీసులు ఈ పనిచేశారని వస్తున్న వార్తలపై పోలీసులే నిజాలు వెల్లడిస్తారని అనుకుంటే పోరపాటే. ఎందుకంటే ఖాకీ దుస్తులు వేసుకున్న తరవాత వారికి మానవత్వం అన్నది ఉండదు. నక్సలైట్ ఉద్యమంలో ఎందరో పోలీసులు అసువులు బాసారు. ఎందరో క్రూరంగా హత్యకు గురయ్యారు. మందుపాతరలకు బలయ్యారు. ఇవన్నీ వారు తప్పకుండా పరిగణలోకి తీసుకుంటారు. దీనికితోడు ప్రభుత్వం వారికి టార్గెట్లు విధించింది. అందువల్ల చిక్కిన అవకాశాన్ని వదులుకోరు. అందులోనూ నక్సల్స్ విషయంలో అస్సలు ఉండదు. మనం ఇక్కడ రెండు వైపులా ఆలోచన చేయాలి. నక్సల్స్ కూడా తమ ఉద్యమంలో కిరాతకంగా వ్యవహరించారు. చంపడంలో ఆరితేరారు. ఖతం చేయడమే వారి ఉద్యమంగా సాగింది. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. మొత్తంగా నక్సల్స్ ఉద్యమంలో రెండువైపులా ప్రాణనష్టం జరిగింది. అమాయకులను ఎందరినో వారు పొట్టన పెట్టుకున్నారు. నేతలను బలితీసుకున్నారు. దీంతో వారు సాధించిందేమీ లేకపోగా, ఉద్యమం వల్ల దేశానికి తీవ్ర నష్టమే జరిగింది. అందుకే హిడ్మా లొంగిపోవడానికి వచ్చినా పట్టుకుని కాల్చేశారని అంటున్నారు. పోలీసులు అవకాశం కోసం చూస్తారు. అదను చూసి దెబ్బ తీస్తారు. ఇదంతా ఎలా ఉన్నా ఇరువైపులా హింస సరికాదు. నక్సల్స్ కూడా ప్రజల పక్షాన పోరాడడం మాని కేవలం అడవుల్లోనే ఉంటూ హింసాత్మక ఘటనలతో భీతావాహ పరిస్థితులను సృష్టించారు. నిజంగానే ఇప్పటికైనా నక్సల్స్ ఉంటే వారంతా జనజీవన స్రవంతిలోకి రావాలి. ప్రజల పక్షాన సమస్యలపై పోరాడాలి. ఇకపోతే అసలు ఆపరేషన్ కగార్ చేపట్టిందే హిడ్మా కోసమని, ఆయన కోసం డెడ్‌లైన్ కూడా పెట్టారని, ఆ గడువులో పలే పనిపూర్తయిందని మీడియాలో వస్తున్న కథనాలను చూస్తూనే ఉన్నాం. కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కూడా పదేపదే మార్చి అంటూ టార్గెట్ పెడుతూనే ఉన్నారు. అందుకే తాజా రెండు ఎన్‌కౌంటర్లతో ఏం జరిగిందో అర్థం చేసుకోవచ్చు. భయోత్పాతం సృష్టించడమే లక్ష్యంగా జరిగే పోలీసు కనుసన్నల్లో జరిగే ఈ తరహా సంఘటనలు ఎంతమాత్రం సమర్థనీయం కాదని కొందరు అంటున్నారు. నక్స్లుకు మద్దతుగా నిలిచిన వారికి ఇది మారణహోమంగానే ఉంటుంది. అదే సందర్భంలో రాజకీయ నేతలను, పోలీసులను నక్సల్స్ అత్యంత కిరాతకంగా హత్య చేసిన పలు సందర్భాల్లో ఇప్పుడు విమర్శలు చేస్తున్నవారు ఏనాడూ స్పందించలేదు. నక్సల్స్‌కు భయపడి వీరంతా మిన్నకున్నారు. నిజానికి ఇటువంటి అప్రజాస్వామిక, హింసాత్మక విధానాలను ఎవరు అవలంబించినా ఖండించాల్సిందే. ఇకపోతే మరో నక్సల్ నాయకుడు తిప్పిరి తిరుపతి పోలీసుల అదుపులో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే పోలీసులు అదుపులోకి తీసుకున్న వారందరినీ తక్షణం న్యాయస్థానాల ముందు హాజరుపర్చాలి. ఇకపోతే రెండు రోజులుగా రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల కాలంలో ఎన్నడూ లేని విధంగా వరుసగా జరుగుతున్న మావోయిస్టుల ఎన్‌కౌంటర్లు, అరెస్టులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపాయి. ఎందుకంటే ఇటీవలి కాలంలో ఎపిలో నక్సల్స్‌ఉన్న జాడలేదు. అందుకే ఈ ఎన్‌కౌంటర్లపై సహజంగానే అనుమానాలు రవాడం సహజం. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీప్రాంతంలో మంగళవారం ఉదయం జరిగిన పోలీసు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మా, ఆయన భార్య రాజక్కతో సహా ఆరుగురు మరణించారు. ఈ సంఘటన రేపిన కలకలం చల్లారకముందే, 24 గంటలలోపే బుధవారం ఉదయం దాదాపు అదే ప్రాంతంలో జరిగిన మరో ఘటనలో ఏడుగురు మావో యిస్టులు ప్రాణాలు నేలకొరిగారు. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వమే మావోయిస్టుల నిర్మూలన కార్యక్రమాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆయుధాలతో సహా బేషరతుగా లొంగి పోవడం తప్ప మరో మార్గంలేదని సాక్షాత్తు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా పదేపదే ప్రకటించారు. ఆ హెచ్చరికల నేపథ్యం లోనే ఇవన్నీ సాగుతున్నాయని భావించాల్సిందే. ఆపరేషన్ కగార్ చేపట్టినతరువాత అంతా అయిపోయిందనుకుంటే పొరపా టు. అక్కడ నివసిస్తున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించకుండా ముందుకు సాగితే పరిస్థితుల్లో మార్పు రాదని ప్రభుత్వాలు గుర్తించాలి.



# అంతరిక్ష ప్రయాణమే సులువు

- బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్‌పై శుభాంశు శుక్లా వ్యాఖ్యలు
- వైరల్‌లగా మారి నెట్టింటో పెద్ద ఎత్తు చర్చ

**బెంగళూరు,నవంబర్21:** బెంగళూరులో రోడ్ల దుస్థితి , ట్రాఫిక్ సమస్యలపై విమర్శల వర్షం కొనసాగుతూనే ఉన్నది. బయోకాన్ చైర్‌పర్సన్ కిరణ్ మజుందార్ షా, ఇన్ఫోసిస్ మాజీ సీఎఫ్‌వో మోహన్‌దాస్ వంటి ప్రముఖులు కూడా ఈ సమస్యలను లేవనెత్తారు. ఇక ఆన్‌లైన్ ట్రక్కింగ్ స్టార్టప్ బ్లాక్‌బక్ సీఈవో రాజేశ్ యాబాజీ ఏకంగా తమ ఆఫీస్‌ను బెంగళూరు నుంచి మార్చేస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ జాబితాలో వ్యోమగామి శుభాన్షు శుక్లా కూడా చేరారు. అంతరిక్షంలో ప్రయాణించ డమే తేలిక..అంటూ బెంగళూరు ట్రాఫిక్‌పై వ్యోమగామి శుభాన్షు శుక్లా కామెంట్ చేశారు. అంతరిక్షయానంపై తాను చేసే ప్రసంగ సమయంతో పోలిస్తే బెంగళూరు రహదారులపై ప్రయాణం మూడు రెట్లు అధికమని వ్యోమగామి శుభాన్షు శుక్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారయి. గురువారం బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు హాజరయ్యే క్రమంలో మారతహళ్లి నుంచి మూడు గంటలపాటు ప్రయాణం చేయాల్సి వచ్చిందని శుక్లా పేర్కొన్నారు. ఇందులో మూడో వంతు సమయంలోనే తాను ప్రసంగాన్ని పూర్తి చేశానన్నారు. గత జూన్‌లో 'యాగ్జియం మిషన్' ద్వారా చేపట్టిన అంతరిక్ష ప్రయాణంపై ఆయన మాట్లాడుతూ అంతరిక్షంలో అడుగుపెట్టాక మన గుండెపై మోటారు వాహనం ప్రయాణించినట్లు ఉంటుందన్నారు. అక్కడి పరిస్థితులకు అలవాటు పడేందుకు కనీసం వారం రోజులు పడుతుందని వివరించారు. భూమికి వచ్చాక రెండు వారాలపాటు మన శరీరం అదుపు తప్పే ఉంటుందని తన అనుభవాన్ని వివరించారు. ఈ ప్రయాణం భారతీయ అంతరిక్ష విజయానికి ప్రతీక అని తెలిశాక గర్వంగా ఉందన్నారు. మనకు, మన అంతరిక్ష ప్రగతికి హద్దుల్లేవని ప్రకటించారు. అంతరిక్షం నుంచి భారతదేశం ఎలా కనపడుతుందో శుభాన్షు వీడియో రూపంలో చూపారు. ఈ సందర్భంగా ఆయన బెంగళూరు రోడ్లు, ట్రాఫిక్ సమస్యపైనా చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. దేశ ఐటీ రాజధానిలో జరిగిన బెంగళూరు టెక్నాలజీ సమ్మిట్ లో 'ఫ్యూచర్ మేకర్స్ కాంక్లేవ్'కు శుభాన్షు శుక్లా హాజరయ్యారు.

# నిఖత్ జరీన్ పోలీస్ శాఖకు గర్వకారణం

## గోల్డ్ మెడల్ సాధించినందుకు డిజిపి అభినందనలు





**హైదరాబాద్,నవంబర్21:** ప్రపంచ బాక్సింగ్ కప్ ఫైనల్స్‌లో తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్ గోల్డ్ మెడల్ సాధించడం పట్ల తెలంగాణ డీజీపీ బీ. శివధర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ డీఎస్పీ నిఖత్ జరీన్‌ను అభినందించారు. మహిళల 51 కేజీల ఫైనల్స్‌లో తన ప్రత్యర్థిపై 5–0 తేడాతో ఘన విజయం సాధించడం ఆమె సామర్థ్యానికి, అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. 'గోల్డ్ మెడల్ సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌ను అభినందిస్తున్నాను. క్రీడల్లో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పిన నిఖత్ విజయం ఇతర క్రీడాకారులకు ఆదర్శం' అని పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ కుటుంబం తరపున నిఖత్ జరీన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డీజీపీ ఆకాంక్షించారు. ఇదిలావుంటే సీఐడీ విభాగంలో నేర విశ్లేషణ, సాంకేతికత కోసం క్రైమ్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ ఎనాలసిస్ పేరుతో ప్రత్యేక వింగ్‌ను ఏర్పాటు చేసినట్టు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాను అరికట్టేందుకు ఎంపిక చేసిన జిల్లాల్లో 'సేఫ్ విలేజ్' కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తీవ్రమైన నేరాలు, ఆర్థిక నేరాలు, బాలలకు సంబంధించిన నేరాలపై లోతుగా చర్చించారు. రాష్ట్రంలోని ఏడు జిల్లాల పరిధిలో 'సేఫ్ విలేజ్ ప్రోగ్రాం'ను విస్తృతంగా నిర్వహించనున్నట్టు తెలిపారు.

# గవర్నర్లకు గడువు ఉండాల్సిందే

- అవసరమైతే రాజ్యాంగ సవరణ చేయాలి
- సుప్రీం తీర్పుపై తమిళనాడు సిఎం స్టాలిన్ వ్యాఖ్య



**చెన్నై,నవంబర్21:** శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో రాష్ట్రపతి,గవర్నర్లకు న్యాయస్థానాలు గడువు విధించలేవని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్రంగా స్పందించారు. బిల్లులపై నిర్ణయం తీసుకునేలా గవర్నర్లకు గడువు విధించే విధంగా రాజ్యాంగంలో సవరణలు తెచ్చేవరకు తమ పోరాటం ఆపబోమని వెల్లడించారు. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన అభిప్రాయం.. ఏప్రిల్ 8 నాటి తీర్పును (తమిళనాడు ప్రభుత్వం వర్సెస్ గవర్నర్) ప్రభావితం చేయలేదు. వాస్తవానికి ఎన్నికైన ప్రభు త్వం డ్రైవర్ సీటులో ఉండాలని, రాష్ట్రంలో రెండు పాలక వర్గాలు ఉండకూడదని సుప్రీం తీర్పు పునరుద్ఘాటించింది. బిల్లులను పక్కన పడేసేలా వీటో అధికారం చూపే అవకాశం గవర్నర్లకు ఉండదు. బిల్లులను నిలిపివేసే అధికారం వారికి లేదు. రాష్ట్ర హక్కులు, సమాఖ్య వాదం కోసం మా పోరాటం కొనసాగుతూనే ఉంటుం దని స్టాలిన్ స్పష్టం చేశారు. తమిళనాడు గవర్నర్ బిల్లులను నిరవధికంగా నిలిపివేయడాన్ని సవాల్‌చేస్తూ ఆ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్ ధర్మాసనం ఏప్రిల్ 8న నిర్ణయం వెలువ రించింది. ఆ తీర్పు రాష్ట్రపతి, గవర్నర్ అధికారాల్లో జోక్యం చేసుకున్న ట్లుగా ఉండటంతో మే 13న ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము 14 ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు.

# గౌహాతి మైదానం నాకు చాలా ఇష్టం

**నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది**

**భారత కెప్టెన్ రిషభ్ పంత్ వ్యాఖ్య**



భారత్, సౌతాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో రెండవ మ్యాచ్ రేపటి నుంచి గౌహతిలో ప్రారంభం కానుంది. మొదటి టెస్ట్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగింది. ఆ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 30 పరుగుల తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ పిచ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో గౌహతి పిచ్ కూడా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఈ విషయంపై భారత కెప్టెన్ రిషభ్ పంత్ ఒక పెద్ద స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని తాను ఆశిస్తున్నానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభానికి ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో రిషభ్ పంత్ మాట్లాడారు. "ఈ మైదానం (గౌహతి) నాకు చాలా ఇష్టం అని ముందుగా చెప్పాలనుకుంటున్నాను. నా వన్డే అరంగేట్రం ఇక్కడే జరిగింది. అంతేకాదు టెస్ట్ టీమ్‌కు కెప్టెన్‌గా నా అరంగేట్రం కూడా ఈ మైదానంలోనే మొదలవుతోంది. అందుకే ఈ స్థలం నాకు, అలాగే గౌహతి మొత్తానికి చాలా ప్రత్యేకం. ఎందుకంటే ఇక్కడ తొలిసారి టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది" అని పంత్ భావోద్వేగంగా చెప్పారు. పిచ్ గురించి మాట్లాడుతూ.. పంత్ సానుకూలత వ్యక్తం చేశారు. "పిచ్ విషయానికి వస్తే ఈసారి పిచ్ మెరుగ్గా ఉంటుందని నేను అనుకుంటున్నాను. ముఖ్యంగా బ్యాటింగ్‌కు ఇది బాగా అనుకూలించే అవకాశం ఉంది. కొన్ని రోజుల తర్వాత పిచ్ టర్న్ అయ్యే అవకాశం ఉంది. కానీ నా ఉద్దేశంలో ఇది ఒక మంచి టెస్ట్ మ్యాచ్‌గా ఉంటుంది" అని పంత్ నమ్మకంగా చెప్పారు. అంటే మొదటి రోజు నుంచే పిచ్ స్పిన్నర్లకు పట్టు ఇవ్వకుండా.. బ్యాట్స్‌మెన్‌లకు కూడా అవకాశం ఇస్తుందని పంత్ టీమ్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించినందుకు పంత్ ఈ సందర్భంగా బీసీసీఐకి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. "కొన్నిసార్లు మనం పెద్ద మ్యాచ్ గురించి ఎక్కువగా ఆలోచిస్తే దాని వల్ల పెద్దగా ప్రయోజనం ఉండదు. అందుకే నేను ఎక్కువగా ఆలోచించదలుచుకోలేదు. మొదటి టెస్ట్ మాకు బాగా ఆడలేదు. అందుకే రెండవ టెస్ట్‌లో గెలవడానికి అవసరమైనదంతా చేస్తాం" అని పంత్ పేర్కొన్నారు. కోల్‌కతా ఓటమిని మర్చిపోయి.. ఈ టెస్ట్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సమం చేయాలని టీమిండియా పట్టుదలగా ఉంది.

# ఆఖరికి వైడ్ బాల్‌తో గెలిచి ఫైనల్‌కు వెళ్లిన బంగ్లాదేశ్




రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠకు పరాకాష్టగా నిలిచింది. ఈ మ్యాచ్‌ను ఒక సాధారణ క్రికెట్ మ్యాచ్ అని కాకుండా ట్విస్టులు, ఉత్కంఠ, చివరికి ఊహించని ఫలితం ఇచ్చిన డ్రామా సినిమా అని చెప్పవచ్చు. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 194 పరుగులు చేయగా, దానికి సమాధానంగా టీమిండియా A కూడా సరిగ్గా 194 పరుగులే చేసి మ్యాచ్‌ను టై చేసింది. అయితే, సూపర్ ఓవర్ లో మాత్రం భారత్‌కు దారుణ అనుభవం ఎదురైంది. ఆఖరికి ఒకే ఒక్క వైడ్ బాల్ కారణంగా బంగ్లాదేశ్ అద్భుత విజయం సాధించి ఫైనల్‌లోకి అడుగుపెట్టింది. ఈ ఓటమితో టోర్నమెంట్‌లో భారత్ ప్రయాణం ముగిసింది. 195 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన భారత్ A జట్టుకు ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, ప్రియాన్ష్ ఆర్య మంచి ఆరంభాన్ని ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీ (15 బంతుల్లో 38 రన్స్), ప్రియాన్ష్ ఆర్య (23 బంతుల్లో 44 రన్స్) మెరుపు ఇన్నింగ్స్‌లతో దూసుకుపోయారు. ఆ తర్వాత కెప్టెన్ జితేష్ శర్మ కూడా 23 బంతుల్లో 33 పరుగులు చేసి పోరాడాడు. చివరి 6 బంతుల్లో భారత్‌కు గెలవడానికి 16 పరుగులు అవసరం కాగా, అశుతోష్ మూడవ బంతికి సిక్సర్, నాలుగో బంతికి ఫోర్ కొట్టి ఉత్కంఠను పెంచాడు. ఆఖరి బంతికి హర్ష్ దూబే 3 పరుగులు తీయడంలో విజయం సాధించడంతో స్కోరు 194 పరుగుల వద్ద నిలిచి మ్యాచ్ టై అయింది. మ్యాచ్ టై అవ్వడంతో విజేతను నిర్ణయించడానికి సూపర్ ఓవర్ అనివార్యమైంది. అయితే ఈ చిన్న పోరాటంలో భారత జట్టు దారుణంగా విఫలమైంది. సూపర్ ఓవర్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన భారత్ A జట్టు తరఫున కెప్టెన్ జితేష్ శర్మ, అశుతోష్ శర్మ కనీసం ఒక్క పరుగు కూడా చేయకుండానే తొలి రెండు బంతులకే ఔట్ అయ్యారు. దీంతో భారత ఇన్నింగ్స్ సున్నా పరుగులకే ముగిసింది. కేవలం ఒకే ఒక్క పరుగు లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ కూడా సూపర్ ఓవర్ లో తొలి బంతికే యాసిర్ అలీ వికెట్ కోల్పోయింది. అయితే, అదృష్టం బంగ్లాదేశ్ వైపు ఉండటంతో భారత బౌలర్ వేసిన రెండో బంతి వైడ్ అంపైర్ ప్రకటించారు. దీంతో వైడ్ ద్వారా వచ్చిన ఆ ఒక్క పరుగుతో బంగ్లాదేశ్ A జట్టు ఉత్కంఠభరితమైన ఈ సెమీ-ఫైనల్‌లో విజయం సాధించి నేరుగా ఫైనల్ బెర్త్ ఖాయం చేసుకుంది. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినా వైభవ్ సూర్యవంశీ (38), ప్రియాన్ష్ ఆర్య (44), జితేష్ (33) బాగా ఆడినా చివరికి సూపర్ ఓవర్‌లో వైడ్ బాల్ రూపంలో వచ్చిన అదృష్టం బంగ్లాదేశ్‌ను గెలిపించింది.

# వైభవ్ సూర్యవంశీ చితక్కొట్టాడు




ఖతార్ రాజధాని దోహాలో జరుగుతున్న ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ 2025 సెమీ ఫైనల్ మ్యాచ్‌లో మరోసారి భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ చితక్కొట్టాడు. శుక్రవారం (నవంబర్ 21) ఇండియా-ఏ, బంగ్లాదేశ్-ఏ జట్ల మధ్య జరిగిన ఈ మ్యాచ్‌లో వైభవ్ అద్భుతమైన బ్యాటింగ్‌తో బంగ్లాదేశ్ బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీశాడు. వైభవ్ ఇన్నింగ్స్ మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి మెరుపు వేగంతో బ్యాటింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో అతను అర్ధ సెంచరీ చేయలేకపోయినా తన దూకుడుతో భారత ఇన్నింగ్స్‌కు బలమైన ఆరంభం ఇచ్చాడు. వైభవ్ సూర్యవంశీ కేవలం 15 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ సూర్యవంశీ 4 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. వైభవ్ 253.33 అనే అత్యంత ప్రమాదకరమైన స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. బంగ్లాదేశ్ బౌలర్ అబ్దుల్ గఫార్ సక్లైన్ నాలుగో ఓవర్ నాలుగో బంతికి వైభవ్‌ను ఔట్ చేయడంతో అతని విధ్వంసం ముగిసింది. ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ మరోసారి మెరుపు వేగంతో బ్యాటింగ్ చేశాడు. ఈ మ్యాచ్‌లో అతను అర్ధ సెంచరీ చేయలేకపోయినా తన దూకుడుతో భారత ఇన్నింగ్స్‌కు బలమైన ఆరంభం ఇచ్చాడు. వైభవ్ సూర్యవంశీ కేవలం 15 బంతుల్లో 38 పరుగులు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో వైభవ్ సూర్యవంశీ 4 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. వైభవ్ 253.33 అనే అత్యంత ప్రమాదకరమైన స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం విశేషం. బంగ్లాదేశ్ బౌలర్ అబ్దుల్ గఫార్ సక్లైన్ నాలుగో ఓవర్ నాలుగో బంతికి వైభవ్‌ను ఔట్ చేయడంతో అతని విధ్వంసం ముగిసింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. హబీబుర్ రెహమాన్ (46 బంతుల్లో 65 పరుగులు) అత్యధిక స్కోరు చేయగా.. ఎంఎం మెహ్రాబ్ (18 బంతుల్లో 48 పరుగులు), జిషాన్ ఆలం (14 బంతుల్లో 26 పరుగులు) దూకుడుగా ఆడారు. భారత బౌలర్లు ఈ మ్యాచ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు ఇచ్చి వికెట్ తీయలేక అత్యంత ఖరీదైన బౌలర్‌గా నిలిచాడు. విజయ్‌కుమార్ విశాక్ 4 ఓవర్లలో 51 పరుగులు ఇచ్చి ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు.

# కెప్టెన్‌గా రిషబ్ పంత్

**రెండో టెస్ట్ నుంచి శుభమన్ గిల్ అవుట్**




శుభ్‌మన్ గిల్ అధికారికంగా భారత్ VS దక్షిణాఫ్రికా రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్ రెండో రోజున మెడ నొప్పి కారణంగా మైదానాన్ని వీడాడు. అతని నొప్పి చాలా ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. అతను రెండో ఇన్నింగ్స్‌లో కూడా బ్యాటింగ్ చేయలేకపోయాడు. గువాహటిలో జట్టుతో చేరిన గిల్ ఆడటంపై ముందే సందేహం ఉంది, కానీ ఇప్పుడు ఒక ప్రకటన విడుదల చేసి దీన్ని ధృవీకరించింది. అతని స్థానంలో రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. తన ప్రకటనలో,"దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్‌లో మెడ నొప్పికి గురైన టీమ్ ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, గువాహటిలో జరిగే రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. గిల్ కోల్‌కతా టెస్ట్ రెండో రోజున మెడ నొప్పికి గురయ్యాడు. ఆట ముగిసిన తర్వాత పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతన్ని పరిశీలనలో ఉంచారు. మరుసటి రోజు డిశ్చార్జ్ చేశారు. అతను నవంబర్ 19, 2025న గువాహటికి వెళ్ళాడు. దురదృష్టవశాత్తు, అతను రెండో టెస్ట్‌లో ఆడటానికి పూర్తిగా ఫిట్‌గా లేడు. తన గాయం గురించి మరింత పరీక్షల కోసం ముంబైకి వెళ్తాడు. గిల్ లేకపోవడంతో రిషబ్ పంత్ రెండో టెస్ట్‌లో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు." టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం.. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ముంబైలో రెండు నుంచి మూడు రోజులు విశ్రాంతి తీసుకుని, ఆ తర్వాత ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ దినషా పర్దివాలా నుంచి మెడ నొప్పికి సంబంధించి ప్రత్యేక సలహా తీసుకోనున్నాడు. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే గిల్‌కు గాయమైంది. మ్యాచ్ రెండవ రోజున బ్యాటింగ్‌కు వచ్చిన వెంటనే, కొన్ని బంతులు ఎదుర్కొన్న తర్వాత మెడలో తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించాడు. ఫిజియో వచ్చి పరీక్షించిన తర్వాత, అతను రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత దృష్ట్యా, అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ మ్యాచ్‌లో అతను మళ్లీ ఆడలేదు. జట్టుతో కలిసి గువహాటి వచ్చినా, చివరకు రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు. శుభ్‌మన్ గిల్ దూరమవడంతో అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ జట్టు కెప్టెన్సీని చేపట్టనున్నారు. అయితే ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్ రెడ్డిలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు. గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్నప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదు. దక్షిణాఫ్రికాతో భారత జట్టు నవంబర్ 29 నుంచి వన్డే సిరీస్ కూడా ఆడాల్సి ఉంది. అయితే గిల్ ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్నందున, ఆ వన్డే సిరీస్‌లో అతను పాల్గొంటాడా లేదా అనే విషయంపై ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టత లేదు.

# తొలిరోజే అభిమానులకు థ్రిల్





**పూర్తిగా ఆధిపత్యం కనిపించిన బౌలర్లు**

**172 పరుగులకే ఇంగ్లాండ్ ఆలౌట్**

**ఇంగ్లాండ్ నడ్డివిరిచిన మిచెల్ స్టార్క్**

**7 వికెట్లతో ఆదరహెా అనిపించుకున్న స్టార్క్**

**ఇంగ్లాండ్ బౌలర్లు దీటుగా సమాధానం**

**ఆసీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 123-9**

**బెన్ స్టోక్స్ ధాటికి కుదేలైన ఆసీస్ బ్యాటర్లు**

**స్టోక్స్ కేవలం 6 ఓవర్లలోనే 5 వికెట్లు**

**రసవత్తరంగా సాగుతున్న యాషెస్ సిరీస్**


యాషెస్ సిరీస్ 2025లో పెర్త్ వేదికగా జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్ మొదటి రోజు అసాధారణ రీతిలో చరిత్ర సృష్టించింది. ఈ రోజు మొత్తం బౌలర్ల ఆధిపత్యమే నడిచింది. ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ 7 వికెట్లతో విజృంభించగా.. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కేవలం 6 ఓవర్లలోనే 5 వికెట్లు పడగొట్టడంతో టెస్ట్ క్రికెట్‌లో అరుదైన రికార్డు నమోదైంది. మొదటి రోజు ఆటలో ఏకంగా 19 వికెట్లు నేలకూలాయి. యాషెస్ సిరీస్ చరిత్రలో గత 100 ఏళ్లలో టెస్టు మ్యాచ్ తొలి రోజున 19 వికెట్లు పడటం ఇదే మొదటిసారి. అంతకుముందు 1909లో ఓల్డ్ ట్రాఫర్డ్ మైదానంలో తొలి రోజు 18 వికెట్లు నేలకూలాయి. పెర్త్‌లో ఒక టెస్ట్ మొదటి రోజు అత్యధిక వికెట్లు పడటం కూడా ఇదే తొలిసారి. గతంలో 2024లో భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో 17 వికెట్లు పడ్డాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్ జట్టు మిచెల్ స్టార్క్ (7 వికెట్లు) విధ్వంసకర బౌలింగ్ వల్ల 172 పరుగులకే ఆలౌట్ అయింది. హ్యారీ బ్రూక్ (52), ఓలీ పోప్ (46) మాత్రమే కొంత పోరాటాన్ని చూపగా.. మిగతా బ్యాటర్లు స్టార్క్ ధాటికి తలవంచారు. ఇంగ్లండ్‌ను స్వల్ప స్కోరుకే పరిమితం చేసిన తర్వాత, బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా పరిస్థితి మరింత దయనీయంగా మారింది. రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా కేవలం 123 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి బ్యాక్‌ఫుట్‌లో పడింది. ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన బౌలింగ్‌తో మెరిశాడు. బెన్ స్టోక్స్ కేవలం 6 ఓవర్ల స్పెల్‌లో 23 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 కీలక వికెట్లు పడగొట్టాడు. ఆసీస్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్ (17), ట్రావిస్ హెడ్ (21), కామెరూన్ గ్రీన్ (24)తో పాటు మరో ఇద్దరు కీలక బ్యాటర్లను స్టోక్స్ పెవిలియన్ చేర్చాడు. జోఫ్రా ఆర్చర్ కూడా జోస్యం చేసి జేక్ వెదెరాల్డ్‌ను (0) తొలి బంతికే ఔట్ చేయగా, లబుషేన్ (9), ఖవాజా (2) తక్కువ స్కోరుకే ఔటయ్యారు. రోజు ఆట ముగిసే సమయానికి నాథన్ లయన్ (3), బ్రెండన్ డాగెట్ (0) క్రీజులో ఉన్నారు. కెప్టెన్ స్టోక్స్ స్పెల్ కారణంగా ఆస్ట్రేలియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కూడా ఆధిక్యాన్ని సాధించడంలో విఫలమైంది. ఆసీస్ స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ అద్భుతంగా ప్రదర్శన చేయడంతో ఇంగ్లండ్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో కేవలం 172 పరుగులకే ఆలౌటైంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లండ్‌కు ఆరంభంలోనే భారీ షాక్ తగిలింది. దూకుడుగా ఆడే 'బేజ్‌బాల్' వ్యూహాన్ని అమలు చేయాలని భావించిన ఇంగ్లండ్‌కు ఆస్ట్రేలియా పేస్ ఎటాక్ ఆదిలోనే కళ్లెం వేసింది. ఇంగ్లండ్ బ్యాటర్లలో అత్యధికంగా పరుగులు చేసింది ఇద్దరే కావడం గమనార్హం. హ్యారీ బ్రూక్ (52 పరుగులు) తనదైన శైలిలో దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ పూర్తి చేసి జట్టుకు కొంత ఉపశమనం అందించాడు. ఓలీ పోప్ (46 పరుగులు) కూడా బ్రూక్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను నిలబెట్టేందుకు గట్టి పోరాటం చేశాడు. వీరితో పాటు జెమీ స్మిత్ (33), ఓపెనర్ బెన్ డకెట్ (21) ఫర్వాలేదనిపించినా.. మిగతా బ్యాటర్లంతా ఆసీస్ పేస్ దాడి ముందు చేతులెత్తేశారు. కెప్టెన్ బెన్ స్టోక్స్ సహా కీలక బ్యాటర్లు తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరడంతో ఇంగ్లండ్ భారీ స్కోరు సాధించలేకపోయింది. ఇంగ్లండ్ పతనంలో ప్రధాన పాత్ర పోషించింది ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్. తన పదునైన స్వింగ్, వేగంతో ఇంగ్లండ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను స్టార్క్ కూల్చేశాడు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 7 వికెట్లు పడగొట్టగా.. బ్రెండన్ డొగ్గెట్ 2 వికెట్లు, క్యామెరాన్ గ్రీన్ ఒక వికెట్ తీశాడు. స్టార్క్ ఏకంగా 7 వికెట్లు తీయడం ఆస్ట్రేలియాకు బలమైన ఆరంభాన్ని ఇచ్చింది. దీంతో ఇంగ్లండ్ జట్టు 172 పరుగులకే తమ ఇన్నింగ్స్‌ను ముగించింది.

# ఒక రోజు ముందే ‘అఖండ 2’ సందడి.. పెయిడ్ ప్రీమియర్లకు సన్నాహాలు!



నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ‘అఖండ 2’ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్ల వేగాన్ని చిత్ర యూనిట్ పెంచింది. ఇందులో భాగంగా ఈరోజు సాయంత్రం బెంగళూరులో గ్రాండ్‌గా ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. ఇదిలా ఉండగా, సినిమా విడుదలకు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త టాలీవుడ్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది.‘అఖండ 2’ చిత్రాన్ని విడుదల తేదీ కంటే ఒకరోజు ముందుగానే, అంటే డిసెంబర్ 4న పెయిడ్ ప్రీమియర్లు ప్రదర్శించేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమా కంటెంట్‌పై పూర్తి ధీమాతో ఉన్న నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో కొన్ని చిత్రాలు అనుసరిస్తున్న ఈ ట్రెండ్‌ను ‘అఖండ 2’ కూడా ఫాలో కానుంది. టాక్ బాగుంటే తొలిరోజు వసూళ్లకు ఇది ఎంతగానో దోహదపడుతుంది.ఈ పెయిడ్ ప్రీమియర్ల కోసం టికెట్ ధరలను పెంచుకునేందుకు ప్రభుత్వ అనుమతులు (జీవో) కూడా పొందే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ అచంట, గోపీ అచంట నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ సీక్వెల్‌పై అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. ఇటీవల విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ కు కూడా అద్భుతమైన స్పందన లభించిన విషయం తెలిసిందే.

# 23న‘రాజాసాబ్’ ఫస్ట్ సింగిల్..




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ‘ది రాజా సాబ్’ సినిమా నుంచి కీలక అప్డేట్ వచ్చేసింది. దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్న ఈ చిత్రం నుంచి మొదటి పాటను విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. ఈ ఫస్ట్ సింగిల్‌ను నవంబర్ 23న విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారుఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. “విజిల్స్ వేయించే ట్రీట్ తీసుకువస్తున్నాం... ‘రెబెల్ సాబ్’ గీతం ఈ నెల 23న వస్తోంది” అంటూ చేసిన ఈ ప్రకటనతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండటంతో, ప్రభాస్ సినిమాకు ఆయన ఇచ్చే మ్యూజిక్ ఎలా ఉంటుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్, బోమన్ ఇరానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. ఈ సినిమాను సంక్రాంతి కానుకగా జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. మొదటి పాట విడుదలతో సినిమా ప్రమోషన్లు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.

# అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు జీహెచ్ఎంసీ నోటీసులు




హైదరాబాద్‌లోని ప్రముఖ సినీ నిర్మాణ సంస్థలైన అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులు కొరడా ఝళిపించారు. ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లింపులో భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్టు గుర్తించి, రెండు స్టూడియోలకు నోటీసులు జారీ చేశారు. ఏళ్లుగా వ్యాపార విస్తీర్ణాన్ని ఉద్దేశపూర్వకంగా తక్కువగా చూపిస్తూ, బల్దియాకు చెల్లించాల్సిన ఫీజులో కోత విధిస్తున్నట్టు అధికారులు తేల్చారు.బల్దియా సర్కిల్-18 అధికారులు ఇటీవల జరిపిన తనిఖీల్లో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. అధికారిక లెక్కల ప్రకారం, అన్నపూర్ణ స్టూడియో ఏటా రూ. 11.52 లక్షల ట్రేడ్ లైసెన్స్ ఫీజు చెల్లించాల్సి ఉండగా, కేవలం రూ. 49 వేలు మాత్రమే చెల్లిస్తున్నట్లు తేలింది. అదేవిధంగా, రామానాయుడు స్టూడియోస్ చెల్లించాల్సిన రూ. 1.92 లక్షలకు బదులుగా కేవలం రూ. 1,900 మాత్రమే చెల్లిస్తున్నట్టు అధికారులు నిర్ధారించారు.ఈ రెండు స్టూడియోలు తమ వ్యాపార విస్తీర్ణాన్ని వాస్తవం కంటే చాలా తక్కువగా చూపడం వల్లే ఫీజులో ఇంత భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అధికారులు వివరించారు. ఈ పన్ను ఎగవేతను తీవ్రంగా పరిగణించిన జీహెచ్ఎంసీ... బకాయిపడ్డ పూర్తి మొత్తాన్ని వెంటనే చెల్లించాలని ఆదేశిస్తూ నోటీసులు పంపింది. వాస్తవ విస్తీర్ణం ఆధారంగా ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరించుకోవాలని కూడా స్పష్టం చేసింది.

# వేశ్య పాత్రను ఒప్పుకోవడానికి కారణం ఇదే: బిందు




మొదట వద్దనుకున్నా, కథ విన్నాక నిర్ణయం మార్చుకున్నానని వెల్లడి

‘అవకాయ బిర్యానీ’ చిత్రంతో తెలుగు తెరకు పరిచయమై, ఆ తర్వాత బిగ్‌బాస్ విన్నర్‌గా నిలిచి మంచి గుర్తింపు తెచ్చుకున్న నటి బిందు మాధవి, తన తదుపరి చిత్రంలో ఓ సవాలుతో కూడిన పాత్రలో కనిపించనున్నారు. ఆమె నటిస్తున్న ‘దండోరా’ సినిమాలో వేశ్య పాత్రను పోషిస్తున్నారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఈ పాత్రను అంగీకరించడానికి గల కారణాలను వెల్లడించారు.

మురళీకాంత్ దర్శకత్వంలో, లైక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవీంద్ర బెనర్జీ ముప్పనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో, పాత ఆచారాలు, హాస్యం, భావోద్వేగాల కలబోతగా ‘దండోరా’ తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవి కృష్ణ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.ఈ పాత్ర గురించి బిందు మాధవి మాట్లాడుతూ.. “దర్శకుడు కథ చెప్పడానికి వచ్చినప్పుడు, సినిమా అప్పటికే సగం పూర్తయిందని చెప్పారు. దాంతో నా పాత్ర చిన్నదేమో అని మొదట వద్దనుకున్నాను. కానీ కథ విన్న తర్వాత నా ఆలోచన పూర్తిగా మారిపోయింది. నా పాత్ర ఎంట్రీతోనే సినిమా మొత్తం మలుపు తిరుగుతుందని అర్థమైంది. కథలో అంతటి ప్రాధాన్యం ఉన్న పాత్ర కావడంతో వెంటనే అంగీకరించాను. ఆ క్షణంలోనే ఈ పాత్ర నాదే అని ఫిక్స్ అయ్యాను” అని వివరించారు. సాధారణంగా ఇలాంటి పాత్రలు చేయడానికి చాలా ధైర్యం కావాలని, అయితే కథలో ఉన్న బలం వల్లే తాను ఈ నిర్ణయం తీసుకున్నానని బిందు మాధవి స్పష్టం చేశారు.

# ఏలియన్ వలలో చిక్కిన తమన్నా..



తనదైన గ్లామ్, డ్యాన్స్ మూవ్స్ తో కుర్రకారు గుండెల్లో గుబులు పుట్టించే అందాల భామ తమన్నా ఇప్పుడు ఏలియన్ చేతికి చిక్కింది. ఇప్పుడు ఏలియన్ వల నుంచి విడిపించడం ఎలా?.. ఇదిగో ఇక్కడ తమన్నా ఫ్యాషన్ సెన్స్ చూశాక, యూత్ ఫీలింగ్ ఇది. ప్రయోగాలు చేయనిదే కొత్తదనం సాధ్యపడదు. ఫ్యాషన్ ప్రపంచంలో సృజనాత్మకతకు అంతూ దరీ లేదనడానికి ఇది ఒక చక్కని ఉదాహరణ. తాజాగా తమన్నా ఎంపిక చేసుకున్న ఆల్ బ్లాక్ డిజైనర్ డ్రెస్ చూడగానే, ఎవరు ఈ ఏలియన్ సుందరి? అనే సందేహం కూడా కలుగుతుంది. ఇతర గ్రహం నుంచి ఈ భూమ్మీదికి వచ్చిందా? అంటూ మాట్లాడుకునేంత ట్రిక్కీగా కనిపిస్తోంది. పండోరా గ్రహం మీద దిగిన ఏలియన్ కన్యలాగా కూడా కనిపిస్తోంది! అంటూ అభిమానులు కామెంట్ చేస్తున్నారు.



మొత్తానికి తమన్నా ప్రయోగం సూపర్‌హిట్ అయింది. ప్రస్తుతం ఈ యూనిక్ లుక్ ఇంటర్నెట్ తుఫాన్ లా దూసుకెళుతోంది. తమన్నా కెరీర్ మ్యాటర్ కి వస్తే, అటు ఉత్తరాది సహా దక్షిణాది సినిమాలతో కెరీర్ రన్ కొనసాగిస్తోంది. ప్రస్తుతం నాలుగు సినిమాలతో మిల్కీ వైట్ బ్యూటీ తమన్నా బిజీ బిజీగా ఉంది. అజయ్ దేవగన్ సరసన రేంజర్ అనే చిత్రంలో నటిస్తోంది. రోమియో, వివాన్ అనే చిత్రాలతోను బిజీగా ఉంది. రోహిత్ శెట్టి దర్శకత్వం వహిస్తున్న యాక్షన్ డ్రామాలోను తమన్నా నటిస్తోంది.

# రాజమౌళికి మద్దతుగా ఆర్జీవీ..



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళికి వివాదాస్పద డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మ మద్దతుగా నిలిచారు. దేవుడిని నమ్మే హక్కు ఎంత ఉందో, నమ్మకపోవడానికీ అంతే హక్కు ఉందని, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ఇదే విషయాన్ని చెబుతోందని ఆయన స్పష్టం చేశారు. రాజమౌళిని విమర్శిస్తున్న వారిపై వర్మ తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇటీవల తన కొత్త సినిమా ‘వారణాసి’ టైటిల్ లాంఛ్ కార్యక్రమంలో రాజమౌళి మాట్లాడుతూ, తనకు దేవుడిపై అంతగా నమ్మకం లేదని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో పలువురు ఆయనను విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆర్‌జీవీ తన ‘ఎక్స్’ ఖాతాలో సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. “రాజమౌళిపై విషం కక్కుతున్న వారు ఒకటి తెలుసుకోవాలి. భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ప్రకారం నమ్మకపోవడానికీ హక్కు ఉంది” అని వర్మ తెలిపారు.“దేవుడిని నమ్మకపోతే ఆయనపై సినిమాలు ఎందుకు తీస్తున్నారన్న వాదన అర్థరహితం. ఆ లాజిక్ ప్రకారం గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? దెయ్యం సినిమా తీయాలంటే దెయ్యం అవ్వాలా?” అని ప్రశ్నించారు.

**Published by Goli Sammi reddy , Owned by VIJETHA PUBLICATIONS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209, Printed at VIJETHA GRAPHICS & OFFSET PRINTERS, H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 and Published at H.No. 19-6-113/1, Laxminagar, Godavarikhani, Karimnagar-505 209 Editor: Pittala Ravinder, Associate Editor NAYANI RAJESH, RNI.No.APTEL/1998/02685, email: charcha123@gmail.com**